## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.31-07-2023 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 22-07-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/72- ది.27-04-2023 గురువారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/73- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/74- విజయవాడ నగర పాలక సంస్థ మధ్య నియోజకవర్గం లోని కొత్త RR పేట, 57వ డివిజన్ వద్ద జీరో బల్బ్ రైల్వే ట్రాక్ నుండి బుడమేరు రైల్వే బ్రిడ్జి వరకు రైల్వే ట్రాక్ వెంబడి RCC స్టార్మ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణం కొరకు రూ.198.50 లక్షల అంచనా విలువతో "Construction of RCC Storm Water Drain along Railway Track from Zero Bulb Railway track to Budameru Railway Bridge at New RR peta, 57th Division" కౌన్సిల్ వారి తీర్మానము నెం: CR.Mc.No:11/2023-24 తేది:27.04.2023 నందు పరిపాలన మంజూరు కాబడినది.

సదరు పనికి 3 సార్లు టెండర్లు పిలిచినను, పై టెండర్ విలువకు అర్హత గల బిడ్డర్లు పాల్గొన నందున, పని అవసరము దృష్ట్యా, తదుపరి వేరొక తరగతి అర్హత గల బిడ్డర్లు పాల్గొను అవకాశము కల్పించుటకు పనిని 4 భాగాలుగా విభజించి స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో తిరిగి టెండర్ పిలుచుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది.

(Rc.E11-106389/2023)

4/75- శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు విజయవాడ నగర పాలక సంస్థలో ప్రస్తుతము సూపరింటెండెంట్ గా పని చేయుచున్నానని, కుటుంబ సమస్యల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది:31-07-2023 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules.44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరములలోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండుదురు. సదరు అర్జీదారురాలైన శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు ది:31-03-1986వ తేదీన జూనియర్ అసిస్టెంట్ గా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా సీనియర్ అసిస్టెంట్ మరియు సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందినారు. ప్రస్తుతము యు.సి.డి. సెక్షన్ నందు

సూపరింటెండెంటుగాను మరియు హౌసింగ్ సెల్ నందు సూపరింటెండెంటు ఇంఛార్జి గాను విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 37 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది.10-06-1964 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:30-06-2026 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున మరియు 37 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకు గాను ది:28-04-2023న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:01-05-2023న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు ధృవీకరించియున్నారు. అర్జీదారురాలు ప్రస్తుతము యు.సి.డి. సెక్షన్ నందు సూపరింటెండెంట్ మరియు హౌసింగ్ సెల్ నందు సూపరింటెండెంట్ ఇంచార్జిగా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము కౌన్సిల్ వారిదైయున్నందున సదరు శ్రీమతి యం. నిర్మల జ్యోతి, సూపరింటెండెంట్ వారిని ది: 31-07-2023 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

**(**C1-106781/2023 -- E.No.33359**)**

5/76- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 40వ డివిజన్ లారీస్టాండ్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మించుటకు రూ.330 లక్షలతో అంచనాలు తయారు చేయగా 15వ ఫైనాన్సు గ్రాంట్ (1st & 2nd ఇంస్టాల్మెంట్) గ్రాంట్ నందు ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ శ్రీవిఘ్నేశ్వర కన్స్ట్రక్షన్స్, రిజిస్టర్ కాంట్రాక్టర్ కు ఫైల్ నెం. ఆర్.సి.ఇ6.113939/2021 ద్వారా ది.26.04.2022న వర్క్ ఆర్డర్ ఇవ్వడము జరిగినది మరియు పని జరుగుచున్నది.

సదరు పనికి అంచనాలు 12% GST తో తయారు చేయగా రూ.330 లక్షలుగా అంచనా విలువలు వచ్చినవి. కానీ ది.18-07-2022 నుండి ఆ తరువాత నుండి చేపట్టు పనులకు G.O Ms. No.196, Dt.23-09-2022 of Finance (FMU – WR.I) ప్రకారం GST 12 శాతం నుండి 18 శాతంగా మారుస్తూ ప్రభుత్వం ఆదేశములు ఇవ్వటం జరిగినది. కావున ఇంతకుముందు సదరు పనికి ఆమోదము పొందిన రూ.330 లక్షల అంచనా విలువ 18% GST మార్పువలన మరియు టెండరు ఎక్సెస్ శాతము 4.95% వలన రూ.362 లక్షలుగా వచ్చుచున్నది.

కావున ఉన్నతాధికారుల సూచనల మేరకు “40వ డివిజన్ నందు గల లారీస్టాండ్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మించుటకు” గల పనిలో GST శాతం 12% నుండి 18% పెంచుట మరియు టెండరు ఎక్సెస్ శాతము 4.95% వలన వచ్చిన అదనపు మొత్తము రూ.32 లక్షలను 15వ ఫైనాన్సు గ్రాంట్ (1st & 2nd ఇంస్టాల్మెంట్) గ్రాంట్ కు బదులు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు మరియు కౌన్సిల్ వారి అమోదముకు లోబడి ముందుగా మేయరు గారు మంజూరు చేసిన చర్య ర్యాటిఫై చేయవలసిదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(ఆర్.సి. ఇ6-113939/2021)

6/77- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని కేదారేశ్వరపేట నుండి చిట్టినగర్ జంక్షన్ వరకు గల రోడ్డు ఆర్&బి పరిధిలో కలదు. అందు 55వ డివిజన్ నందు గల ఎర్రకట్ట రైల్ ఓవర్ బ్రిడ్జి వింగ్ వాల్ శిధిలావస్థలో ఉన్నందున ఆ క్రింది మార్గమును పూర్తిగా మూసివేయటం వలన పంజా సెంటర్ నైజాం గేటు ఫోర్మెన్ బంగ్లా వించి పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కావున ఈ వింగ్ వాల్ మరమ్మత్తులకై వెంటనే రైల్వేశాఖ వారు ఆర్ & బి శాఖ వారికి తెలియజేసి క్రొత్త వింగ్ వాల్స్ ను వెంటనే నిర్మించవలసినదిగా కోరియున్నారు.

దీనికై స్థానిక MLA గారు, జిల్లా కలెక్టర్ గారు, మేయర్ గారు, ఆర్ & బి స్టాఫ్ మరియు రైల్వే శ్యాఖ వారితో పాటు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఫోర్మెన్ బంగ్లా దగ్గర ఉన్న ఎర్రకట్ట బ్రిడ్జి వింగ్ వాల్ మరమ్మత్తులు విషయమై చర్చించి ఆర్ & బి వారిని మరమ్మత్తులు చేపట్టమని కోరియున్నారు. అందుపై ఆర్ & బి శాఖ నందు నిధుల కొరత వలన మరియు ప్రజల భద్రతా దృష్ట్యా వింగ్ వాల్ మరమ్మత్తులకు అయ్యే ఖర్చును స్థానిక MLA గారు, జిల్లా కలెక్టర్ గారు, మేయర్ గారు, కమీషనర్ గారు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో ఖర్చు చేసి ఆర్ & బి శాఖ వారిచే పనిని చేపట్టవలసినదిగా కోరియున్నారు. అందునిమిత్తము ఆర్ & బి శాఖ వారు సదరు వింగ్ వాల్ నిర్మాణమునకు రూ.100 లక్షలు అంచనా మొత్తము తయారు చేసి నగరపాలక సంస్థకు పంపియున్నారు.

కావున గౌరవ MLA గారు, జిల్లా కలెక్టర్ గారు, మేయర్ గారి సూచనల మేరకు “55వ డివిజన్ నందు గల ఎర్రకట్ట రైల్ ఓవర్ బ్రిడ్జి వింగ్ వాల్ నిర్మాణమునకు రూ.100 లక్షలతో అంచనాలు” గల పనిని నగర ప్రజల అవసరాల దృష్ట్యా విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి R&B శాఖ వారికి చెల్లించుటకు మరియు ఆర్ & బి శాఖ వారికి నిధులు సమకూరిన వెంటనే రూ.100 లక్షలు ఆర్ & బి నగరపాలక సంస్థకు తిరిగి జమ చేయు పద్ధతిలో అనుమతి కోరుతూ మరియు సదరు వింగ్ వాల్ నిర్మించుటకు అంచనా రూ.100 లక్షలు ఆర్ & బి శాఖ వారికి కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి ముందుగా మేయరు గారు మంజూరు చేసిన చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E6-112421/2023)

7/78- విజయవాడ నగరము నందలి కాలువ ఒడ్డున నివశించు వారికి మరియు రోడ్డును వెడల్పు చేసినప్పుడు గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నిర్వాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి కాలనీ, నిర్వాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోనికి రాదు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామపంచాయతి పరిధిలో ఉన్నది. కావున, అక్కడ పారిశుద్ధ్య పనివారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 8,000 గృహములలో సుమారుగా 40,000 మంది జనాభా నివసించుచున్నందున సదరు గ్రామ వాసులు నివసించు ప్రదేశములో రోడ్డు ఊడ్చుట, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనందున అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన మరియు రోడ్ల విస్తీర్ణమునకు అనుగుణముగా 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రి చొప్పున మొత్తము 41 మంది పారిశుద్ధ్య కార్మికులతో

సేవా దృక్పథముతో విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టి టెండరు ప్రక్రియ ద్వారా ఆయా కాంట్రాక్టర్లకు కాలానుగుణముగా జక్కంపూడి ఏరియా నందు పారిశుద్ధ్య పనులు అప్పగించడమైనది.

కావున, సదరు పారిశుద్ధ్య పని నిమిత్తము ఒక సంవత్సర కాలమునకు గాను 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రీని కలుపుకొని మొత్తము 41 మందికి ప్రస్తుతము DWCUA/CMEY (APCOS) వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక వర్కరునకు రూ.12,000/- మరియు ESI @ 3.25 % మరియు EPF 13% చొప్పున మరియు కాంట్రాక్టరు కమిషన్ 5% ప్రొవిజన్ ప్రకారము ఒక నెలకు అయ్యే వ్యయము రూ.5,96,583/- కాగా ఒక సంవత్సర కాలమునకు రూ.71,59,000/-లు చొప్పున గత సంవత్సర కాలమునకు సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి వ్యయము చేయుటకు ఆమోదము పొందడమైనది.

కాగా, కమీషనర్ & డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి సర్క్యులర్ నెం. ROC No.3908722/2020/B1, Dt.15-10-2020 ప్రకారము కాంట్రాక్టు వర్కర్లకు APCOS ద్వారా వేతనములు చెల్లించవలసియున్నది. కానీ, జక్కంపూడి ఏరియా నగరపాలక సంస్థ పరిధిలో లేనందున మరియు జక్కంపూడి గ్రామ పంచాయతిగా వున్నందున, ఆయా వర్కర్లను APCOS నందు విజయవాడ నగర పాలక సంస్థ ద్వారా నమోదు చేయుటకు ప్రాంతీయ, సాంకేతిక తదితర ఇబ్బందులు ఏర్పడుచున్నవి.

కావున, ఆయా పారిశుద్ధ్య కార్మికుల విషయములో గతములో కౌన్సిల్ వారు తీర్మానము నెం.121/2022-23, ది.17-05-2022 ప్రకారము ఒక సంవత్సర కాలమునకు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వేతనములు చెల్లించుటకు తీర్మానించియున్నారు. సదరు ఒక సంవత్సరము కాలమునకు e-procurement ద్వారా టెండర్లు పిలువగా M/s.Yeswanth Facility Services, VJA., వారు తక్కువ ధర నమోదు చేసియున్నారు. సదరు ఏజెన్సీ వారికి Rc.F2-108391/2020 ది.20-08-2022 ప్రకారము Letter Of Acceptance జారీ చేయడమైనది. సదరు కాలపరిమితి ది.28-08-2023 నాటికి ముగియనున్నది.

కావున, జక్కంపూడి కాలనీ నందు మరియొక సంవత్సరము పాటు అనగా ది.29-08-2023 నుండి ది.28-08-2024 వరకు పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు గాను @ Rs.15,000/- per month (As per the Govt., Orders vide G.O Ms.No.7, Dt.17-01-2022, the APCOS Workers are being paid @ Rs.15,000/- per month towards wage) మరియు ESI @ 3.25 % మరియు EPF 13% చొప్పున మరియు కాంట్రాక్టరు కమిషన్ 5% ప్రొవిజన్ ప్రకారము ఒక నెలకు అయ్యే వ్యయము రూ.7,50,706/-లు చొప్పున ఒక సంవత్సర కాలమునకు అగు వ్యయము రూ.90,08,471/-లు మరియు e-procurements టెండరు ప్రక్రియ ద్వారా టెండర్లు ఆహ్వానించి తక్కువ ధర నమోదు చేసిన వారికి వర్కును కేటాయించుటకును మరియు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-111712/2023)

8/79- విజయవాడ నగర పాలక సంస్థ తూర్పు నియోజకవర్గము 14వ డివిజన్ లోని బందర్ రోడ్డు నుండి దర్శిపేట జంక్షన్ వరకు కృష్ణవేణి రోడ్ కు తూర్పు వైపు) పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ L&T వారు చేత డ్రైనును నిర్మించి మధ్యలో వదిలేసినారు. ఈ డ్రైన్ ప్రస్తుతము దర్శిపేట జంక్షన్ నుండి జంక్షన్ నుండి

రాజరాజేశ్వరీ కళ్యాణమండపం, నల్లూరి సత్యనారాయణ నగర్ మరియు అంబేద్కర్ నగర్ మీదుగా బందర్ కెనాల్ లో కలుస్తున్నది. ఈ డ్రైన్ L&T వారిచే నిర్మించిన డ్రైన్ కన్నా తక్కువ సెక్షన్ ఉండుట వలన, ఇళ్ళ మధ్యలో నుండి ప్రవహించడం వలన మరియు శిధిలావస్థ పరిస్థితిలో ఉండుట వలన డ్రైన్ ప్రవాహం సరిగా లేదు కావున ఇక్కడ వున్న ప్రజలు చాలా ఇబంది పడుచున్నారు. ఈ డ్రైన్ ను నిర్మించడం వలన నిర్మలా కాన్వెంట్ రోడ్డులో వర్షపు నీరు నిల్వ ఉండకుండా వుంటుంది. కావున దర్శిపేట నుండి బందరు కాలువ వరకు కృష్ణవేణి రోడ్డుకు (తూర్పు వైపు) డ్రైన్ నిర్మాణము చేయవలసిన ఆవశ్యకత ఉన్నదున అంచనాలు తయారు చేయబడినవి.

ఇందు నిమిత్తము డివిజన్ నెం.14లోని దర్శిపేట జంక్షన్ నుండి గుల్జార్ బ్రిడ్జ్ నందు వున్న బందర్ కాలవ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం కోసం 12% GSTతో రూ.98.00 లక్షలతో పని C.R.no.MC/2022 -23 /272 Dt.17-08-2022న మంజూరుచేయబడి పది సార్లు టెండర్ పిలిచినా బిడ్డర్లు పాల్గొనలేదు అందువలన ఎగ్జిక్యూటివ్ అధికారివారు ఎస్టిమేట్‌ను రెండు అంచనాలుగా చేసి టెండర్ పిలుచుటకు ఆదేశించినారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశములను అనుసరించి రెండు అంచనాలు ఈ దిగువున తెలియపరిచిన విధముగా తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of RCC Drain in Krishnaveni Road E/S from Darsipet Junction to Chanti Complex near Valluru Sarojinidevi School in 14th Division.(Rc.EE-3/110725/2023) | 48.15 |
| 2 | Construction of RCC Drain in Krishnaveni Road E/S from Chanti Complex near Valluru Sarojinidevi School to Bundar Canal in 14th Division. (Rc.EE-3/110726/2023) | 49.85 |

కావున పైన తెలుపబడిన పనులను చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను రివైజ్డ్ అంచనా వ్యయము రూ.98.00 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

(Rc.EE-3/110725/2023)

(Rc.EE-3/110726/2023)

9/80- సర్కిల్–3 పరిధి లోని ఏ.ఇ-6 వాటర్ సప్లయ్ సెక్షన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వర్కర్ గా పని చేసిన (లేటు) కుందుకు శివ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ది.04.11.2022వ తేదీన ఉదయం హార్ట్ ఎటాక్ రావటంతో సన్ రైజ్ హాస్పిటల్ కి తీసుకొని వెళుతుండగా మార్గ మధ్యలో మరణించి ఉన్నారు. సదరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగినకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. (లేటు) కుందుకు శివ భార్య అయిన కుందుకు ధనలక్ష్మినకు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.25, తేది.18.02.2019 ప్రకారం రూ.2.00 లక్షలు

ఎక్స్ గ్రేషియా ఇప్పించవలసినదిగా అర్జీలో కోరియున్నారు. (లేటు) కుందుకు శివ డెత్ సర్టిఫికేట్, ఫ్యామిలి మెంబర్ల సర్టిఫికేట్స్, ఆధార్ కార్డు నకలు మరియు గవర్నమెంట్ జి.ఓ. జతపరచి ఉన్నారు.

కావున గవర్నమెంట్ ఆర్డర్ జి.ఓ.ఎమ్.ఎస్. నెం.25, తేది.18.02.2019 ప్రకారం కుందుకు ధనలక్ష్మినకు రూ.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇచ్చుటకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందుచటమైనది.

(Rc.EE-III-111637/2023)

10/81- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంతములో Phase-1 నందు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిచే నిర్మించిన రిటైనింగ్ వాల్ లోపలి వైపున పలు అభివృద్ధి పనులు జరిగుచున్నందున మరియు ఆ యొక్క స్థలము ఆక్రమణలకు గురి కాకుండా ఉండు నిమిత్తము ఇండ్ల వైపున కాంపౌండ్ వాల్ నిర్మించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించినారు.

సదరు ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశముల ప్రకారము 16వ డివిజన్ లో గల గాయత్రీ రోడ్డు నుండి 15వ డివిజన్ లో ఉన్న రుద్రభూమి వరకు కాంపౌండ్ వాల్ ను నిర్మించుటకు దిగువన తెలిపిన పనికి Rs.99.67 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

| *S.No.* | *Div No.* | *Name of the work* | *Est. Amount Rs. in Lakhs* |
|---|---|---|---|
| 1 | 15 | Construction of Compound wall Opposite to Irrigation Retaining wall from Gayatri Road to Rudhrabhoomi in Ramalingeswara Nagar 15 th division. | 99.67 |
| | | **Total** | **99.67** |

పై తెల్పిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.99.67 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది.

(Rc.EE-III-112742/2023)

11/82- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంతములో Phase-1 నందు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిచే నిర్మించిన రిటైనింగ్ వాల్ లోపలి వైపున పలు అభివృద్ధి పనులు జరిగుచున్నందున మరియు ఆ యొక్క స్థలము ఆక్రమణలకు గురి కాకుండా ఉండు నిమిత్తము ఇండ్లవైపున కాంపౌండ్ వాల్ నిర్మించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించినారు.

సదరు ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశముల ప్రకారము 16వ డివిజన్ లో గల పోలీస్ కాలనీ నందు ఉన్న సెక్టార్ 8 D.P Station నుండి గాయత్రీ రోడ్డు వరకు కాంపౌండ్ వాల్ ను నిర్మించుటకు దిగువన తెలిపిన పనిని Rs.98.79 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

| S.No. | Div No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | 16 | Construction of Compound wall Opposite to Irrigation Retaining wall from Police Colony DP station (sector-8) to Gayatri Road in Ramalingeswara Nagar 16 th division. | 98.79 |
| | | **Total** | **98.79** |

పై తెల్పిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.98.79 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది.

(Rc.EE-III-112741/2023)

12/83- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్–I పరిధి లోని 44, 45వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొండ ప్రాంతం నందు కొండ చరియలు పడకుండా ఐరన్ నెట్ నిర్మించవలసిందిగా 45వ డివిజన్ కార్పొరేటర్ గారి అభ్యర్ధన మేరకు కౌన్సిల్ నందు తీర్మానము నెం.CR.No. MC/2022-2023/549, Dt.31.01.2023 నందు ఆమోదించి 10 సార్లు టెండర్ పిలవడమైనది. టెండర్ నందు ఎవ్వరు క్వాలిఫై అవ్వటం లేదు.

కావున అధికారుల ఆదేశాల ప్రకారము సదరు పని ఉత్తరం వైపు, దక్షిణం వైపు విడివిడి గా SSR 22-23 రేట్ల ప్రకారము ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్‌లోని టన్నెల్ దక్షిణం వైపున ఉన్న కొండపై నుండి ల్యాండ్ స్లైడింగ్, చెట్లు మరియు రాళ్ల నుండి రక్షణ కోసం కొండ ప్రాంతంలో ఐరన్ నెట్‌ను నిర్మించుట గురించి. | 43,43,500/- |
| 2 | 45వ డివిజన్‌లోని టన్నెల్ ఉత్తరం వైపున ఉన్న కొండపై నుండి ల్యాండ్ స్లైడింగ్, చెట్లు మరియు రాళ్ల నుండి రక్షణ కోసం కొండ ప్రాంతంలో ఐరన్ నెట్‌ను నిర్మించుట గురించి. | 43,43,500/- |

పై అంచనా మొత్తములను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు మరియు ముందుగా కౌన్సిల్ CR No.MC/2022-2023/549, Dt.31.01.2023 మంజూరు చేసి మొత్తము రద్దు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-101598/2023)

13/84- తేది:21-06-2023న గల కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి లేఖ నెంబరు:Rc.E5 /1291/2020 ద్వారా విజయవాడ నగర పరిధిలో దీర్ఘకాలంగా పరిష్కారం లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించుటకు గాను భూ సంబంధిత డిపార్టుమెంట్ ల వారు శ్రీయుత చీఫ్ కమీషనరు ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ వారిని తదుపరి ఉత్తర్వుల కొరకు లేదా క్రమబద్ధీకరించు

విషయములో సూచనలను కోరగా వారు విజయవాడ నగర పాలక సంస్థ వారి గౌరవ కౌన్సిల్ వారి తీర్మానము పొందవలసినదిగా తెలియజేసియున్నారు. కావున సదరు దీర్ఘకాలికంగా పెండింగ్ లో వున్న ఆక్రమణల క్రమబద్ధీకణ పై తదుపరి చర్యల కొరకు కౌన్సిల్ వారి తీర్మానము పొందవలసి వున్నది.

అందుపై విజయవాడ నగర పరిధిలో గల ఈ క్రింది ఆక్రమణలో ఉన్న భూముల రికార్డులు పరిశీలించి ఈ క్రింద ఉదహరించడమైనది.

విజయవాడ మధ్య నియోజకవర్గము:

1) <u>నందమూరి నగర్: R. S. No: 24/10 B, 27/1 B: ఆర్ & బి వారి భూమి (య.2.67 సెంట్లు):</u>

నందమూరి నగర్ నందు గల భూమి R.S.No:24/10B నందు య.10.69 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెంబరు: 27/1B నందు గల య.15.29 సెంట్లు భూమి ఆర్ & బి డిపార్టుమెంట్ వారిచే బుడమేరు కాలువ గట్టు ఏర్పాటు కొరకు సమీకరించబడి అందులో య.2.67 సెంట్లు భూమి 30 సంవత్సరములుగా ఆక్రమణలో కలదని సూపరింటెండెంట్ ఇంజనీరు, ఆర్ & బి డిపార్టుమెంటు వారి రిపోర్టు, తేది: 18-10-2022 ద్వారా తెలియజేసియున్నారు.

సదరు పై తెలిపిన R.S.No:24/10B, 27/1B, 1964 టౌన్ సర్వే దాఖలా రెవెన్యూ వార్డ్ నెం.14 బ్లాక్ నెంబర్:2 అయి, NTS No:9/8 లో గల విస్తీర్ణము య:2.26136 చ.అ., NTS No:9/9 నందు విస్తీర్ణము య.0.40511 చ.అ., NTS నెం.14/1, య.2.35284 చ.అ., గా ఉండి ప్రైవేట్ భూమిగా T.S.R నందు నమోదు కాబడినవి.

2) <u>కాకాని నగర్: వార్డు: 16, బ్లాక్: 12, NTS No: 1. గుంట (ఇరిగేషన్) (య.2.45సెంట్లు):</u>

NTR జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి రిపోర్టు ద్వారా దుర్గాపురం మరియు ఏలూరు రోడ్డు మధ్య గల చుట్టుగుంట లోని NTS No:1 నందు గల భూమి చుట్టుగుంట (వాటర్–బాడీ) గా వున్నది. కానీ భూమిపై వాటర్–బాడీ భూవినియోగముగా లేదు. అందులో కొంత భాగము ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఎడ్యుకేషనల్ సొసైటి వారికి కేటాయించబడి, ప్రస్తుతము మొత్తము భూమి 30 సంవత్సరములుగా ఆక్రమణలతో వున్నదనియు, అందులో భూవర్గీకరణ చేయకనే కొంతమంది ఆక్రమణదారులకు 'డి' ఫారం పట్టాలు జారీ చేయబడినవనియు మరియు ఉత్తరము వైపున కొంత భాగము ప్రతిపాదిత రైవస్ కెనాల్ భూమిగా కలదని తెలియజేయుచూ, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబరు: జి.ఓ.ఎం.ఎస్.నెం: 463 ప్రకారము భూ వర్గీకరణ మార్పిడితో సదరు ఆక్రమణలను క్రమబద్ధీకరించవలసినదిగా తెలియజేసియున్నారు.

సదరు భూమి చుట్టుగుంట నందు వార్డు నెం.16, బ్లాక్ నెం.12, NTS నెం.1 నందు విస్తీర్ణము య.2.19410 చ.అ., గా ఉండి సర్కారు పోరంబోకుగా TSR నందు నమోదు కాబడియున్నది.

3) <u>దేవినేని గాంధీపురం: R.S.No: 67 (చెరువు-ఇరిగేషన్), (య.2.47సెంట్లు):</u>

NTR జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి రిపోర్టు ద్వారా సదరు భూమి నార్త్ మండల పరిధిలో R.S. No: 67 నందు య.11.20 సెంట్ల విస్తీర్ణము పాయకాపురం విలేజ్ గా వుండి భూమి పై వాటర్ బాడి య.3.00 సెంట్లు భూమి గా వున్నది. కాలువ గట్టు పై గల ఆక్రమణలను ది.16-10-2020న తొలగించి, సదరు ఆక్రమణదారులకు ఇళ్ళు కేటాయింపు జరిగినది. ఆక్రమణలు తొలగించిన ట్యాంకు భూమిని విజయవాడ నగర పాలక సంస్థ వారికి సదరు వాటర్ బాడి సుందరీకరణ కొరకు అప్పగించుట జరిగినదని తెలియజేసియున్నారు.

సదరు ఆక్రమణలు కాలువ చివరి భాగములో కాలువ బెడ్ మరియు కాలువ గట్టు నందు కలవు. సదరు ఆక్రమణలను ది.16-10-2020న తొలగించియుండలేదు. ట్యాంక్ బెడ్ మరియు ట్యాంక్ బండ్ ప్రాంతాలు పూర్తిగా పునరుద్ధరించబడినందున, ప్రధాన ట్యాంక్‌తో స్పష్టంగా వేరు చేయబడిన తోక వంటి భాగం భూ వర్గీకరణ మార్పుకు లోబడి క్రమబద్ధీకరణకు ప్రతిపాదించబడదు. ఈ గుంట క్రింద నీటిపారుదల గురించి నోటిఫై చేయలేదు.

పై ప్రదేశము పాయకాపురం గ్రామం R.S.No:67 పార్ట్ గా అయి ఉండి R.S.R దాఖలా జి.పి చెరువుగా నమోదు కాబడియున్నది.

4) <u>నేతాజీ రోడ్: NTS No:1 & NTS No:13 (పాత బుడమేరు) (య.4.36 సెంట్లు):</u>

NTR జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి రిపోర్టు ద్వారా సదరు భూమి ఆర్.ఎస్.ఆర్ ప్రకారము పాత బుడమేరు గా భూ వర్గీకరణ చేయబడియున్నది. భూమిపై వాటర్ –బాడి గా లేదు. వాస్తవానికి, ప్రస్తుతం ఉన్న బుడమేరు మరియు పాత బుడమేరుకు దక్షిణం వైపు గల ఏలూరు కాలువ ద్వారా విడిపోయింది మరియు పాత బుడమేరు భూమి ఇప్పుడు భూమిపై ఉన్న బుడమేరుతో అనుసంధానించబడలేదు. ప్రస్తుతము పాత బుడమేరుకు, ఏలూరు కాలువకు మధ్య ఒక సి.సి.రోడ్డు కలదు. కావున ప్రతిపాదిత పాత బుడమేరు ప్రస్తుతం ఉన్న బుడమేరు లేదా ఏలూరు కాలువతో ఏ విధంగాను అనుసంధానం కాలేదు. ప్రతిపాదిత పాత బుడమేరు రెండు నీటి వనరులతో స్పష్టంగా వేరు చేయబడింది మరియు ఇప్పటికే ఉన్న నీటి వనరుల నుండి దాదాపు 150 మీటర్ల దూరంలో ఉంది. ఆ విధంగా ఆక్రమణల ద్వారా నిర్మించిన ప్రాంతం చాలా కాలం క్రితం (రెండు దశాబ్దాల క్రితం) పాత బుడమేరుగా వర్గీకరించబడింది. అందువల్ల వర్గీకరణ యొక్క మార్పుకు లోబడి క్రమబద్ధీకరణకు ఇది సరిపోతుందని తెలియజేసియున్నారు.

వార్డ్ నెంబర్:16, బ్లాక్ నెం.8, NTS నెం.13, య.3.3485 చ.అ.,గా NTS నెం.20, య.1.12415 చ.అ.,గా యుండి సర్కారు పోరంబోకుగా పాత బుడమేరుగా TSR నందు నమోదు కాబడియున్నది.

విజయవాడ తూర్పు నియోజకవర్గము:

1) కుమ్మరి చెరువు(గుణదల ఏరియా) : ఆర్.ఎస్.నెంబరు:244,(య.6.79 సెంట్లు):
NTR జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి రిపోర్టు ద్వారా సదరు భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆర్.ఎస్ నెంబరు: 244 నందు స్థల విస్తీర్ణము య.6.79 సెంట్లు చెరువు గా భూవర్గీకరణ చేయబడి గుణదల విలేజ, విజయవాడ తూర్పుమండలం గా కలదు. సదరు భూమి నందు 60 సంవత్సరాలుగా దారిద్ర్యరేఖకు దిగువన గల SC, BC, Minorities తదితరులు షుమారు 200 ఆక్రమణదారుల స్వాధీనంలో / ఆధీనములో కలదనియు మరియు రాష్ట్ర సాంకేతిక కమిటీ ఈ విషయాన్ని ప్రభుత్వం ముందు ఉంచడం ద్వారా నీటి వనరు నుండి వర్గీకరించడానికి పరిశీలించవచ్చునని తెలియజేసియున్నారు.

సదరు పై ప్రదేశము గుణదల రెవెన్యూ గ్రామం R.S.No.244, య.6.79 సెంట్లు గా ఉండి R.S.R దాఖల చెరువుగా నమోదు కాబడియున్నది.

2) రెల్లిస్ కాలనీ: ఆర్.ఎస్.నెంబరు:169/1, (య.5.30 సెంట్లు):

NTR జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి రిపోర్టు ద్వారా సదరు భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆర్.ఎస్ నెంబరు: 169/1 నందు స్థల విస్తీర్ణము య.5.30 సెంట్లు నల్ల చెరువు గా భూవర్గీకరణ చేయబడి పటమట ఏరియా, విజయవాడ తూర్పుమండలం గా

కలదు. సదరు భూమిలో ఎటువంటి చెరువు లేదనియు, 139 ఆక్రమణదారులచే 1993 సంవత్సరము నుండి పక్కా గృహ నిర్మాణములు కలిగివున్నవనియు, సదరు ఏరియాలో విజయవాడ నగరపాలక సంస్థ వారిచే సి.సి. రోడ్ల సదుపాయంతో పాటు విద్యుత్ సదుపాయముతో గృహములు కలవనియు, మరియు భూమి యొక్క స్వభావాన్ని వర్గీకరించటానికి రాష్ట్ర సాంకేతిక కమిటీ పరిశీలించవచ్చు మరియు ఈ విషయాన్ని ప్రభుత్వం ముందు ఉంచుతుందని తెలియజేయచూ సదరు భూమి ఈ క్రింది విధముగా య.1.15సెంట్లు భూమి ఆక్రమణ జరిగినట్లు తెలియజేసియున్నారు.

| వ.సంఖ్య | స్థల విస్తీర్ణము (య.సెంట్లు) | ఆక్రమణ స్వభావం |
|---|---|---|
| 1 | 1.15 | 139 మంది లబ్ధిదారులు ఆక్రమించుకున్నారు. |
| 2 | 1.66 | ఇండోర్ స్టేడియం |
| 3 | 0.37 | రైతు బజారు |
| 4 | 1.53 | రోడ్డు |
| మొత్తము | 4.71 | |

సదరు పై ప్రదేశము పటమట రెవెన్యూ గ్రామం R.S. No.169/1, య.5.30 సెంట్లు గా ఉండి R.S.R దాఖలా G.P. నల్లచెరువుగా నమోదు కాబడియున్నది.

3) చాకలి చెరువు:ఆర్.ఎస్.నెంబరు:314/1, చెరువు, (య.3.40సెంట్లు):

NTR జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి రిపోర్టు ద్వారా సదరు భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆర్.ఎస్ నెంబరు: 314/1 నందు స్థల విస్తీర్ణము య.3.40 సెంట్లు చెరువు గా భూవర్గీకరణ చేయబడి గుణదల విలేజ్ ఏరియా, విజయవాడ తూర్పుమండలం గా కలదు. సదరు భూమి నందు 60 సంవత్సరాలుగా దారిద్ర్యరేఖకు దిగువన గల SC, BC, Minorities తదితరులు షుమారు 40 ఆక్రమణదారుల స్వాధీనంలో / ఆధీనములో య.3.04సెంట్లు కలదని తెలియజేసియున్నారు.

సదరు పై ప్రదేశము గుణదల రెవెన్యూ గ్రామం R.S. No.314/1, య.3.04సెంట్లు గా ఉండి R.S.R దాఖలా G.P. చెరువుగా నమోదు కాబడియున్నది.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గము:

1) విద్యాధరపురం :

భూమి పై తనిఖీ చేయగా సదరు ఏరియా గతములో కృష్ణా నది గట్టుకు ఉత్తరము వైపుగా ఎన్.టి.ఎస్.నెం:132/బి ప్రైవేటు భూమిగా ఉండి తదుపరి ఎన్.టి.ఎస్.నెం:132/ఎ లో షుమారు 20 ఆక్రమణలు మరియు ఎన్.టి.ఎస్.నెం:135 నందు ఆక్రమణలు 60 కలవనియు, అందులో కొంతమంది ఆక్రమణదారులకు పట్టాలు మంజూరు కాబడినవని తెలియజేసియున్నారు.

సదరు ప్రదేశము 1923 టౌన్ సర్వే రికార్డు దాఖల రెవెన్యూ వార్డ్ నెంబర్ 1, బ్లాక్ నెంబర్ 3, NTS No:132/A, య.0.22536 చ.అ., గా ఉండి PWD పోరంబోకుగా T.S.R నందు నమోదు కాబడియున్నది. NTS No:135 లో య.3.12197 ప్రభుత్వ భూమిగా ఉండి బ్రిడ్జి గా TSR నందు నమోదు కాబడియున్నది.

2) పూర్ణానందపేట :

NTR జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి రిపోర్టు ద్వారా సదరు భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం NTS No: 627/1A నందు స్థల విస్తీర్ణము య:20.12811 చ.అ. భూమి ఏలూరు కెనాల్ (ఇరిగేషన్) వారికి చెందిన భూమిగా వున్నది. సదరు భూమిలో య.0.12 సెంట్లు భూమి నందు షుమారు 30 సంవత్సరములుగా ఆక్రమణదారుల స్వాధీనము లో కలదని తెలియజేసియున్నారు.

సదరు ప్రదేశము 1923 టౌన్ సర్వే రికార్డు దాఖల రెవెన్యూ వార్డ్ నెంబర్: 8, బ్లాక్ నెంబర్:24 NTS No: 627/A/1A య.20.12811 చ.అ., గా ఉండి PWD ఛానల్ గా T.S.R నందు నమోదు కాబడియున్నది.

కావున పై పేర్కొన్న స్థలములలో కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, ఎన్.టి.ఆర్ జిల్లా వారు కోరిన విధముగా ఆక్రమణలు క్రమబద్ధీకరణ చేయు విషయముపై తగు చర్యలు తీసుకొనుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి సమ్మతి కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. జి1-111648/2023)

14/85- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ పరిధిలో గల వీధి కుక్కల వలన కుక్క కాట్లు అధికంగా జరగడం వల్ల అనేక ఫిర్యాదులు ప్రజల నుండి మరియు స్పందన కార్యక్రమం నుండి రావడం జరుగుచున్నది. గౌరవ కౌన్సిల్ సభ్యులు కూడా వారి వారి వార్డుల యందు వీధి కుక్కల సమస్యపై అనేక పర్యాయములు కౌన్సిల్ నందు చర్చించడం జరిగినది. ఇందు నిమిత్తము ఆంధ్రప్రదేశ్ పుర పరిపాలన సంచాలకులు ఉత్తర్వులు మేరకు A.B.C & A.R.V చేయవలసి ఉన్నది. G.O.Ms. No.203, Dt.06-06-2011 ; G.O.Rt.No.1039, Dt.19-08-2011 ; Roc.No.8938/2011/M3 Dt.08-07-2011 ; Roc.No.8938, Dt.24-08-2011 వారి ఉత్తర్వులు మేరకు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పుర పరిపాలన సంచాలకుల ఉత్తర్వులు 12062/2/2020, Dt.05-03-2023 తేదీన గల ఉత్తర్వుల మేరకు వీధి కుక్కలకు ABC మరియు ARV కార్యక్రమం చేపట్టవలసినది.

దీనిలో భాగంగా గౌరవ కమిషనర్ గారి ఆదేశములు మేరకు రాబోవు సంవత్సరానికి గాను VAS గారి U.O నోటు ప్రకారము 12 వేల కుక్కలకు ABC మరియు ARV కార్యక్రమమునకు గాను పోయిన సంవత్సరం నగరపాలక సంస్థ ప్రైవేటు ఏజెన్సీ తో చేసుకున్న M.O.U ఒప్పందం ప్రకారం ఒక కుక్కకు రూ.1350/- చొప్పున అంచనా తయారు చేయగా రూ.1,62,00,000/-లు అనగా (అక్షరాల ఒక కోటి అరువది రెండు లక్షలు గా) వచ్చి ఉన్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలకు ABC మరియు ARV కార్యక్రమం చేపట్టు నిమిత్తము అవసరమగు సొమ్ము మొత్తము రూ.1,62,00,000/-లను నగరపాలక సంస్థ సాధారణ నిధులు పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు ఈ సంవత్సరపు బడ్జెట్లో పై పని నిమిత్తం కేటాయించిన నిధుల నుండి మంజూరు చేయవలసిందిగా కోరుతూ పరిపాలన ఆమోదం మరియు టెండర్లు ఆహ్వానించు నిమిత్తము అనుమతిని కోరుతూ ప్రియాంబుల్ ను గౌరవ కౌన్సిల్ వారికి సమర్పించడం అయినది.
(Rc.F15-112895/2022)

15/86- గౌరవ కమీషనర్ మరియు డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారు ది.01.04.2023 న వారి లెటర్ నెం.14026/13/2017/L సెక్షన్ నందు, FRS ద్వారా అటెండెన్స్

తీసుకొనుట, OWMS డాష్‌బోర్డ్ సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయుట మరియు నిర్వహణ నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ మరియు మహా విశాఖ నగరపాలక సంస్థలకు నెలకు రూ.3 లక్షల రూపాయలు మరియు మిగిలిన కార్పొరేషన్లకు నెలకు రూ.2 లక్షల రూపాయలుగా విభజించుట జరిగినది మరియు సదరు సొమ్ము ప్రతి నెల 5వ తారిఖు లోపున సర్వీసు ప్రొవైడర్/డెవలపర్ కు C&DMA ఆఫీసు ద్వారా చెల్లింపు చేయవలసియున్నది.

ఇందు నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఎటువంటి సొమ్ము అందలేదని తెలియజేస్తూ ఫిబ్రవరి-2022 నుండి జూన్-2023 వరకు 17 నెలలకు గాను నెలకు రూ.3 లక్షల రూపాయలు చొప్పున రూ.51 లక్షలు పంపవలసినదిగా తెలియజేసినారు.

| వ.నెం. | ULB పేరు | నెలకు కేటాయించిన మొత్తం (రూ. లక్షలు) | 2/22 నుండి 6/23 వరకు మొత్తం విభజించబడిన మొత్తం (రూ. లక్షలు) |
|---|---|---|---|
| 1 | GVMC | 3.00 | 51.00 |
| 2 | Vijayawada | 3.00 | 51.00 |
| 3 | Guntur | 2.00 | 34.00 |
| 4 | Nellore | 2.00 | 34.00 |
| 5 | Tirupathi | 2.00 | 34.00 |
| 6 | Kurnool | 2.00 | 34.00 |
| 7 | Kakinada | 2.00 | 34.00 |
| 8 | Rajahmundry | 2.00 | 34.00 |

కావున పై చెప్పబడిన మొత్తమును C&DMA వారికి పంపుటకు గౌరవ మేయర్ గారి ద్వారా ముందస్తూ అనుమతి పొందుట జరిగినది.

కావున సదరు చర్యను ర్యాటిఫై కొరకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(ఆర్.సి.వి1-106960/2023)

16/87- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 45614270/RADP/2021/Q2, తేది.15-11-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21నకు మొదటి & రెండవ విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగరపాలక సంస్థ వారి CR.No.MC/2021-22/416, Dt.15-07-2021 ప్రకారం విజయవాడ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ కొరకు 1 నెం. 4000 లీటర్ల సామర్ధ్యం గల వాహన-మౌంట్ కంబైన్డ్ సక్షన్ కమ్ జెట్టింగ్, వాటర్ రీసైక్లర్ మెషిన్ BS-VI మోడల్ కొనుగోలు చేయుటకు మంజూరు ఇచ్చినారు. ఆ పనుల నిమిత్తము రూ.222.95 లక్షలు కేటాయించినారు. తదుపరి ఆ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా టెండర్ పిలిచినారు.

**పట్టిక-I (As per sanctioned ADP)**

| S.No. | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Supply and Delivery of 1 No. of 4000 Ltrs capacity vehicle mounted combined suction cum jetting water recycler machine BS-VI Model for Sanitation purpose (i.e., Underground Drainage cleaning) to Vijayawada Municipal Corporation. | 222.95 |
| 2 | Balance Amount in the ADP | 2.45 |
| | **TOTAL** | **225.40** |

సదరు టెండరు ప్రక్రియలో పై పట్టిక-I నందు పేర్కొనబడిన పనికి గాను ఎవరూ అర్హత పొందలేదు కావున కమీషనర్, విజయవాడ నగర పాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి సదరు పనిని రద్దు చేసి విజయవాడ నగర పాలక సంస్థలో గల వ్యర్థాల నిర్వహణను మరింత సమర్ధవంతముగా చేయుటకుగాను (1), 3 నెంబర్లు స్కిడ్ స్టీర్ లోడర్ యంత్రములు మరియు (2), 2 నెంబర్లు చెట్లు యొక్క వ్యర్థాలు తొలగించు యంత్రాలను కొనుగోలు చేయుటకు పైన తెలిపిన పనికి బదులుగా ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

**పట్టిక-II (Revised ADP Proposals)**

| S.No. | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Supply and Delivery of Skid-Steer Loader (48HP) – 3 Nos. | 108.00 |
| 2 | Supply and Delivery of Tree waste processing including pruning and cutting – 2 Nos. | 117.40 |
| | **Total** | **225.40** |

పైన పట్టిక-2 లో పేర్కొన్న సవరించబడిన ఏ.డి.పి (Revised ADP) ప్రతిపాదనలను కమీషనర్ మరియు డైరెక్టర్ అఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారికి, గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో ఆమోదము కొరకు పంపుట జరిగినది.

కావున సదరు చర్యను ర్యాటిఫై కొరకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(ఆర్.సి.వి1-108448/2022)

17/88- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్.నెం.**66**, తేది.**01-05-2023**లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము **20.02%** నుండి **22.75%** వరకు పెంచుతూ, తేది.**01-01-2022** నుండి తేది.**30-06-2023** వరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో మూడు వాయిదాల పద్దతిలో సెప్టెంబర్, **2023**, డిసెంబర్, **2023** మరియు మార్చి, **2024** నుండి జమ చేయుటకుగాను మరియు తేది.**01-07-2022**వ నెల జీతము నుండి పెంచిన కరువు భత్యమును నగదు రూపములో చెల్లించుటకు ఉత్తర్వులు ఇచ్చినారు.

అందుపై, ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వుల నందు సూచించినట్లు విజయవాడ నగరపాలక సంస్థలోని జనరల్ ఫండ్ నుండి జీతములు పొందు అందరు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యమును వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(C1-120905/15 E.No-18700)

18/89- విజయవాడ నగర పాలక సంస్థ రూ.31.76 కోట్ల అంచనా వ్యయంతో విద్యాధరపురం నందలి ప్రస్తుతం ఉన్న కబేళా స్థానములో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (PPP) పద్ధతిలో ఆధునిక కబేళా నిర్మించుటకు ప్రతిపాదనలు, డిజైన్లు, అంచనాలను తయారు చేయడ మైనది.

2) ప్రస్తుతం ఉన్న VMC కబేళా నందు ప్రస్తుతం, రోజుకు 400 గొర్రెలు/మేకలు (చిన్న జంతువులు) మరియు రోజుకు 100దున్నలు (పెద్ద జంతువులు) నిర్వహణకు సామర్థ్యాన్ని కలిగి ఉంది. గత కొన్ని దశాబ్దాలుగా మాంసం వినియోగం పెరగడం వలన, మాంసంకొరకు డిమాండ్ అనేక రెట్లు పెరగడంతో విజయవాడ లాంటి నగరంలో శాస్త్రీయ పద్ధతులలో ఆధునిక కబేళా ఏర్పాటు ఎంతైనా వున్నది.

3) ఇట్టి పరిస్థితులలో, 2019 సంవత్సరము నందు, కోల్‌కతాకు చెందిన కన్సల్టెంట్, M/s. ATK ఇంజనీరింగ్ సంస్థ, విద్యాధరపురంకబేళానందు గొర్రెలు/మేకలు మరియు గేదెల కొరకు ఆధునిక కబేళా మరియు ఇంటిగ్రేటెడ్ మీట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను అభివృద్ధి చేయడానికి ఒక వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (DPR)ని రూ.31.76 కోట్లకు తయారు చేసి నగర పాలక సంస్థకు సమర్పించడమైనది. డీపీఆర్ ప్రకారం, ఈ అంచనా నిర్మాణ వ్యయం రూ.31.76 కోట్లు నందు వి.ఎం.సి వాటా రూ.10 కోట్లు (మూలధన వ్యయంలో 1/3) మరియు బ్యాలెన్స్ 2/3వ వంతు (రూ.) 21.76 Cr.) PPP మోడ్‌లో 33 సంవత్సరాల రాయితీ వ్యవధి తో ప్రాజెక్ట్ అభివృద్ధి, అమలు మరియు కబేళానిర్వహణ కొరకు ఎంచుకున్న ప్రైవేట్ డెవలపర్ ద్వారా భరించబడుతుంది. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం కొరకు పంపాగా, ఆర్థిక శాఖ వారు ప్రతిపాదనలు పరిశీలించి, వివరణాత్మక ప్రాజెక్ట్ ఆర్థిక వివరాలను అందించమని ప్రభుత్వమెమో నం. 102183/బడ్జెట్/2019, Dt. 13.11.2019 ద్వారా విజయవాడ నగర పాలక సంస్థను కోరడమైనది.

4) ఈ స్థితి లో, అజిత్ సింగ్ నగర్‌లోని వాంబే కాలనీ సమీపంలోని డిస్నీ ల్యాండ్ నుండి పునరుద్ధరించబడిన సుమారు నాలుగు ఎకరాల స్థలంలో ఆధునిక కబేళా ఏర్పాటుకు గల అవకాశాలను అధ్యయనం చేయాలని అప్పటి కమిషనర్, VMC వారు సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఇందు నిమిత్తం, M/s.మావెన్ కన్సల్టింగ్ ఏజెన్సీ, హైదరాబాద్ వారు వ్యాపార ప్రణాళికను సిద్ధం చేసిన పిదప కమిషనర్, VMC సెప్టెంబర్ 2020లో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, MA&UD డిపార్ట్మెంట్ మరియు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ సెక్రటరీ వారికి వివరణాత్మక ఆర్థిక విషయాలతో కూడిన వ్యాపార ప్రణాళికను సమర్పించడమైనది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ మరియు ట్రాన్స్ఫర్ (DBFOT) ఫార్మెట్‌తో PPP మోడ్‌లో డిస్నీ ల్యాండ్, అజిత్ సింగ్ నగర్ నందు ఆధునిక కబేళా అభివృద్ధి కొరకు సుమారు నాలుగు ఎకరాల భూమిలో ఆధునిక కబేళా వ్యాపార ప్రణాళిక ప్రకారం తయారు చేయడమైనది.

5) ఈ వ్యాపార ప్రణాళిక ప్రకారం, అజిత్ సింగ్ నగర్, వాంబే కాలనీకి సమీపంలో ఉన్న డిస్నీ ల్యాండ్ నందు ఏర్పాటు చేయ తలపెట్టిన ఆధునిక కబేళా ప్రాజెక్ట్ అంచనా మూలధనం రూ. 40 కోట్లు, VMCకి సున్నా ఖర్చుతో, ఎంపిక కాబడిన ప్రైవేట్ డెవలపర్/ఆపరేటర్ భరించాలి. ఇంకా, బిడ్ స్ట్రక్చర్ ప్రకారం, రాబడి వాటా ప్రాతిపదికన బిడ్ పారామీటరుగా వుండి, నగర పాలక సంస్థకు కనీసరాబడి వాటా క్రింద మొదటి సంవత్సరంలో రూ. 1.0 Cr. (అప్సెట్ ధర) మరియు ప్రతి సంవత్సరానికి 5% పెంపుతో 33 సంవత్సరాలకు టెండర్ ప్రతిస్పందన ఆధారంగా పెంచబడుతుంది. పైన పేర్కొన్నవి కాకుండా, ఎంపిక చేసిన డెవలపర్ ల్యాండ్ లీజు కొరకు VMC కు లీజును కూడా చెల్లించుట జరుగును. ఇది ఆంధ్రప్రదేశ్ యొక్క అప్పటి పర్యాటక విధానం 2015-20 ప్రకారం భూమి యొక్క ప్రాథమిక మార్కెట్ విలువలో రెండు శాతం, లీజు సంవత్సరానికి 5% పెంపుతో ఉంటుంది. వ్యాపార ప్రణాళిక (Business plan) పై సంతృప్తి చెందిన తర్వాత, VMC కౌన్సిల్ వారి ఆమోదం పొందిన పిదప, PPP పద్ధతిలో అజిత్ సింగ్ నగర్ (డిస్నీ ల్యాండ్) నందు ఆధునిక కబేళా ఏర్పాటు కోసం అవసరమైన ఆమోదము కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడమైనది. ప్రతిస్పందనగా, ప్రభుత్వం వారు ఈ క్రింది సమాచారాన్ని ఇవ్వవల్సినదిగా మెమో నం. 1023183/UBS/2019 Dt 22-02- 2021 ద్వారాVMCను కోరడమైనది.

ఎ) కొత్త ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ 2020-2025 పరిగణలోకి తీసుకొని డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్రివైజ్ చేసిన తర్వాత సమర్పించ వలసినదిగా కోరడ మైనది.

బి) విశాఖపట్నంలోఅభివృద్ధి చేసి నిర్వహించుచున్న ఆధునిక కబేళా ప్రాజెక్ట్ను పరిశీలించి మరింత మెరుగుగా నిర్వహించుటకు అందలి లోటు పాట్లను అధ్యయనం చేసి నివేదిక కాపీని సమర్పించవలసినదిగా కోరడ మైనది.

సి) విశాఖపట్నంలో అభివృద్ధి చేయబడిన ఆధునిక కబేళా ప్రాజెక్ట్పై వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (DPR)ను సమీక్షించడానికి మరియు నివేదికను తయారు చేయుటకు ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు కమిటీసిఫార్సులను ఒక నివేదిక ద్వారా సమర్పించవలసినదిగా కోరడ మైనది.

6) పైన పేర్కొన్న పేరా నెం.5 ద్వారా ప్రభుత్వం లేవనెత్తిన ప్రశ్నలకు ప్రతిస్పందనగా, VMC వారు ప్రభుత్వం వారికి అవసరమగు నివేదికలను సిద్ధం చేయుటకు, మరియు విజయవాడ నగరం లోని అజిత్సింగ్ నగర్ నందు డిస్నీ ల్యాండ్లో దాదాపు 10 ఎకరాల్లో పీపీపీ విధానంలోఆధునిక కబేళా అభివృద్ధికి విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ వారి సూచనల ప్రకారం, పేరా నెం.5, పాయింట్ 'బి' కు అనుగుణముగా ఈ క్రింది అధికారులు విశాఖపట్నంలోని ఆధునిక స్లాటర్ హౌస్ (కబేళా) ను తనిఖీ చేసి అధ్యయనం చేయడమైనది.

i) శ్రీ PVK భాస్కర్ - సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్)

ii) డాక్టర్ ఎ.రవిచంద్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్

iii) శ్రీ కె. వెంకటేశ్వర రెడ్డి- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్)

పై అధికారుల అధ్యయన నివేదిక ప్రకారం, ప్రస్తుతం రాష్ట్రంలో ఆధునిక స్లాటర్ హౌస్(కబేళా) మరియు మాంసం ఎగుమతి చేయబడిన ఏకైక నగరంగా విశాఖపట్నం వున్నది. విశాఖపట్నంలో ఆధునిక స్లాటర్ హౌస్(కబేళా) అనుకున్న విధముగా సంతృప్తికరముగా పనిచేయుచూ, లక్ష్యాలను

చేరుకుంటున్నది. వివరణాత్మక తనిఖీ/అధ్యయన నివేదికను ప్రభుత్వం వారి పరిశీలన కొరకు పంపవలసి వున్నది.

7. ఈ స్థితిలో, ప్రభుత్వస్పెషల్ చీఫ్ సెక్రెటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ వారి మెమో.నం.1887324/బడ్జెట్/2022, తేది.02-11-2022 మరియు CMP నం.4855/Secy (DR)/2022, తేది.20-10-2022 లకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వి.శ్రీనివాసరావు గారి లేఖ నెం.277/MLA (VJA-WEST)/2022, తేది.17-10-2022 ను జత చేయుచూ, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు గారు, గౌరవ ముఖ్యమంత్రి వారి కార్యాలయానికి వారి లేఖ ద్వారా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కబేళా ఆధునికీకరణకు రూ.6.00 కోట్లు నిధులు మంజూరు చేయవలసినదిగా కోరడమైనదని తెలియ జేయడమైనది. ఈ విషయముపై తదుపరి చర్యలు మరియు అవశ్యమైన కరస్పాండెన్స్ నిమిత్తం సి.డి.ఎం.ఎ, AP ప్రభుత్వం వారు, వారి లేఖ నం.1904198/2022/01, తేది.18-11-2022, CDMA/Govt. విజయవాడ నగర పాలక సంస్థ వారిని కోరడమైనది.

8. పై విషయము దృష్ట్యా, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వారి లేఖ దృష్ట్యా, M/s. సఫీ అసోసియేట్స్, రాజమండ్రి వారు వారి లేఖ తేది.30-04-2023 ద్వారా, PPP మోడ్‌లో విద్యాదరపురంలో (ప్రాసెసింగ్ యూనిట్ మినహా) కబేళా ఆధునికీకరణ కొరకు ఒక ప్రతిపాదనను సమర్పించడమైనది. ఈ ప్రతిపాదన ద్వారా నగర పాలక సంస్థకు మొదటి సంవత్సరంలో రూ.24 లక్షల ఆదాయం చేకూరునట్లు, మరియు 20 సంవత్సరాలకు రాయితీ వ్యవధి తో సంవత్సరానికి 5% పెంపుతో M/s. సఫీ అసోసియేట్స్, రాజమండ్రి నివేదిక ఇవ్వడమైనది. వాటి వివరములు ఈ క్రింది పట్టిక ద్వారా తెలియ జేయడమైనది.

| వ.నెం. | పెట్టుబడి వివరాలు | PPP భాగస్వామి పెట్టుబడి వాటా % | VMC పెట్టుబడివాటా % |
|---|---|---|---|
| 1 | ప్రస్తుతం ఉన్న స్లాటర్ హౌస్ (కబేళా) ఆధునికీకరణకు | 50% | 50% |
| 2 | రెండరింగ్ ప్లాంట్, బ్లడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ | 100% | 0% |
| 3 | 350 KLD సామర్థ్యం తో Effluent Treatment Plant (ETP) | 50% | 50% |
| 4 | ముందస్తు మరియు భవిష్యత్ ఖర్చులు | 100% | 0% |

9. పైన పేర్కొన్న ప్రతిపాదన ఆధారంగా, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసుకొన్న, కోల్‌కతాకు చెందిన కన్సల్టెంట్ M/s.ATK ఇంజనీరింగ్ వారి ద్వారా ప్రస్తుతం ఉన్న స్లాటర్ హౌస్ (కబేళా) ఆధునికీకరణకుప్రాసెసింగ్ యూనిట్‌ను మినహాయించి రూ.1095.00 లక్షలకు రివైజ్డ్ DPRను సిద్ధం చేయడమైనది.ఈ ప్రతిపాదన ద్వారా ప్రస్తుతం ఉన్న స్లాటర్ హౌస్(కబేళా)ఆధునికీకరణకు&కొత్త ETP

ప్లాంట్ సామగ్రి కొరకు నగరపాలక సంస్థ వాటా రూ.3.01 కోట్లు గా మరియు మిగిలిన మొత్తం రూ.7.94 కోట్లు వెండర్ భరించవలసి వున్నది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కాంపొనెంట్లు/సౌకర్యాలు ఖర్చు సుమారుగా ఈ క్రింది విధంగా ఉన్నవి.

| వ.నెం. | వివరము | మొత్తం రూ. లక్షల్లో |
|---|---|---|
| 1 | ఆధునిక కబేళా సముదాయం-సివిల్ మరియు ప్లాంట్ ఖర్చు. | 574.01 |
| 2 | రెండరింగ్ ప్లాంట్, బ్లడ్ ప్రాసెసింగ్ ప్లాంట్&Effluent Treatment Plant (ETP) | 481.10 |
| 3 | 350 KLD సామర్ధ్యం తో Effluent Treatment Plant (ETP) | 26.00 |
| 4 | ముందస్తు మరియు భవిష్యత్ ఖర్చులు | 13.88 |
| | **పన్నులు మినహాయించి మొత్తం అంచనా వేసిన ప్రాజెక్ట్ వ్యయం** | **1094.99** |

10. కోల్‌కతాకు చెందిన కన్సల్టెంట్, M/s. ATK ఇంజనీరింగ్ వారు రూ.1095.00 లక్షలకు సమర్పించిన రివైజ్డ్ DPR ప్రకారం విద్యాధరపురంలో ప్రస్తుతం ఉన్న స్లాటర్ హౌస్ (కబేళా) ఆధునికీకరించడం ద్వారా రోజుకు 1500 చిన్న జంతువులను మరియు 600 పెద్ద జంతువులను వధించుటకు అవసరమగు సదుపాయములు ఏర్పడును. తద్వారా స్థానిక అవసరముల కొరకు 200 పెద్ద జంతువులు మరియు 1500 చిన్న జంతువులను వధించుటకు మరియు వాణిజ్య అవసరముల కొరకు 400 పెద్ద జంతువులు వధించుటకు సదుపాయములు ఏర్పడును.

11. పేరా నెం.8 & 10 లలో తెలిపిన M/s. సఫీ అసోసియేట్స్, రాజమండ్రి, మరియు M/s. ATKఇంజనీరింగ్, కోల్‌కతా వారి ప్రతిపాదనలు, డిజైన్లు మరియు అంచనాలపై M/s.MAEVEN కన్సల్టెంట్, హైదరాబాద్, ది ట్రాన్సాక్షన్ అడ్వైజర్వారు AP టూరిజం పాలసీ 2020-2025 కు అనుగుణంగా వివరణాత్మక ఆర్థిక విషయాలతో కూడిన వ్యాపార ప్రణాళిక (బిజినెస్ ప్లాన్)ను తయారు చేయడమైనది. ఈ బిజినెస్ ప్లాన్ ప్రకారం, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ. 14.90 కోట్లు (నిర్మాణ వ్యయం, GST,ఫైనాన్సింగ్, ప్రీ-ఆపరేటివ్, నిర్మాణ సమయంలో వడ్డీ, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ రుసుము మొదలైనవాటితో సహా), రాయితీ వ్యవధి 20 సంవత్సరాలు (నిర్మాణ కాలంతో సహా). ఈ బిజినెస్ ప్లాన్ ప్రకారం, మొత్తంప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.14.90 కోట్లు ఎంపిక కాబడిన డెవలపర్ భరించవలసి వున్నది. తద్వారా, విజయవాడ నగరపాలక సంస్థకు సున్నా వ్యయంతో ప్రాజెక్టుఏర్పాటు చేసుకొను సదుపాయం కలుగు చున్నది. తాజా టూరిజం పాలసీ 2020-25 ప్రకారం, మార్కెట్ విలువలో 1% చొప్పున స్థిర ల్యాండ్ లీజు (1% SRO విలువ రూ.36000/- చదరపు గజానికి సైట్ విస్తీర్ణం 17,279 చ.గ.) రాయితీ కాలం ముగిసే వరకు సంవత్సరానికి 5% పెంపుతో, మొదటి సంవత్సరానికి రూ.62.20 లక్షల మొత్తం విజయవాడ నగర పాలక సంస్థకు ఆదాయముగా వచ్చును. భూమి లీజుకు మించి, అత్యధిక వార్షిక అభివృద్ధి ప్రీమియం అందించే బిడ్డర్ (ADP) 2వ సంవత్సరం నుండి VMC కి చెల్లించవలసిన సంవత్సరానికి 5% ఇంక్రిమెంట్ సంవత్సరానికి రూ.30.00 లక్షలు

(బిడ్ పేరామీటరు ప్రకారం) కంటే ఎక్కువ మొత్తంలో రిజర్వ్ మొత్తానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. తద్వారా, విజయవాడ నగర పాలక సంస్థకు కనిష్టంగా రూ.2972.99లక్షల ఆదాయాన్ని పొందుతుంది. బిడ్ పేరామీటరు ప్రకారం, 20 సంవత్సరాలకు పైగా (NPV నిబంధనలలో రూ.1073.50 లక్షలు) భూమి లీజు మరియు కనీస ADP రిజర్వ్ మొత్తం ఆధారంగా రూ.30 లక్షలు. ఈ విధముగా ప్రాజెక్ట్ నిర్మాణపు ఆస్తులతో పాటుగా భూమి మార్కెట్ విలువలో 47.79% విజయవాడ నగరపాలక సంస్థ పొందును.

12. కావున, 600 పెద్ద జంతువులు మరియు 1500 చిన్న జంతువులను వధించుటకు, PPP పద్ధతిలో విద్యాధరపురం, 45వ డివిజన్‌లోని కబేళా ఆధునికీకరణకు అవసరమగు వ్యయం రూ.14.90 కోట్లు (పన్నులతో సహా) మొత్తంపెండర్/డెవలపర్ భరించు విధముగా, AP టూరిజం పాలసీ 2020-25 ప్రకారం PPP మోడ్(డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ మరియు ట్రాన్స్‌ఫర్ (DBFOT)) చేపట్టుటకు, RFP ద్వారా టెండర్లు పిలుచటకు ప్రభుత్వం వారి ఆమోదము పొందవలసి వున్నది.

13. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వం వారి ఆమోదము కొరకు కమీషనర్ & డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారికి అత్యవసరముగా పంపుటకు, కౌన్సిల్ వారి ఆమోదమునకు ముందుగా, గౌరవమేయర్ వారి ముందస్తు అనుమతితో ప్రభుత్వం వారికి పంపడమైనది.

కావున, 600 పెద్ద జంతువులు మరియు 1500 చిన్న జంతువులను వధించుటకు, PPP పద్ధతిలో విద్యాధరపురం, 45వ డివిజన్‌లోని కబేళా ఆధునికీకరణకు అవసరమగు వ్యయం రూ.14.90 కోట్లు (పన్నులతో సహా) మొత్తంపెండర్/డెవలపర్ భరించు విధముగా, APటూరిజం పాలసీ 2020-25 ప్రకారం PPP మోడ్(డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ మరియు ట్రాన్స్ఫర్ (DBFOT)) చేపట్టుటకు, RFP ద్వారా టెండర్లు పిలుచుటకు ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకుని పారా సంఖ్యలు. 9 మరియు 10, AP టూరిజం పాలసీ 2020-2025ని పరిగణనలోకి తీసుకుని PPP మోడ్‌లో విజయవాడలోని విద్యాదరపురం, 45వ డివిజన్‌లోని కబేళా ఆధునికీకరణ కోసం RFP ద్వారా టెండర్లు పిలుచుటకు, కమీషనర్ & డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారి ఆమోదము కొరకు చేపట్టిన చర్యలను స్థిరీకరించుటకు (ర్యాటిఫికేషన్) కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.CE-124858/2018)

19/90- వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15వ ఆర్థిక సంఘము నిధులు 2022-23 సంవత్సరమునకు గాను విజయవాడ నగర పాలక సంస్థ వారికి రూ.24.00 కోట్లు మంజూరు చేయుచు Ministry of Finance and Department of Expenditure, Government of India వారి ద్వారా నిధులను మంజూరు చేసినారు. తరువాత Finance Department, Government of Andhra Pradesh వారి లేఖ నందు నెం.FIN01-COOR0MISC/23/2020-CASPS-FC (1149178), dt.06-01-2023 మరియు Finance Commission Division, DoE, MoF, Govt., of India వారి ULB రిలీజ్ order నెం.No.73/2022-23, dt:27-12-2022 ద్వారా విజయవాడ నగర పాలక సంస్థకు రూ.24.00 కోట్లు విడుదల కాబడినవి.

కావున మిలియన్ ప్లస్ సిటీ అయిన విజయవాడ నగర పాలక సంస్థకు, 2022-23 నందు వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15వ ఆర్థిక సంఘము నిధులు విజయవాడ నగర పాలక సంస్థ వారికి రూ.24.00 కోట్లు నిధులతో పనులు చేపట్ట వలసినదిగా తెలియజేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు (A.D.P) పరిపాలన మంజూరు నిమిత్తము మరియు State Level Monitoring & ImplementationCommittee (SLMIC)వారి పరిశీలనా మరియు సిఫార్సు మేరకు సమర్పించవలసియున్నది.

కావున, పైన తెలిపిన ప్రతిపాదనలు ఈ క్రింది విధము గా కౌన్సిల్ వారి ముందుంచడమైనది

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

**15TH FC GRANT AIRQUALITY IMPROVEMENT PROPOSALSFOR FY 2022-23**

| S. No. | Micro Plan Action Point | Name of the work | Estimate Amount Rs. in lakhs |
|---|---|---|---|
| | | **CIRCLE -1** | |
| 1 | RD 1.2 | Providing BT with hot mix process and paver blocks to Venkateswara foundry road in 41st division. | 305.00 |
| 2 | RD 1.2 | Providing BT with hot mix process and paver blocks to Joji Nagar Donka road from Bye pass road Junction to Kabela Road in 45th division. | 159.00 |
| 3 | RD 1.8 | Widening and Improvement of Gollapudi Bypass Road Junction | 50.00 |
| | | **A. Sub Total** | **514.00** |
| | | **CIRCLE -2** | |
| 4 | RD 1.2 | Providing Dust free roads with BT Renewals to IRR from Jakkampudi junction to pipul road junction in circle-2 Area. | 500.00 |
| 5 | RD 1.2 | Providing Dust free roads with BT Renewals to IRR from Kandrika junction to 1st flyover at Musthabadh junction in circle-2 Area. | 400.00 |
| | | **B. Sub Total** | **900.00** |
| | | **CIRCLE -3** | |
| 6 | RD 1.2 | Providing End to End Shoulders with paver blocks both sides to PSC Bose Road (Jawahar Auto Nagar 100 Ft Road) from Mahanadu Road Junction to Panta Calva Road Junction in Works Division III area. | 250.00 |
| 7 | RD 1.2 | Providing End to End Shoulders with paver blocks to High Tension line Road from Currency Nagar main road to Guru Nanak colony main Road (both sides), Division No.3 in works Division-III area | 250.00 |
| | | **C. Sub Total** | **500.00** |
| | | **Vehicle Depot & PD-III** | |
| 8 | RD 2.3 | Providing Vertical gardens to Benz circle flyover pillars. (8 Nos.) from A1 to P7 in works Division-III area | 48.00 |
| 9 | RD 2.3 | Providing Vertical gardens to Benz circle flyover pillars. (8 Nos.) from P30 to P37 in works Division-III area | 48.00 |

| | | | |
|---|---|---|---|
| 10 | RD 2.3 | Providing Vertical gardens to Benz circle flyover pillars. (7 Nos.) from P38 to P44 in works Division-III area | 42.00 |
| 11 | RD 2.3 | Providing Vertical gardens to Benz circle New flyover pillars. (8 Nos.) at Nirmala Convent Junction in works Division-III area | 48.00 |
| 12 | RD 2.3 | Providing Vertical gardens to Benz circle New flyover pillars. (8 Nos.) at Ramesh Hospital Junction in works Division-III area | 48.00 |
| 13 | RD 1.3 | Supply & Delivery of scientifically designed water canon with misting system having water tank capacity of 6Kl & water sprinkler system developed on BS-VI CNG Chassis to VMC - 2 Nos. | 130.40 |
| 14 | RD 1.1 | Supply and Delivery of desilting machine mounted on CNG 4-wheel small commercial vehicle with 0.5 Cum hopper capacity in Vijayawada municipal corporation – 3 Nos. | 73.60 |
| | | **D. Sub Total** | **438.00** |
| | CB 4.1 | Capacity Building – Training & Skill Development and Assessment of Sources (1%) | 24.00 |
| | PO 1.4 | Public Outreach – Launch of Public awareness campaigns for Air Pollution Control, etc., | 24.00 |
| | | **(A + B + C + D) Grand Total** | **2400.00** |

కావున పైన తెలిపిన విధముగా పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు (A.D.P) పరిపాలన మంజూరు నిమిత్తము కమీషనరు & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు State Level Monitoring & Implementation Committee (SLMIC) వారి పరిశీలనా మరియు సిఫార్సు కొరకుది:12.07.2023 న గౌరవనీయులైన మేయర్ గారి ముందస్తు ఆమోదముతో తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.CE-101682/2021)

20/91- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి G.O.Ms.No.49, I&CAD (PW:Reforms) డిపార్ట్మెంట్, తేది.02-03-2009 ద్వారా ఏర్పాటు చేయబడిన బోర్డ్ ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ కమిటి (BOCE) వారు కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లకు 2023-24 సంవత్సరమునకు వర్తించు విధముగా నిర్ణయించినారు.

పిదప ఇంజనీర్-ఇన్-చీఫ్, జలవనరుల శాఖ వారు ప్రొసీడింగ్స్ నెం.. ENC(IW)/SE (P&M)/EE-1/DEE-3/AEE (N)/ SoR 2023-24/Vol.1, dt:19.06.2023, **2023-24** సంవత్సరమును BOCEC వారు BOCE నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను వెబ్ సైట్ ద్వారా విడుదల చేసినారు.

కావున, పైన పేర్కొన్న చీఫ్ ఇంజనీర్స్ కమిటీ ప్రొసీడింగ్స్ ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ 2023-24 రేట్లను విజయవాడ నగరపాలకసంస్థ నందు చేపట్టు పనుల అంచనాలు తయారినందు వర్తింప చేయుటకు గౌరవనీయులైన మేయర్ గారి ముందస్తు ఆమోదము తేది.03.07.2023 తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ జలవనరుల శాఖ వారు ప్రొసీడింగ్స్ నెం. ENC(IW)/SE(P&M)/EE-1/DEE-3/AEE (N)/ SoR 2023-24/Vol.1, dt:19.06.2023, రికార్డు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచడం జరిగినది. (ఆర్.సి. సిఇ-116959/2020)

21/92- 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు నగర పాలక సంస్థ నిధులను క్లైయిమ్ చేయడానికి, మిలియన్ ప్లస్ మున్సిపల్ కార్పొరేషన్‌లు తప్పనిసరిగా నీటి వనరుల పునరుజ్జీవనం కోసం 3 ప్రాజెక్టులను, మురుగునీటిని రీసైక్లింగ్ & పునర్వినియోగమునకు గాను 20 MLD మరియు నీటి సరఫరా ప్రాజెక్ట్ – 1 నెం. తప్పనిసరి ప్రాజెక్ట్లుగా గుర్తించి చేపట్టాలి. తదుపరి మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం మరియు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ (MoHUA) మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందం అవ్వవలసిఉన్నది. ఈ ప్రకారంగా మిలియన్ ప్లస్ నగరము అయిన విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎమ్ఓయు (MoU) తేది: 29.03.2022 న సంతకం చేయడంతో పాటు వార్షిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన కాపీని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ (MoHUA), GoI కు పంపించడం జరిగినది.

15వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు అనుసరించి MA&UD డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్ వారు జారీచేసిన G.O.Ms. No. 78, Dated 14.06.2022 ప్రకారం మిలియన్ ప్లస్ నగరాలకు 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు 15వ ఆర్థిక సంఘం కేటాయింపులు మరియు చేపట్టవలసిన పనులు గురించి సూచనలు చేసిఉన్నారు.

ఈ క్రింది తెలిపిన విధముగా 15వ ఆర్థిక సంఘం నిధులను విజయవాడ నగరపాలక సంస్థకు టైడ్ గ్రాంట్ క్రింద నీటి సరఫరా ప్రాజెక్ట్, సీవరేజి ప్రాజెక్ట్స్ మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు / శానిటేషన్ కి కేటాయించుట జరిగింది మరియు ప్రతి సంవత్సరము కేటాయించబడిన మొత్తమును నీటి సరఫరా ప్రాజెక్ట్, సీవరేజి ప్రాజెక్ట్స్ మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు / శానిటేషన్ కి సంబంధించిన పనులు ప్రతిపాదించి చేపట్టవలసియున్నది.

| S. No. | ఆర్థిక సంవత్సరము | కేటాయించిన మొత్తము (రూ.కోట్లలో) |
|---|---|---|
| 1 | 2021-22 | 63.00 |
| 2 | 2022-23 | 65.00 |
| 3 | 2023-24 | 69.00 |
| 4 | 2024-25 | 73.00 |
| 5 | 2025-26 | 74.00 |
| Total | | 344.00 |

తదుపరి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ (MoHUA), GoI ఆదేశాలు అనుసరించి అమృత్ 2.0 పథకమునందు నీటి సరఫరా ప్రాజెక్ట్, సీవరేజి ప్రాజెక్ట్స్ మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ కు City Water Balance Plan (CWBP) ను తయారుచేసుకొనుట జరిగినది. CWBP లో ఉన్న ఖాళీలను పూర్తి చేయడానికి గాను అమృత్ 2.0 ప్రాజెక్టు నందు వాటర్ సప్లై, సీవరేజ్ మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ పనులకు అవసరమైన నిధులను 15వ ఆర్థిక సంఘ నిధులను నగర పాలక సంస్థ వాటా క్రింద సమకూర్చి ప్రతిపాదనలు చేయుట జరిగినది.

కావున పై తెలిపిన అమృత్ 2.0 ప్రాజెక్టు నందు విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిపాదించిన నీటి సరఫరా, సీవరేజ్ & సెప్టేజీ నిర్వహణ మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ పనులకు స్టేట్ వాటర్ యాక్షన్ ప్లాన్ లో Tranche-2 కు గాను National Level Apex Committe meeting,

Dt.04.01.2023 ద్వారా ఆమోదము అయిన ప్రతిపాదనలను G.O.Ms. No.68 of MA&UD Department, Dated: 19.05.2023 ద్వారా విడుదల చేయుట జరిగినది.

**Appendix – 1**
**AMRUT 2.0 Tranche-2 Water Supply**
**Details of the Projects appraised and approved by APEX Committee**

**(Rs. In Crores)**

| *S. No.* | *Implementing Agency* | *Project Title* | *Central Assistance (GoI)* | *State Fund (GoAP)* | *ULB Fund* | *15th FC Funds* | *Total Capex* | *ULB Share Opex* | *Project Cost (Rs. In Crores)* |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 82 | Vijayawada | Providing Water Supply facilities like Construction of intake well, Pipelines, Pump sets and ESLRs & GSLRs in Vijayawada Municipal Corporation | 51.815 | 0.000 | 0.000 | 155.445 | 207.46 | 20.74 | 228.00 |

**Appendix – 2**
**AMRUT 2.0 Tranche-2 Sewerage & Septage Management**
**Details of the Projects appraised and approved by APEX Committee**

**(Rs. In Crores)**

| *S. No.* | *Implementing Agency* | *Project Title* | *Central Assistance (GoI)* | *State Fund (GoAP)* | *ULB Fund* | *PPP Projects* | *15th FC Funds* | *Total Capex* | *ULB Share Opex* | *Project Cost (Rs. In Crores)* |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 12 | Vijayawada | Reuse of Treated Sewerage water from Auto Nagar STP and other STPs to Auto Nagar Industrial Area (PPP) | 12.00 | 0.00 | 0.00 | 28.00 | 0.00 | 40.00 | 0.00 | 40.00 |

**Appendix – 3**
**AMRUT 2.0 Tranche-2 Water Body Rejuvenation**
**Details of the Projects appraised and approved by APEX Committee**

**(Rs. In Crores)**

| *S. No.* | *Implementing Agency* | *Project Title* | *Central Assistance (GoI)* | *State Fund (GoAP)* | *ULB Fund* | *15th FC Funds* | *Total Capex* | *ULB Share Opex* | *Project Cost (Rs. In Crores)* |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 33 | APGBC | Rejuvenation of Waterbodies Krishna River & Budameru Rivulet (Drain) in Vijayawada City | 2.00 | 0.00 | 0.00 | 6.00 | 8.00 | 0.80 | 8.80 |

కావున పైన పేర్కొనబడిన విధముగా అమృత్ 2.0 Tranche-2 లో నీటి సరఫరా, సీవరేజ్ & సెప్టేజ్ మేనేజ్మెంటు  మరియు రేజువెనేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ పనులకు అవసరమైన నిధులకు గాను 15వ ఆర్థిక సంఘు నిధులను నగర పాలక సంస్థ వాటా క్రింద సమకూర్చుటకు మరియు MA&UD

డిపార్ట్మెంటు G.O.Ms. No.68, Dated 19.05.2023 ప్రభుత్వము వారి ఆదేశాలకు అనుగుణముగా పనులు జరిపించుటకు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.CE-112173/2021)

22/93- విజయవాడ నగరము నందు వినోదము మరియు ఆహ్లాదకరమైన వాతావరణము అందించుటకు గాను నగర పాలక సంస్థ పరిధిలో గల **కె.ఎల్.రావు** పార్కు నందు వివిధ రకములైన **వాటర్ థీమ్ సంబంధించిన** వినోదాత్మక **పరికరములను** ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది. ఇందుకు గాను అవసరమైన ఆర్థిక పరమైన అంచనాలు చేయుటకు గాను లేఖ నెం.LoARc.CE-106950/2023, Dt.24-05-2023 ద్వారా **Offline Tender**ని ఆహ్వానించి అందు **M/s. Maven Consulting, Hyderabad** వారిని **Advisory Consultants** గా ఎంపిక చేయుట జరిగినది.

ఈ ప్రాజెక్ట్ యొక్క పరిధి **(Scope)** ఈ క్రింది విధముగాయున్నది.

1) **వాటర్ థీమ్** రైడ్స్ – **మొదటిపూల్ఏరియాలోనాలుగురకములమేజర్ స్లైడ్లను, రెండవ పూల్ ఏరియాలో స్ప్రే ఎలిమెంట్స్,** మూడొవ **పూల్ ఏరియాలో మైనర్ పూల్ ఏర్పాటు చేయుట జరుగును.**

2) **రైన్డాన్స్ఏరియా** – వాటర్ స్ప్రింక్లర్స్ **జెట్స్, మ్యూజిక్ సిస్టం మరియు ఎయిర్ కండీషనింగ్ ఏర్పాటు చేయుట జరుగును.**

3) **రిక్రియేషస్ & రేఫ్రెష్మెంట్స్**
- **వాటర్ బోటింగ్ అభివృద్ధి** చేసి పెడెలింగ్ **ఏర్పాటు చేయుటజరుగును**
- తినుబండరములు పెట్టు స్థలము **అభివృద్ధి చేయుట** మొదలైనవి.

**M/s. Maven Consulting, Hyderabad**వారు ప్రస్తుతము ఉన్న పరిస్థితులు, మార్కెట్ విలువలు, ఇటువంటి ప్రాజెక్ట్ యొక్క ఆధరణ, ఆదాయము మొదలైన విషయములను పరిగణలోకి తీసుకొని ఆర్థిక అంచనాలను తయారు చేయుట జరిగినది. వారు ఇచ్చిన మూల్యాంకముల ప్రకారము పైన పేర్కొన్న ప్రాజెక్టును **PPP** మార్గమున **RFP** ద్వారా చేపట్టుటకు గాను అవసరమగు పత్రాలను వారు తయారు చేయుట జరిగినది.

దీనికి గాను ప్రీమియం మొత్తము (**Annual Development Premium**) ను కనిష్టముగా రూ.**22,50,000/-** గా ఖరారు చేయుచు విజయవాడ నగర పాలక సంస్థ కు ఇచ్చు విధముగా Business Plan తయారు చేయడమైనది.

కావున, కె.ఎల్.రావు పార్కును నందు గల నగర పాలక సంస్థయొక్క స్థలములో (వేరు వేరు ప్రదేశాలలో) టెండర్ లో పాల్గొని సఫలమైన ఏజెన్సీవారు పైన తెలిపిన స్కోపు లోని కంపోనేట్సు ను ఏర్పాటు చేసి పది సంవత్సరములు పాటు ఏజెన్సీ వారికి అప్పగించుటకుప్రభుత్వము వారి అనుమతి నిమిత్తము ఫైలును పంపుటకు ది:**13.07.2023** న గౌరవనీయులైన మేయర్ గారి ముందస్తు ఆమోదముతో తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుట కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి. సి.ఇ-**106950/2023**)

23/94- విజయవాడ వ్యాపార కేంద్రంగా, మిలియన్‌కు పైగా జనాభా కలిగిన నగరంగా అభివృద్ధి చెందింది. దీనికి సంబంధించి, అనేక అభివృద్ధి చెందిన పట్టణ స్థానిక సంస్థల కంటే విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ముఖ్యమైన సమస్యలలో ఒకటిగా గుర్తించబడింది. విజయవాడ నగరంలో ప్రస్తుతం ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి JnNURM నిధులు & అమృత్ 1.0తో UGD పథకాన్ని అమలు చేసిన తర్వాత కూడా, నగరం యొక్క మొత్తం ప్రాంతం పూర్తిగా కవర్ కాలేదు. పాత పైప్ లైన్‌లలో కొన్ని బ్యాలెన్ గ్యాప్‌లు ఉన్నాయి మరియు భవిష్యత్తులో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల కోసం కొత్త పైప్ లైన్‌ల కోసం మరికొన్ని అదనపు ప్రతిపాదనలు చేయవలిసి ఉన్నది.

దీనికి సంబంధించి, అక్టోబర్-2021న భారత ప్రభుత్వం అటల్ మిషన్ ఆఫ్ రిజువెనేషన్ అండ్అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్2.0)ను ప్రారంభించింది, ఇది నగరాలను "వాటర్సెక్యూర్" గా మార్చే లక్ష్యంతో గృహాలకు ఫంక్షనల్ వాటర్ టాప్ కనెక్షన్‌లను అందించడం మరియు సార్వత్రిక గృహ కవరేజీని అందించడం. మురుగునీటి పారుదల మరియు నీటి వనరులు మరియు పచ్చని ప్రదేశాలు & పార్కుల పునరుజ్జీవనం ఇతర భాగాలతో సహా రూ.3151.48 కోట్లతో 239 ప్రాజెక్టులకు ప్రతిపాదనలు అపెక్స్ కమిటీ క్రింద మంజూరు చేయబడింది.

వి.ఎం.సి పరిమితుల్లో అధిక-ప్రాధాన్యత కలిగిన పట్టణ సేవలను మెరుగుపరచడంలో మరియు పట్టణ సేవలను అభివృద్ధి చేయడానికి మరియు నిర్వహించే సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడటం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్‌తోపాటు వి.ఎం.సి యొక్క ఆర్థిక, సాంకేతిక మరియు నిర్వహణ సామర్థ్యాలలో మెరుగుదలకు తోడ్పడుతుంది.

దీనికి సంబంధించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం MA&UD (UBS) విభాగం యొక్క G.O.Ms. No.12, Dt.20-01-2023 (అనుబంధం-2, S.No.22) ద్వారా విజయవాడ నగరంలోని అన్‌కవర్డ్ ప్రాంతాలలో హెచ్.ఎస్.సి లతో పాటు సీవర్ నెట్‌వర్క్‌ను అందించడం కోసం రూ.6550 లక్షల మొత్తాన్ని క్యాపెక్స్‌గా మరియు రూ.655.00 లక్షల మొత్తాన్ని ఒపెక్స్‌గా మంజూరు చేసింది, మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.7205.00 లక్షలకు మంజూరు చేసింది. ఈ విషయమును పిదప కౌన్సిల్ రిజల్యూషన్ నెం.551/2022-23, తేది:31.01.2023 ద్వారా కౌన్సిల్ ఆమోదం పొందింది.

విజయవాడ నగరంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 64 డివిజన్లు మరియు 3 సర్కిళ్ళుగా విభజించినందున, ఈ మూడు సర్కిళ్లలో భూగర్భ డ్రైనేజీ మరియు నీటి సరఫరాను సంబంధిత అధికారులు నిర్వహిస్తున్నారు. దాని ఆధారంగా, ప్రాజెక్ట్ సమర్థవంతంగా అమలు చేయడానికి మరియు పనిని వేగవంతం చేయడానికి మూడు పనులు (సర్కిల్ వారీగా) విభజించబడింది. సంబంధిత అధికారులతో చర్చించి ప్రస్తుతం అందుబాటులో ఉన్న నెట్‌వర్క్ మరియు భవిష్యత్ అవసరాల ఆధారంగా సర్కిల్ వారీగా అంచనాలు తయారు చేయబడ్డాయి మరియు M/s. SEGH కన్సల్టెంట్ ద్వారా సంబంధిత సర్కిళ్ళలకు సమర్పించబడ్డాయి. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ & సూపరింటెండింగ్ ఇంజనీర్ ద్వారా వాటిని ధృవీకరించారు మరియు దిగువ వివరించిన విధంగా సర్కిల్ వారీగా అంచనాలను సమర్పించారు:

| S. No. | Name of the work | Circle | CAPEX (15$^{th}$ FC & AMRUT 2.0) | OPEX (VMC) | TOTAL |
|---|---|---|---|---|---|
| 1 | Providing Sewer Network along with HSCs in uncovered areas of Circle-I in Vijayawada City under AMRUT 2.0 & 15th FC Grants | 1 | 1284.00 | 128.4 | 1412.4 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | Providing Sewer Network along with HSCs in uncovered areas of Circle-II in Vijayawada City under AMRUT 2.0 & 15th FC Grants | 2 | 2963.00 | 296.3 | 3259.3 |
| 3 | Providing Sewer Network along with HSCs in uncovered areas of Circle-III in Vijayawada Cityunder AMRUT 2.0 & 15th FC Grants | 3 | 2303.00 | 230.3 | 2533.3 |
| **TOTAL AMOUNT** (in LAKHS) | | | **6550.00** | **655.00** | **7205.00** |

పై అంచనాలు చీఫ్ ఇంజనీర్ గారి ద్వారా సాంకేతికంగా మంజూరు చేసి ఆమోదించారు. (Rc.CE.Ts.No.04/2023-24, తేది: 14.07.2023).

దీనికి సంబంధించి, విజయవాడ నగరంలోని అన్ కవర్డ్ ఏరియాల్లో HSC లతో పాటు సీవర్ నెట్‌వర్క్‌ను అందించడం కోసం తయారుచేసిన, పైన తెలిపిన టేబుల్లోని ప్రాజెక్ట్ వర్క్ అంచనాలను గౌరవనీయులైన మేయర్ గారి ముందస్తు ఆమోదముతో ది:17.07.2023న తీసుకున్న చర్యను రాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.CE-112173/2021)

24/95- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 29వ శానిటరీ డివిజను నందు APCOS వర్కరుగా పనిచేయుచున్న శ్రీ G.నాగరాజు, APCOS Id:105568280, ది.06-05-2023న ప్రమాదానికి గురి అయి Sentini Hospital నందు చికిత్స పొందుతూ ది.19-05-2023న మరణించినారు.

శ్రీమతి G.మహాలక్ష్మి, W/o.G.నాగరాజు తన భర్త ప్రమాదానికి గురై మరణించినందున, ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.5,00,000/-లు మరియు APCOS ద్వారా ఉద్యోగము కల్పించవలసినదిగా కోరినారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE) HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కరు విధుల యందు ప్రమాదానికి గురై మరణించిన యెడల రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు. కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) మరియు చనిపోయిన G.నాగరాజు స్థానములో వారి భార్య మహాలక్ష్మి నకు APCOS ద్వారా ఉద్యోగము కల్పించుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్15-113023/2023)

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

25/96- విజయవాడ వన్ టౌన్ తమ్మిన పోతురాజు రోడ్డును (K.T.రోడ్డు) రైజింగ్ చేసి ఎత్తుగా నిర్మించుట వలన తూర్పు భాగంలో ఉన్న వివిధ రోడ్లు పల్లంగా మారి వర్షాకాలం వర్షం నీరు నిల్వ ఉండు అవకాశం ఏర్పడు కారణంగా జలాశయంగా ఏర్పడి నివాస గృహాలు ముంపునకు గురి కాకుండా నివారించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా నగరపాలక సంస్థ అధికారులను కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/97- విజయవాడ నగరంలో గంజాయి మాదక ద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలను అక్రమంగా విక్రయ చర్యలు నిర్వహించుట వలన యువకులు మత్తు పదార్థాలు, గంజాయి సేవించి సమాజంలో అశాంతికి, అసాంఘిక కార్యక్రమాలకు కారణమవుచున్నారు.

**నగరంలో గంజాయి, మత్తు పదార్థ మాదక ద్రవ్యాల విక్రయాలు జరగకుండా నిర్దిష్టమైన చర్యలు చేపట్టు విధముగా సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా కృషి నిర్వహిస్తూనే నగరపాలక సంస్థ వివిధ ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు, యువకులలో చైతన్యం కల్పించుటకు తగు చర్యలు చేపట్టాలని** కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/98- విజయవాడ నగరంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు "జగనన్న నివాస కాలనీలు" పేరుతో శాశ్వత నివాస గృహాలు నిర్మించు ప్రక్రియ చేపట్టినది. జగనన్న నివాస కాలనీ లందు నివాస గృహాలు కేటాయించుటకు గుర్తించబడిన అర్హులైన నిరుపేదలందరికీ నివాస గృహాలు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి ఉచితంగా కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

28/99- విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి పెనుమత్స శిరీష, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

29/100- 31వ డివిజన్ లో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి వర్గముల ప్రజలు నివసిస్తూ ఉంటారు. ముత్యాలంపాడు ఏరియాలో గల కర్మల భవనము లోగడ ముత్యాలంపాడు వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో స్థానిక ప్రజల నుండి నామమాత్రము అద్దె వసూలు చేసి స్థానిక పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండెడిది. సదరు ముత్యాలంపాడు వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేషన్ వారు నిర్ణయించిన మొత్తము సంవత్సరమునకు రూ.1,20,000/- (అక్షరాలా ఒక లక్ష ఇరవై వేల రూపాయలు) చెల్లించుచూ మిగిలిన ఆదాయమును అసోసియేషన్ ఆధ్వర్యములో స్థానిక డివిజన్ ప్రజల ఉపయోగ కార్యక్రమములు మరియు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన యూనిఫామ్స్, పుస్తకముల పంపిణీ వంటి కార్యక్రమములు నిర్వహించుచూ స్థానిక ప్రజల మన్ననలను పొందియున్నారు.

కావున, ముత్యాలంపాడు వెల్ఫేర్ అసోసియేషన్ వారికి మరల సదరు కర్మల భవన నిర్వహణ బాధ్యతలను అప్పగించి వారు చేయు సేవా కార్యక్రమములు దృష్టిలో పెట్టుకుని VMC వారు అద్దెను నిర్ణయించవలసినదిగా కోరుచున్నాము. వారు VMC నిర్ణయించిన అద్దెను వసూలు చేసి కార్పొరేషన్ వారికి చెల్లించగలవారు. స్థానిక ప్రజల కోరిక మేరకు సదరు విషయములను పరిశీలించి సదరు ముత్యాలంపాడు వెల్ఫేర్ అసోసియేషన్ వారికి నిర్వహణ బాధ్యతలు అప్పగించగలరని డివిజన్ ప్రజల తరుపున నేను తమరిని అభ్యర్థిస్తున్నాను.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

30/101- నగరపాలక సంస్థకు రావలసిన బకాయిలు ఏదైనా సకాలంలో వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

31/102- 13వ డివిజన్ లోని ప్రధానమైన రోడ్లలో స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

32/103- 16, 17, 18 డివిజన్ ల గృహవాసుల మురుగునీరు భూపేష్ గుప్తా నగర్ అవుట్ ఫాల్ డ్రైన్ నుంచి పోలీస్ కాలనీ పంపింగ్ హౌస్ లోనికి వెళుతున్నాయి. మురుగునీటి ప్రవాహ వేగానికి గతంలో నిర్మించినటువంటి అవుట్ ఫాల్ గోడలు విరిగిపోయి డ్రైన్ లో పడిపోయినందున కొత్తగా రెండు వైపులా కాంక్రీట్ గోడలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

33/104- విజయవాడ నగరాభివృద్ధి విస్తరణలో భాగంగా ఎవరికైతే TDR Bonds ఇవ్వవలసిన వారు ఉన్నారో గుర్తించి, వారికి వెంటనే నష్ట పరిహారం క్రింద TDR Bonds ను ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

34/105- TIDCO గృహాలు కేటాయించిన లబ్దిదారులందరికీ వెంటనే ఇళ్ళను ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదన చేస్తున్నాను.

35/106- నగరంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించుటకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

36/107- 57వ డివిజన్ నందు స్థానిక ప్రజలు వివాహములు, ఫంక్షన్ లు చేసుకొనుటకు తగిన ప్రదేశము లేక రోడ్ల పైనే ఫంక్షన్ లు చేసుకొనుచున్నారు. కావున నిరుపయోగంగా ఉన్నటువంటి చేపల మార్కెట్ ప్రదేశమును కల్యాణమండపముగా మార్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

37/108- 52వ డివిజన్ లోని మల్లిఖార్జున పేట ఏరియా లో మొత్తం 3 వాటర్ ట్యాంక్ లు వున్నాయి. వాటి యొక్క పర్యవేక్షణ సరిగా వుండటం లేదు. గత సంవత్సర కాలం నుండి వాటిని శుభ్రపరిచినది లేదు. మరియు వాటర్ ట్యాంక్ యొక్క మెట్లు కూడా అక్కడక్కడా దెబ్బ తిని వున్నాయి. కావున వాటిని త్వరితగతిన బాగు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే విజయవాడ నగరంలోని వాటర్ ట్యాంక్ లపై కూడా దృష్టి పెట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

38/109- ఇటీవల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ బిల్లుల నందు ఇంధన సర్దుబాటు ఛార్జీల రూపంలో మరియు ట్రూ అప్ ఛార్జీల రూపంలో విధించి నిర్ణయించి వసూలు చేయుచున్న విద్యుత్ బిల్లుల వలన నగర ప్రజలపై అధికంగా ఆర్థిక భారాలు ఏర్పడుచున్నవి.

కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ బిల్లు లందు పెంచిన ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలు, సర్ ఛార్జీలు మొత్తం వెంటనే ఉపసంహరించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చర్యలు చేపట్టాలని కోరుచున్నాను.

39/110- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాలల అభివృద్ధి పనులు నాడు-నేడు కార్యక్రమాలు నిర్వహణలో అనేక పాఠశాలల యందు మరుగుదొడ్లు నిర్మాణం ప్రారంభించినారు. నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం వలన ఆయా పాఠశాలల యందు ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు, పలు ఇబ్బందులకు గురి అవుచున్నారు.

కావున VMC పాఠశాలల యందు నాడు-నేడు కార్యక్రమాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు అన్నియు వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

40/111- విజయవాడ నగరంలోని కృష్ణలంక ఏరియా నందు గల స్వర్గపురి లో ప్రజలకు చాలా ఇబ్బందులు కనబడుతున్నాయి. అవి: ఖననం చేసే ప్లాట్ ఫామ్స్ మొత్తం 21 వున్నాయి. వాటిలో 6 టికి పైన రేకుల షెడ్డు లేదు, స్నానాలు చేసే ప్రాంతాలలో నీరు సరిగా రావడం లేదు, బాత్ రూమ్స్ మరియు టాప్ లు పూర్తిగా పాడైపోయినాయి. వీటన్నిటితో పాటుగా బాడీని తీసుకొచ్చినపుడు దింపుడు కళ్ళం దగ్గర ఒక్కోసారి వర్షానికి మరియు ఎండకి వచ్చిన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. దానికి గాను అక్కడ ఒక రేకుల షెడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

41/112- 10వ డివిజన్ లోని అక్కినేని పూర్ణచంద్రరావు పార్కు మారుతీ కో-ఆపరేటివ్ కాలనీ లో ఉంది. దీనికి వెనుక పక్కన గల స్థలములో లీజు కిచ్చినారనియు, దీనిలో యోగా క్లాసులు నిర్వహించేవారుట. ప్రస్తుతము దీనిలో ప్రైవేటు వ్యక్తులు ఉపయోగించుచున్నారని, కాలనీ వారికి ఎలాంటి ప్రవేశము లేదని కాలనీ కమిటీ వారు complaint ఇచ్చియున్నారు. కావున కాలనీ వారికి ఉపయోగించుకోవటానికి వీలుగా తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

42/113- స్వచ్ఛ సర్వేక్షణ్ క్రింద డివిజన్ లలో కేటాయించిన శానిటరీ వర్కర్ లను యధావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

43/114- రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 150 కోట్ల రూపాయల G.O. లలో వర్కులు చేసిన కాంట్రాక్టర్ లకు పేమెంట్లు ఇవ్వకపోవటం వలన వారు ఇబ్బందులు పడుతున్నారు. VMC వారు Court కు వెళ్ళమనుచున్నారు. దీని వల్ల చిన్న చిన్న వర్కులు చేసిన కాంట్రాక్టర్ లను ఆదుకోవాలని VMC నుంచి అయినా ఆ పేమెంట్స్ ఇచ్చే విధంగా తీర్మానం చేయాలని కోరుచున్నాను.

44/115- 13వ డివిజన్ లో U.G.D డ్రయిన్ లు ప్రతిరోజు పొంగి పోర్లుతుండటం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున తోటవారి వీధి, కోనేరు వారి వీధి, NSM రోడ్డు, లక్ష్మీ హాస్పిటల్ రోడ్డు, కృష్ణనగర్ లలో పాత లైన్లు స్థానంలో కొత్త లైన్లు వేయవలసినదిగా కోరుచున్నాను. అప్పటివరకు ఉన్న డ్రయిన్ లలో సిల్ట్ తీసి తాత్కాలిక మరమ్మత్తులు చేయవలసిదిగా కోరుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

45/116- రామలింగేశ్వర నగర్ లో వంగవీటి మోహన రంగా పార్కు నుండి పడవల రేవు వరకు గల '72' చిన్న సందులకు (వీధులకు) గడప గడప కార్యక్రమంలో సదరు ప్రాంతములకు మంచినీటి సరఫరా నిమిత్తము పైప్ లైన్స్ వేయుట జరిగినది. మరియు 8 చిన్న వీధులకు ఇళ్ళకు నీటి సౌకర్యం కల్పించినాయి.

మిగిలిన '64' చిన్న వీధులకు కూడా '2' అంగుళాల పైపు లైన్స్ వేసి ప్రజలకు ఉచితంగా నీటి కనెక్షన్ (సౌకర్యం) కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నర్సకుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

46/117- 21వ డివిజన్ పరిధిలో ఉన్న APSRM హై స్కూల్ లో ఉన్న గ్రౌండ్ లో గోతులు మరియు వాటర్ ట్యాంక్ క్లీన్ చేసే సమయములో మరియు వర్షాకాలపు సమయములో నీళ్ళు నిలబడి మెయిన్ గేటు నుండి స్కూల్ ఆవరణ మొత్తం అస్తవ్యస్తంగా ఉండటం వల్ల స్కూల్ పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. కావున, ఆ గ్రౌండ్ ఎత్తు పెంచి అభివృద్ధి చేయవలసినదిగా కోరుచున్నాను.

47/118- 21వ డివిజన్ పరిధిలో శానిటరీ ఆఫీసు కానీ, R.P (Resource Person) లకు కానీ ఒక రూమ్ కూడా లేదు. చెట్ల క్రింద సామాన్లు పెట్టుకుంటున్నారు. లేడీ వర్కర్స్ చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున వారికి రెండు రూమ్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

48/119- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాల లందు వాచ్ మెన్ మరియు స్వీపర్లుగా ఫుల్ టైం కంటింజెంట్ ఎంప్లాయీస్ గా పని చేయుచున్న షుమారు 100 మందికి గత ఏప్రియల్, మే, జూన్ 3 నెలలుగా వేతనాలు చెల్లించబడకపోవడం వలన వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ప్రస్తుతం జులై నెల కూడా ముగింపు దశకు వచ్చినది. వేతనాలు చెల్లించకపోవడం వలన ఆర్థిక సమస్యల వలన వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.

కావున, నగరపాలక సంస్థ పాఠశాలల లోని వాచ్ మెన్, స్వీపర్లకు 4 నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

49/120- విజయవాడ నగరంలో ప్రజలు వర్షాకాలంలో వచ్చు సీజనల్ అంటు వ్యాధులు, విష జ్వరాలకు గురి కాకుండా నివారించుటకు అవసరమైన ముందస్తు తగు జాగ్రత్త చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

50/121- వర్షాకాలంలో పడుచున్న చిన్నపాటి వర్షాలకి నగరంలో లోతట్టు ప్రాంతాలు రోడ్లు పూర్తిగా జలమగుచున్నవి. దీని వలన ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురి అవుచున్నారు.

కావున నగరంలో ఉన్న లోతట్టు ప్రాంత రహదార్లు సమగ్ర సర్వే నిర్వహించి ఆయా రహదార్లు రైజింగ్ చేయుటకు అవసరమైన నిధులు కేటాయించి పనులు త్వరగా పూర్తి చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

51/122- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం నెం.10, తేది.27-04-2023 ప్రకారం 11 ప్రత్యేక కమిటీలను హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం లోని సెక్షన్-98 ననుసరించి ఏర్పాటు చేయుటకు ఆమోదించబడినది. కానీ కౌన్సిల్ తీర్మానం చేయబడి 3 నెలల కాలం ముగిసినప్పటికీ ఆ 11 ప్రత్యేక కమిటీలను వినియోగం లోనికి తీసుకురావడంలో పాలక పక్షం వైఫల్యం కారణంగా నగరంలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు కూడా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున 11 ప్రత్యేక కమిటీలను వెంటనే వినియోగంలోనికి తీసుకురావడానికి తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

52/123- విజయవాడ నగరపాలక సంస్థ గుణదల ప్రాంతంలో గతంలో చేపట్టిన ఫ్లై-ఓవరు బ్రిడ్జి నిర్మాణం నేటికీ పూర్తి చేయబడకపోవడం వలన ఆ ప్రాంతంలో రహదారి మార్గం ప్రజలు అందుబాటు లోనికి రావడం లేదు. కావున వెంటనే ఫ్లై-ఓవరు బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

53/124- విజయవాడ నగరపాలక సంస్థ అజిత్ సింగ్ నగర్ ప్రాంత షుమారు 12 డివిజన్ ప్రజలు ప్రతి నిత్యం ట్రాఫిక్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంసుచున్నారు. గతంలో నిర్మించిన ఫ్లై-ఓవరు బ్రిడ్జి మరియు రైల్వే అండర్ బ్రిడ్జి (R&B) వలన ట్రాఫిక్ సమస్య పరిష్కరించబడలేదు. మరియు ఆ ప్రాంతంలో జనాభా పెరిగి కాలనీలు సంఖ్య పెరగడం వలన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుచున్నవి.

కావున అజిత్ సింగ్ నగర్ ప్రాంత ప్రజలు ట్రాఫిక్ సమస్యలకు గురి కాకుండా మరొక ఫ్లై-ఓవరు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

54/125- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, ఇండోర్ స్టేడియం ల నందు శానిటేషన్ పనులు నిర్వహణ, కార్మికులను మరియు స్ట్రీట్ లైటింగ్ విభాగంలో పని చేయుచున్న ఎలక్ట్రీషియన్-కం-హెల్పర్లను సప్లయి చేయుచున్న హౌస్ కీపింగ్ ప్రైవేట్ కాంట్రాక్టు ఏజెన్సీల విధానమును రద్దుపరచి అక్కడ పని చేయుచున్న కాంట్రాక్టు కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన (APCOS) ఆప్కాస్ విధానం కార్మికులుగా నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

55/126- డివిజన్ లో గల కండ్రిక సర్కిల్ NSC బోస్ నగర్ ఎంట్రన్స్ లో మురుగు నీటి పంపింగ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కోనేరు చుట్టూతా ప్రొక్లైనర్ తో లేదా జె.సి.బి తో పూడిక తీసే నిమిత్తం ఖాళీలు వదిలేసి పూలమొక్కలు కానీ బ్యూటీ గ్రీన్ మొక్కలు నాటి అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని కాలనీ పెద్దలు మా దృష్టికి తీసుకురాగా ఈ అంశంపై సంబంధిత శాఖ వారు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచున్నాను.

56/127- డివిజన్ పరిధిలో గల బర్మా కాలనీ పార్కులో రెండు సం.ల క్రితం నగర పరిశుభ్రం పచ్చదనం – వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగినది. వాటికి నీటి సౌకర్యం లేక మరియు VMC వాటర్ ట్యాంక్ పార్కు లోనికి వెళ్ళే అవకాశం లేనందున ఒక సబ్ మెర్సిబుల్ బోరు

(పవర్ మోటార్) ఏర్పాటు చేసి ఎండిపోయిన మొక్కల స్థానంలో మళ్ళీ మొక్కలు నాటించాలని ప్రతిపాదన చేస్తున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

57/128- 17వ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ బాగా పొంగుతూండడం కారణంగా డ్రైనేజీ పైప్ లైన్స్ అన్ని కూడా దెబ్బతిన్నాయి. డివిజన్ లోని అన్ని రోడ్లలో కొత్త పైప్ లైన్ వేయుటకు ఆమోదించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

స్థానిక 17వ డివిజన్ లో మెయిన్ డ్రైన్ లు సిల్ట్ తీయించవలసినదిగా కోరుచున్నాను.

58/129- 17వ డివిజన్ లో గుడ్ మార్నింగ్ టీ స్టాల్ దగ్గర అండర్ పాస్ లేనందున ప్రజలు రోడ్డు దాటటానికి రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. ప్రతి నెల 10 మందికి ఆక్సిడెంట్స్ జరుగుచున్నవి. దీనివలన ప్రజలు హాస్పిటల్ పాలు అయ్యి చేతులు, కాళ్ళు మరియు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. గతంలో కూడా ఈ సమస్యను ప్రతిపాదించడం జరిగింది. కావున వీలైనంత త్వరగా సంబంధిత అధికారులతో మాట్లాడి అండర్ పాస్ నిర్మాణానికి పనులు ప్రారంభించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19 వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

59/130- 19వ డివిజన్ లోని లబ్బీపేట లో మౌలా సాహెబ్ రోడ్డు బాగా పాడైనందున ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున CC రోడ్డు నిర్మాణము కొరకు ప్రతిపాదించుచున్నాను.

60/131- 19వ డివిజన్ లోని మైనారిటీ లు ఎక్కువగా ఉన్నందున షాదీఖానా అవసరం వున్నది. అయితే శాదీఖానా కొరకు గవర్నమెంట్ ద్వారా స్థలము కేటాయించబడినది. కావున త్వరితగతిన నిధులు కేటాయించి షాదీఖానా నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

61/132- 19వ డివిజన్ లోని గొర్రెల అప్పన్న వీధి కృష్ణలంక మరియు బందరు రోడ్డుకు ముఖ్య రహదారి కావున నిత్యం రద్దీగా వుంటుంది. ఆ రోడ్డు మరియు అమెరికన్ హాస్పటల్ వంతెన వెడల్పు చాలా తక్కువగా ఉన్నందున ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుచున్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. కావున గొర్రెల అప్పన్న వీధి మరియు అమెరికన్ హాస్పటల్ వంతెన పరిశీలించి వెడల్పు పెంచవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ నెల్లిబం బాలస్వామి, 23 వ వార్డు మెంబర్ & టిడిపి ఫ్లోర్ లీడర్ :**

62/133- విజయవాడ నగరంలో మరియు 23వ డివిజన్ సూర్యారావు పేట లో కుక్కలు (పిచ్చి కుక్కలు) కరిచి ప్రజలను స్థానికులను బాగా ఇబ్బంది పెడుతున్నాయి. చాలా మంది పిల్లలను, పెద్దలను కరుస్తున్నాయి. కావున కుక్కలను పట్టుకు వెళ్లి వాటికి ఇన్ జక్షన్ చేసి దూర ప్రాంతాల్లో వదిలి వేయవలసిందిగా కోరుతున్నాను.

63/134- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పాత డ్రైనేజి కనెక్షన్లు (6 అంకెల అసెస్ మెంట్ నెంబర్లు ఉన్నవి) సుమారు 1.10 లక్షలు ఉన్నాయి. ఈ డ్రైనేజి పన్నులను నగరపాలక సంస్థ సర్కిల్ కార్యాలయాల్లోని క్యాష్ కౌంటర్లలో కట్టించుకుంటున్నారు. అక్కడ క్యూ లైన్లు పెద్దగా ఉండటంతో

చాలా మంది సకాలంలో పన్నులు చెల్లించటానికి ముందుకు రావటం లేదు. ఇప్పటికే నగరపాలక సంస్థ పరిధిలోని నీటి పన్ను, ఇంటి పన్ను CDMA పరిధి లోనికి తెచ్చారు. ఫలితంగా నగరవాసులు ఆన్ లైన్ల లో ఇళ్ళ వద్ద నుంచే ఆయా పన్నులను చెల్లిస్తున్నారు. డ్రైనేజి పన్నులు మాత్రము CDMA పరిధి లోనికి తీసుకు రాకపోవటం వలన నగర వాసులు త్వరితగతిన చెల్లించేందుకు ముందుకు రాక డ్రైనేజి పన్ను వసూళ్ళు ఆలస్యం అవుతుంది. దాన్ని కూడా మిగలిన పన్నుల వలె CDMA పరిధి లోనికి డ్రైనేజీ పన్ను తీసుకు వస్తే దానిని త్వరితగతిన చెల్లిస్తారు. తద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం పెరుగుతుంది. కావున డ్రైనేజి పన్నులను CDMA పరిధి లోనికి తీసుకురావలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

64/135- విజయవాడ నగ్గరంలో 'చెత్త పన్ను' ఎత్తివేయాలి. ప్రజలు అందరు ఈ పన్నును ఎత్తి వేయాలి అని కోరుకుంటున్నారు. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కావున ఈ చెత్త పన్నును ఎత్తివేయాలని కౌన్సిల్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే పంపించ వలసిందిగా కోరుతున్నాను.

**<u>శ్రీ అడపా శేషగిరి, 20 వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

65/136- 20 వ డివిజన్ ప్రాంతంలో శాతవాహన పార్కు nearby నల్లగేటు దగ్గర నుండి అమెరికన్ హాస్పటల్ వంతెన వరకు గల పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మించ వలసిందిగా కోరుచున్నాము. మా డివిజన్ లో స్త్రీలకు వాకింగ్ చేసుకొనుటకు అవకాశం లేదు కావున పార్కులో Walking Track ఏర్పాటు చేయవలసి నదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

66/137- 13వ డివిజన్ త్రివేణి కాలేజి ఎదురు రోడ్డు D.No.71-2-35, P.పద్మజ గారి ఇంటి వద్ద నుండి డోర్ నెం.7-1-1 M.కోటేశ్వర రావు గారి ఇల్లు మరియు ఉమ్మడి కృష్ణ కుమారి ఇంటి డోర్ నెం.70-1-1A మరియు K.వీరభద్ర రావు గారి ఇల్లు డోర్ నెం.70-1-21 వరకు గల రోడ్డునకు కీ.శే. శ్రీ చలపాటి సీతారామయ్య (పాములు) గారి వీధి అని నామకరణం చేయవలసినదిగా ప్రదిపాదించుచున్నాను.

67/138- స్థానికంగా వున్న మలేరియా ఆఫీసు వద్ద గల ఖాళీ స్థలంలో "శ్రీ కృష్ణుని విగ్రహం" నిర్మించుటకు స్థలం ఇవ్వవలసినదిగా మరియు స్థానికల కోరిక మేరకు నా సొంత నిధులతో నిర్మించుటకు నేను సమ్మతి తెలియజేయుచున్నాను. సదరు ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

68/139- నగరపాలక సంస్థలో సర్వేయర్ ప్రమోషన్ మీద వెళ్ళుట వలన షుమారు '2' నెలల నుండి ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుచున్నారు. వెంటనే సర్వేయర్ ను కేటాయించుటకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపవలసినదిగా ప్రదిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

69/140 రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరా దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేద లబ్దిదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు, పామాయిలు, చింతపండు వంటి నిత్యావసర సరుకులు ప్రతినెలా సప్లయి చేయునట్లు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

## ప్రత్యేక కమిటీల కొరకు వచ్చిన ప్రతిపాదనలు

### రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనములు:

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

70/141- Old Route No.5 లో Sriram Apartments నుండి Metropoliton hotel వరకు side drains సరిగ్గా లేక నీరు పారక దోమలు ఎక్కువగా ఉండి దుర్గంధము వస్తున్నది. కాబట్టి వెంటనే side drains ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.99, తేది: 22-10-2022 నందు కమిటీ పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది మరియుతీర్మానము నెం.147, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

71/142- 4వ డివిజన్ యందు 1. లయోలా గార్డెన్స్ 2. శ్రీనివాస్ నగర్, 3. భారతీ నగర్, 4. సి.టి.ఓ. కాలనీ మరియు జయప్రకాష్ నగర్ ల యందు (5వ డివిజన్) గతములోM.P. గారి ఫండ్స్ తో రీడింగ్ రూమ్ లు నిర్మించడం జరిగినది. కాని సదరు రీడింగ్ రూమ్ లనుప్రజా సౌకర్యార్ధం సచివాలయములుగా మార్పు చేయటం జరిగినది. ఆ విధముగా మార్పు చేయు సందర్భములో పై అంతస్తు నిర్మించి రీడింగ్ రూములకు అవకాశము కల్పించెదము అని నగరపాలక సంస్థ అధికారులు స్థానికులకు తెలియజేయడం జరిగినది. కానీ యింత వరకు ఎటువంటి చర్యలు తీసుకోవటం జరుగలేదు. కావున, వెంటనే పై అంతస్తుపైరీడింగ్ రూములు నిర్మించుటకు చర్యలు తీసుకొనుటకు తీర్మానము చేయవలసినదిగాకోరుచున్నాను.
(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.127, తేది: 22-10-2022 నందు కమిటీపరిశీలనార్ధము వాయిదా వేయడమైనది మరియుతీర్మానము నెం.155, తేది: 18-01-2023 నందు వాయిదా వేయడమైనది).

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారిప్రతిపాదన:**

72/143- N.G.Os.-A కాలనీలో సుమారు 40 కుటుంబాలు నివాసము ఉంటున్నారు. వీరికి మౌలిక వసతుల్లో భాగంగా సి.సి. రోడ్డు లేదా తారు రోడ్డు వేయించవలసినదిగాప్రతిపాదించుచున్నాను.
(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.163, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డుమెంబరు మరియు సి.పి.యం. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:-**

73/144- విజయవాడ వన్ టౌన్ శ్రీనివాస మహల్ జంక్షన్ నుండి చిట్టినగర్ జంక్షన్ వరకు కె.టి. రోడ్డు (తమ్మిన పోతరాజు రోడ్డు) రైజింగ్ చేసి నిర్మించుట వలన చిన్నపాటి వర్షానికి 50వ డివిజన్ లోని నన్నె సాహెబ్ వీధి, గున్నాబత్తుని అచ్చయ్య వీధి, ముదిలి అప్పల స్వామి వీధి, బంకా కామరాజు వీధి, పరశురామయ్య వీధులలో, రోడ్లు మరియు డ్రైన్ లువర్షం నీరుపొంగి ప్రవహిస్తూ జలాశయంగా మారుతున్నవి. దీని వలన ప్రజలు తీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, పై తెలిపిన రోడ్లు అన్నియు రైజింగ్చేసి, రోడ్లు, డ్రైన్లు పూర్తిగా నిర్మించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.166, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

74/145- వర్షా కాలంలో వర్షం నీరు అధికంగా ప్రవహించడానికి డ్రైన్లు అవసరానికి సరిపడు విధంగా లేకపోవడం వలన 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు మెయిన్ రోడ్డు, జాడా పాపయ్య వీధి రోడ్డు, సాయిబాబా గుడి వెనుక వైపు వీధి రోడ్డులలో వర్షపు నీరు నిల్వ వుండి జలాశయాలుగా ఏర్పడి స్థానిక ప్రజలు తీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు మెయిన్ రోడ్డు, జాడా పాపయ్య వీధి రోడ్డు, సాయిబాబా గుడి వెనుక వైపు రోడ్లు మరియుడ్రైన్లు రైజింగ్ చేసి నిర్మించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.167, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డుమెంబరుగారి ప్రతిపాదన:-**

75/146- 7వ డివిజన్ లోని మొఘుల్ రాజపురం చంద్ర నాగేశ్వరరావు నగర్ లో పుట్ట దగ్గర నుండి చివరి ఇంటి వరకు రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మించవలసినదిగాప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.170, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

76/147- 16వ డివిజన్ లోని పాత ఆంజనేయ స్వామి వారి గుడి రోడ్డు చివర వున్న సులభా కాంప్లెక్స్ వెనుక వున్న ఖాళీ స్థలము నందు 76 మరియు 77 సచివాలయముల కొరకు బిల్డింగ్ నిర్మాణము చేయవలసినదిగాప్రతిపాదించడమైనది.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.171, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారిప్రతిపాదన:**

77/148- 43వ డివిజన్ పరిధిలో గల Bye-Pass Road, Church Centre నుండి BSNL ఎదురు వరకు డ్రైన్ సౌకర్యము లేకపోవుట వలన హాస్టల్స్ మరియు రెస్టారెంట్ వారు వాడుకొనుమురికి నీరు రోడ్డు మీద మరియు రోడ్డు ప్రక్కన ఎక్కువగా వుంటుంది. అందుచేత Bye-Pass Road&Drain సౌకర్యము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.173, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీ కొంగితల లక్ష్మీపతి, 29వ వార్డు మెంబరు గారిప్రతిపాదన:**

78/149- 29వ డివిజన్ నందు రైల్వే సొసైటీ కాలనీ 1వ లైన్లో వి.యం.సి. షాపింగ్ కాంప్లెక్స్ శిధిలావస్థలో వున్నది. దానిని తీసి ఆ ప్రదేశములో షాపింగ్ కాంప్లెక్స్ మరియు రెండు సచివాలయములు నిర్మించు రీతిగా గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు నిర్మించి స్థానిక ప్రజలకు యిబ్బందులు కలుగకుండా సౌకర్యముగా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.174, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

79/150- 26వ డివిజన్ వీరయ్య వీధి సైడ్ డ్రైన్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున, సైడ్డైన్ నిర్మించవలసినదిగాప్రతిపాదించుచున్నాను.

(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.176, తేది: 18-01-2023 నందువాయిదా వేయడమైనది).

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డుమెంబరుగారి ప్రతిపాదన:-**

80/151- 7వ డివిజన్ లోని గల సున్నపు బట్టీలు సెంటర్ లో దాసరి రమణ నగర్ మరియు ఇందిర నగర్ లో వున్న మెయిన్ రోడ్డు మరియు అడ్డ రోడ్లు కొత్తగా సిమెంట్ రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

81/152- 22వ డివిజన్ లోని దోబిఖానా ఎదురు గోడ మరియు గేట్లు పూర్తిగా శిధిలావస్థలో వున్నాయి. నూతనంగా గోడ మరియు గేట్ ఏర్పాటు చేయగలరు. మరియు దోబిఖానా లోని స్వర్గపురికి ప్రక్కన వున్న రజక వృత్తిదారులు వుండే షెడ్డునకు మరమ్మత్తులతో కొత్తగా రేకులు, ఫ్లోరింగ్ మరియు బాత్ రూమ్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

82/153- 22వ డివిజన్ లోని 1) బై రెడ్డి వారి వీధి, 2) అప్పల నరసమ్మ వీధిల నందు డ్రైనేజి పనుల తదనంతరం నూతనంగా రోడ్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ వల్లూరి యస్.డి.యస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

83/154- 33వ డివిజన్ లోని ముదిగొండ వారి వీధి లో యు.జి.డి. లైన్ AKTP School Ground లో నుంచి గిరివీధిలోకి వచ్చుచున్నది. AKTP School నందు నూతన నిర్మాణములు నాడు-నేడు లో నిర్మించటం జరుగుచున్నది. దీని వలన యు.జి.డి. సమస్య ఉత్పన్నమవుతున్నది. కావున, కొత్త యు.జి.డి. లైను ముదిగొండ వారి వీధి నుండి మంగళంపల్లి బాల మురళీకృష్ణ వీధి అనగా లైబ్రరీ వీధిలో నుంచి పార్కు దగ్గర నిర్మిస్తున్న D.P. Station కి కలుపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డుమెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:-**

84/155- 23వ డివిజన్ లోని చలసాని వెంకట కృష్ణయ్య వీధి, జడగం వారి వీధి, పల్లెం పెద్దేశ్వర రావు హాస్పిటల్ నుండి చలసాని అజయ్ కుమార్ గారి ఆఫీస్ వరకు డ్రైనేజి 2వ లైన్ వేయవలయును.

గోరా వారి వీధి, డోర్నకల్ రోడ్డు నుండి పేమూరి వారి వీధి జంక్షన్ వరకు యు.జి.డి. 2వ లైన్ వేయాలి. వర్షా కాలం మరియు నిరంతరం డ్రైనేజి సమస్య తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. కావున, రోడ్డులో2వ లైన్ వేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

85/156- 17వ డివిజన్ రాణిగారితోటలోని సిద్దం కృష్ణారెడ్డి కమ్యూనిటీ హాల్ నకుమరమ్మత్తులు జరుగుచున్నవి. ప్రక్కన వున్న ఖాళీ స్థలంలో భోజనాలు పెట్టుకోవడానికి షెడ్ మరియు ప్రహరీ గోడను నిర్మించవలసినదిగా ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

86/157- 17వ డివిజన్ లోని గుడ్ మార్నింగ్ టీ స్టాల్ దగ్గర వున్న down రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందువలన అక్కడ అప్రోచ్ రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు మరియు సి.పి.యం. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:-**

87/158- విజయవాడ నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న బందరుకాలువ, ఏలూరు కాలువ, రైవస్ కాలువలపై నగరంలో అవసరమైన ప్రాంతాలలో రాకపోకల కొరకు నిర్మించిన వంతెనలు మరియు వంతెనలపై రైలింగ్స్ కొన్ని శిధిలావస్థకు చేరినవి. దీనివలన ప్రయాణీకులు ప్రమాదాలకు గురియగు అవకాశములు ఎక్కువగా వున్నవి.

కావున, పై తెల్పిన నగరంలోని 3 ప్రధాన కాలువలపై వున్న వంతెనలు మరియు వంతెనలకిరు వైపులా వున్న రైలింగ్స్లకు కూడా వెంటనే తగిన రిపేర్లు చేపట్టవలసినదిగాకోరుతూ ప్రతిపాదించడమైనది.

88/159- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో డ్రైనేజి వ్యవస్థ మెరుగుదల నిమిత్తము కేంద్ర ప్రభుత్వము స్టార్మ్ వాటర్ డ్రైయిన్స్ పథకం కొరకు రూ.460 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడమైనది. స్టార్మ్ వాటర్ డ్రైయిన్స్ నిర్మాణ పథకం ప్రారంభించి అ పథకం ప్రణాళిక నందు పేర్కొన్న 40% డ్రైయిన్లు మాత్రమే నిర్మించడం జరిగినది. మిగిలిన 60% డ్రైయిన్స్ నిర్మాణం పూర్తి చేయకపోవడంవలన ప్రతి డివిజన్ లో ఆ పథకం ప్రణాళికలో పేర్కొన్న ప్రధాన అవుట్ ఫాల్ డ్రైయిన్లు మరియు సైడ్ డ్రైయిన్స్ పనులు ఆగిపోయి వర్షా కాలంనందుడ్రైయినేజి సమస్యలు ఎక్కువగా ఏర్పడుచున్నవి.

కావున, స్టార్మ్ వాటర్ డ్రైయిన్స్ నిర్మాణ పథకంలో ప్రణాళికలో పేర్కొని నిర్మాణం ఆగిపోయిన డ్రైయిన్లు వెంటనే నిర్మాణం పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

89/160- విజయవాడ నగరంలో ప్రధానమైన మహాత్మాగాంధీ రోడ్డు (బందరు రోడ్డు) నందు వ్యాపార, విద్యా సంస్థలు ఎక్కువగా ఉండుట వలన ప్రతి రోడ్డు ట్రాఫిక్ సమస్యలతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎడుర్కొనుచున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం నిమిత్తము ప్రధానమైన మహాత్మాగాంధీ రోడ్డు, కార్ల్ మార్క్స్ (ఏలూరురోడ్డు) రోడ్డులకు సమాంతరంగా వున్న రోడ్లు అభివృద్ధిపరచుచూ అవసరమైన ప్రధాన కాలువలపై బ్రిడ్జి లు నిర్మించవలసి వున్నవి.

మహాత్మాగాంధీ రోడ్డు (బందరు రోడ్డు) పశువుల హాస్పిటల్, లబ్బీపేట జంక్షన్ నుండి బెంజ్ సర్కిల్ జంక్షన్ వరకు వున్న ప్రాంతాలలో తరచు ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం నిమిత్తము లబ్బీపేట డాక్టర్: వై.వి. రావు హాస్పిటల్ ఎదుట వున్న రోడ్డు నుండి కృష్ణలంక N.H.-16 హైవే రోడ్డు వైపునకు కలుపుతూ బందరు కాలువపై నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

90/161- విజయవాడ నగరములోని 10 నుండి 12 డివిజన్ల ప్రజలకు ముఖ్య ప్రాంతముగా అజిత్ సింగ్ నగర్ – పాయకాపురం ప్రాంతము అభివృద్ధి చెందుతున్నది. నగరప్రజల సంఖ్య విపరీతముగా పెరిగి తరచూ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఫ్లై ఓవర్ బ్రిడ్జి (అజిత్ సింగ్ నగర్ బ్రిడ్జి) పై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుచున్నవి. అక్కడ నిర్మించిన ఆర్.యు.బి. (రైల్వే అండర్ బ్రిడ్జి) వర్షా కాలములో వర్షం నీరు నిల్వ వుండి ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యమునకు గురియగుచున్నారు.

కావున, విస్తరించుచున్న విజయవాడ నగర అవసరరీత్యా అజిత్ సింగ్ నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జికి సమాంతరంగా మరొక ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణము చేయుటకు అవసరమైన నిర్దిష్ట చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

91/162- 9వ డివిజన్ లోని మైత్రేయి రోడ్డు మరియు బ్రహ్మం గారి కుండీలు రోడ్డు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైన్ మరియు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డుమెంబరుగారి ప్రతిపాదన:**

92/163- న్యూ ఆర్.టి.సి. కాలనీ లోని పోలవరపు వారి వీధిలో వి.యం.సి. ఖాళీ స్థలము వున్నది. దానిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా 56, 57 సచివాలయాలనుఅక్కడే ఏర్పాటుచేసే విధంగా భవనాన్ని నిర్మించవలసినదిగాప్రతిపాదించడమైనది.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డుమెంబరుగారి ప్రతిపాదనలు:**

93/164- 32వ డివిజన్ లో 14th & 15th Finance Commission మరియుకార్పోరేషన్ నిధుల నుంచి లోటస్ ల్యాండ్ మార్క్ Sector-1 to 4 వరకు రోడ్లు, సైడ్ కాలువలు కొత్తవి నిర్మించడం జరిగినది. Sector-5 లో రోడ్ల ను కూడా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. కేవలం మూడు రోడ్లు మాత్రమే కలవు. కార్పోరేటర్లకు కేటాయించిన నిధుల నుంచి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

94/165- 32వ డివిజన్ లో సైడ్ కాలువలు దెబ్బతినడం, సరిగా పనిచేయకపోవడం వలన ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి దోమల వృద్ధికి, దుర్వాసనకుఆవాసాలుగా మారినవి. కాలువలు లేనిచోట కొత్త కాలువలు నిర్మించి, పాడైపోయిన వాటిని మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

95/166- 23వ డివిజన్ లోని "చెరుకు పల్లి వారి వీధి (గవర్నర్ పేట)" బాగా పాడైపోయి, గుంటలు పడి స్థానిక ప్రజలు, వాహనదారులు చాలా తీవ్ర అసౌకర్యానికి గురిఅవుతున్నారు. వర్షా కాలములో రోడ్డు

పల్లంగా ఉండుటవలన వర్షపు నీరు, డ్రైనేజి వాటర్ నిలచిపోయి, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. కావున, సి.సి. రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను. (ఏలూరు రోడ్డు నుండి ప్రకాశం రోడ్డు వరకు సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను).

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డుమెంబరు మరియు సి.పి.యం. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:-</u>**

96/167- విజయవాడ నగరములోని అనేక డివిజన్ల యందు నిర్మించబడిన కమ్యూనిటీ హాలు భవనాలు వార్డు సచివాలయ కార్యాలయాలుగా ఏర్పాటు చేయబడినవి. దీనివలన స్థానిక ప్రజలు చిన్న చిన్న ఫంక్షన్ కార్యక్రమాలు నిర్వహించుటకు అవకాశం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, నగరములోని పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడు విధంగా ప్రతి డివిజన్ నందు ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డుమెంబరుగారి ప్రతిపాదన:</u>**

97/168- 30వ డివిజన్ లో మధ్య కట్ట ప్రాంతం జయ దుర్గా నగర్ ప్రాంతములో ఖాళీగా వున్న స్థలం నందు ప్రజలకు అందుబాటులో రీడింగ్ రూమ్ మరియు డ్వాక్వా గ్రూప్ వారికి సమావేశములకు అనువుగా నూతనంగా ఒక భవనమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ రెడ్డి, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-</u>**

98/169- 58వ డివిజన్ లోని వెంకయ్య స్వామి గుడి ప్రక్కన చిన్న రోడ్డు మరియు విజయ గ్రాఫిక్స్ వెనుక వున్న రెండు రోడ్లను సి.సి. రోడ్లుగా నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

99/170- 3వ డివిజన్ కి చెందిన గణేష్ నగర్ కాలనీ రోడ్లు సరిగ్గా లేకపోవడంతో స్థానికులు చాలా ఇబ్బందిపడుతున్నారు. కావున, 8, 8A, 11 గల రోడ్లను వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

100/171- కుమ్మరి బజార్ మెయిన్ రోడ్డును సైడ్ డ్రైన్స్ సౌకర్యముతో పునఃనిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

101/172- కార్మిక నగర్-II అనూ టెక్నో స్కూల్ రోడ్డులోని చివరి సందు పల్లంగా ఉండుట వలన కొండ మీద నుండి వచ్చే నీటితో తరచూ మునిగిపోతూ వున్నది. కనుక రోడ్డును సైడ్ డ్రైన్ సౌకర్యముతో ఎత్తు పెంచిపునః నిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

102/173- జమీందారు వీధిలోని రాజారావు వీధిలోని యు.జి.డి. వ్యవస్థ పూర్తిగా పాడైపోయి ఇళ్ళల్లోకి మురికి నీరు వచ్చుచున్నది. కనుక ఈ వీధిలోని యు.జి.డి. వ్యవస్థ పునః నిర్మించి, రోడ్డు, సైడ్డ్రైన్ల మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

103/174- బెత్లెహం నగర్ లెనిన్ గ్రాడ్-I కొండ మీది గల ఇళ్ళకు సైడ్ డ్రెన్ సౌకర్యముతో రోడ్డును నిర్మించవలెననిప్రతిపాదించుచున్నాను.

104/175- పడవల రేవు అజయ్ ట్యూషన్ పాయింట్ వెనుక వున్న యిళ్ళకు రోడ్డును సైడ్ డ్రెన్ సౌకర్యముతో నిర్మించవలెననిప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

105/176- 6వ డివిజన్ లో బాల భాస్కర్ నగర్ మరియు మేయర్ స్ట్రీట్ ప్రక్కన సందు కరెంటు ఆఫీస్ ఎదురుగా వున్నా సందులో అండర్ గ్రౌండ్ పైప్ లైన్స్ వేయటం జరిగింది. వాటిని కాంక్రీట్ తో పూడ్చటం జరుగలేదు. వెంటనే వాటిని కాంక్రీట్ తోపూడ్చవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

106/177- అరుల్ నగర్ ప్రాంతములో క్రొత్తగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం పై భాగమున మరొక ఫ్లోర్ వేసి కమ్యూనిటీ హాల్ అభివృద్ధిపరచవలయును.

107/178- 5వ డివిజన్ ప్రాంతములో సొంత భవనం కలిగిన 17వ సచివాలయం జయప్రకాష్ కమ్యూనిటీ హాల్ భవనం, 18వ సచివాలయం సున్నపు బట్టీల సెంటర్ కమ్యూనిటీ భవనం, 22వ సచివాలయం గంగిరెద్దుల దిబ్బ వద్ద గల కమ్యూనిటీ భవనం మరియు క్రీస్తురాజపురం లో గల పి.హెచ్.సి. భవనం పై భాగంలో మరొక అంతస్తు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డుమెంబరు గారిప్రతిపాదన:-**

108/179- 17వ డివిజన్ లోని తారకరామ నగర్ నందు రోడ్లు శిధిలావస్థలో ఉన్నందున రాకపోకలకు ఇబ్బందిగాఉండుట వలన, ప్రజల సౌకర్యార్ధం కొత్త రోడ్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

109/180- 7వ డివిజన్ నందలి మొగల్ రాజపురంలోని చంద్ర రాజేశ్వర నగర్ లో కొంత వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు సి.సి. రోడ్డు నిర్మించినారు. అక్కడ నుండి పుట్ట వరకు క్రొత్తగా సిమెంట్ రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

110/181- 23వ డివిజన్ లోని "దాసరి వారి వీధి" – బి.టి. రోడ్డు బాగా గుంటలతో పాడైపోయినది. వర్షా కాలము కావున గుంటలలో నీళ్ళు నిలచిపోయి వాహనదారులు, పాదచారులు, స్థానికులు తీవ్ర అసౌకర్యముతో ఇబ్బంది పడుచున్నారు. ఈ రోడ్డు దాసరి వారి వీధి, నరసింహారావు నాయుడు వీధి నుండి కాళేశ్వరరావు రోడ్డు వరకు బి.టి. రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాము.

111/182- 23వ డివిజన్ లోని "చెరుకుపల్లి వారి వీధి" బాగా గుంటలతో పాడైపోయినది. వర్షా కాలము బాగా మురుగు నీరు గుంటలలో చేరి స్థానికులు, వాహనదారులు తీవ్ర యిబ్బందులుపడుతున్నారు.

కావున,ఆసి.సి. రోడ్డుకు కొత్త రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను. ఈ రోడ్డు ఏలూరు రోడ్డు నుండి ప్రకాశం రోడ్డు వరకు సి.సి. రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

112/183- 8వ డివిజన్ లో ముసునూరు నారాయణరావు రోడ్డు మరియు U & T Kitchen Hotel Road, Trust Hospital Road, Gayatri Nagar లో కల్వర్టు లు హైట్ పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

113/184- సంగీత, సాకల్య అపార్టుమెంటు (గాయత్రీ నగర్, సర్వీసు రోడ్డు) కి కల్వర్టు హైట్ పెంచి సరిగ్గా కల్వర్టు వేయవలెను. కల్వర్టు సరిగా లేనందున, వెహికల్స్ కాల్వలలోపడి ప్రజలు యిబ్బందిపడుతున్నారు. కావున, వెంటనే కల్వర్టు ఏర్పాటు చేయవలసినదిగాప్రతిపాదించుచున్నాను.

114/185- A Plus Convention Hall back side road, Shyam Nagar 1st Line కి సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (సిటీ కేబుల్ శ్రీనివాస్ గారి ఇంటి రోడ్డు).

115/186- Old 5 Route, Opp. Stella College Road కి రోడ్డు సరిగ్గా లేనందున, బి.టి. రోడ్డు వేయవలసినదిగాప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:**

116/187- శ్రీలంక కొండ మీద గల క్రాస్ రోడ్లకు గల మెట్ల మార్గములో సైడ్ డ్రైన్ సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

117/188- మసీదు వీధిలో స్ట్రెయిట్ రోడ్ ని 50 మీ. వరకు ఎక్స్టెన్షన్ చేసి, సైడ్ డ్రైన్, యు.జి.డి. సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

118/189- బి.హెచ్. నగర్ అంగన్ వాడీ కేంద్రం ఎదురు గా గల లెనిన్ గ్రాడ్ నందు రోడ్లు, మెట్లు, సైడ్ డ్రైన్స్ శిధిలమై పోయినాయి. కావున, వాటిని పునరుద్దరించి, క్రాస్ రోడ్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

119/190- మాచవరం యారంవారి వీధి లో యు.జి.డి. నిర్మాణం పూర్తి అయినది. రైలింగ్ సౌకర్యం తో ఒక క్రాస్ రోడ్డు మరియు మెట్ల నిర్మాణం పునరుద్దరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నర్సకుమారి, 21వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

120/191- 21వ డివిజన్ పరిధిలోని రామాలయం వీధి ట్రాఫిక్ ఎక్కువ ఉంటుంది. అలాగే రోడ్డు మొత్తం చాలా అస్తవ్యస్తంగా గోతులు పడి ఉన్నవి. వర్షాకాలం దృష్ట్యా ఆ రోడ్డు చాలా అవసరం. దయ ఉంచి రోడ్డు వేయించావలసినదిగా కోరుతున్నాము.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

121/192- 7వ డివిజన్ మొగల్రాజపురం లోని చంద్ర రాజేశ్వర రావు నగర్ లో కొత్తగా రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

122/193- రాజీవ్ నగర్ ఉడా కాలనీ లోని EWS కాలనీ లో 1వ రోడ్డు, 2వ రోడ్డు మరియు 3వ రోడ్లు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:**

123/194- 4వ డివిజన్ శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీ లోని లైబ్రరీ బిల్డింగ్ ను VMC వారి కోరిక మేరకు సచివాలయం కొరకు కాలనీ వారు అంగీకరించి ఇచ్చినారు. సదరు బిల్డింగ్ పైన అంతస్తు నిర్మించి లైబ్రరీ హాలు ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పియున్నారు. కావున సదరు బిల్డింగ్ పైన 2వ అంతస్తును నిర్మించి స్థానికుల అవసరార్థం ఇవ్వగలందులకు ప్రతిపాదించుచూ ఆమోదించగలందులకు కోరుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:**

124/195- మసీదు వీధిలోని రెండవ రోడ్డు పూర్తిగా ద్వంసమైనది. కనుక ఈ రోడ్డును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

125/196- మసీదు వీధిలోని 1, 2 కొండమీద రోడ్లను UGD, సైడ్ డ్రైన్ రోడ్లను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:**

126/197- VMC 16వ డివిజన్ లోని R.S.No.39 లోని పోలీస్ కాలనీ నందు ఉన్న స్థలంలో పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సదుపాయం కొరకు డాక్టర్ YSR అర్బన్ హెల్త్ సెంటర్ నెలకొల్పడానికి బిల్డింగ్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పుప్పాల నర్సకుమారి, 21వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

127/198- 21వ డివిజన్ పరిధిలో వల్లూరి వారి వీధిలో మణి హోటల్ సెంటర్ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైన్స్ వేసి రోడ్డు ప్యాచ్ వరకు చేసినారు. అయిన ఆ రోడ్లు గుంటలు పడినవి. ఆ రెండు రోడ్లలో ఎక్కువ ట్రాఫిక్ ఉంటుంది. వర్షాకాలం దృష్ట్యా ఆ రోడ్లకు C.C రోడ్లు వేయించవలసినదిగా కోరటమైనది.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

128/199- 3వ డివిజన్ కి చెందిన నాగార్జున నగర్ రోడ్డు నెం.1, 2 గల రోడ్లు సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలో నీళ్ళు చేరిపోవటంతో స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున పై గల రోడ్ నెంబర్లకు రోడ్లు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:**

129/200- స్థానికంగా వున్న '96' సచివాలయం రోడ్డు పాడైపోయి వర్షాకాలంలో నీరు నిల్వ వుంటుంది. సదరు వీధిని పరిశీలించి C.C రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

130/201- 25వ డివిజన్ లో అంబటి వారి వీధి అపరిశుభ్రంగా ఉంటూ, వర్షాలు పాడినప్పుడు నీరు నిల్వ ఉంటుంది. కావున సదరు వీధిని మెరక చేసి C.C రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**క్రీడలు మరియు ట్రాఫిక్:**

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

131/202- 22వ డివిజన్ లోని నగరపాలక సంస్థ కు చెందిన జిమ్ నందు జిమ్ పరికరాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ బాలి గోవిందు, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

132/203- కృష్ణ మరియు మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్, విజయవాడ వారు 36వ డివిజన్ లో రోడ్డు మార్జిన్ లో ఉన్నటువంటి కీ.శే. మంగళంపల్లి బాల మురళీ కృష్ణ గారి విగ్రహం వద్ద వున్న ఖాళీ స్థలంలో "కృష్ణ" గారి కాంస్య విగ్రహం నెలకొల్పుటకు అవకాశం కల్పించవలసినదిగా కోరియున్నారు.

సదరు ప్రాంతమును పరిశీలించి అనుమతి ఇచ్చినచో వారి యొక్క సొంత నిధులతో నిర్మించుకొనుటకు ఉత్సాహంగా వున్నారు. కావున అనుమతి యివ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (యిందుతో పాటు కృష్ణ మరియు మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్, విజయవాడ వారి లేఖను జతపరచుచున్నాను).

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబర్ గారిప్రతిపాదన:**

133/204- 45వ డివిజన్ లోని జోజి నగర్ అని పిలుచుచున్న ప్రాంతములోడోర్ నెం.16-13-92/11 to 76-13-13/A మరియు డోర్ నెం.3-1-291/4 to 76-16-49 గల వీధికి, అందరికీ పరచయస్తుడు "హాజీ దుర్వేసుల హుస్సేన్" గారి పేరు పెట్టవలసినదిగా స్థానికులు కోరుచున్నారు.

కావున, సదరు వీధికి "హాజీ దుర్వేసుల హుస్సేన్" పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

134/205- 24వ డివిజన్ లోని విశాలాంధ్ర రోడ్డు, చంద్ర రాజేశ్వరరావు జంక్షన్ దగ్గర నుండి మెట్రో వరకు (Small bit) గడ్డం సుబ్బా రావు వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను. ఎందుకనగా స్థానిక ప్రజలకు ప్రజా సేవ చేసినందున ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టినందున, గడ్డం సుబ్బారావు వీధి గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

135/206- విజయవాడ సిటీ, పెజ్జోనిపేట, 35వ డివిజన్ (ఎస్.సి.) దామోదరం సంజీవయ్యగారి విగ్రహం వద్ద ఖాళీగా వున్న స్థలంలో(సదరు స్థలములో ఎటువంటి రద్దీ గానీ, ట్రాఫిక్ గానీ లేదు) డా. బి.ఆర్.

అంబేద్కర్ గారి విగ్రహం పెట్టుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరడమైనది. ఈ స్థలం రోడ్డు మార్జిన్ లోకూడా లేదు. రోడ్డు మీదకు కూడా ఎటువంటి ఇబ్బంది లేని స్థలం. అందులకుగాను అనుమతి కొరకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

136/207- 3వ డివిజన్ హరిజనవాడ 12వ సచివాలయం తూర్పు రోడ్డుకు గతంలో అనగా 35 సంవత్సరముల క్రితమే "సత్తెనపల్లివారి వీధి" గా పేరును అప్పటి కార్పొరేటర్ గారు పెట్టినారని, సదరు వీధికి అదే పేరును అనగా"సత్తెనపల్లివారి వీధి" అని కంటిన్యూ చేస్తూ, వీధి పేరుతో బోర్డు ను ఏర్పాటు చేయాలని, సదరు వీధిలోని వారందరూ వ్రాత పూర్వకంగా తెలియజేసినందున, సదరు వీధికి "సత్తెనపల్లివారి వీధి" గా గుర్తించి బోర్డు ను ఏర్పాటు చేయగలందులకు ప్రతిపాదించుచున్నాను. (యిందుతో పాటు సదరు వీధిలోని నివాసస్తుల సంతకములతో కూడిన అర్జీనిజతపరచడమైనది).

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

137/208- సుబ్బపు బట్టీల సెంటర్ నుండి విజయ నగర్ కాలనీ వరకు అనగా క్రీస్తురాజపురం, ఆరుల్ నగర్ మొదలగు ప్రాంతములలో వీధి పేర్లతో బోర్డులు పెట్టవలసినడిగా మరియు పేర్లు లేని వీధులకు రోడ్లు నెం.1, 2 లుగా బోర్డులు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

138/209- 3వ డివిజన్ లో శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి ఇంటికి పడమర వైపున గల రోడ్డునకు స్థానిక ప్రజల కోరిక మేరకు "కీర్తిశేషులు మన్నే వెంకట రామారావు (అబ్బాయి)" అను పేరును పెట్టవలసినదిగా కోరుచూ అమోదించగలందులకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

139/210- బడుగు, బలహీన వర్గాలు అత్యధికంగా నివసిస్తున్న మా డివిజన్ పరిధిలో బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి శ్రీ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:**

140/211- నగరు శివారు ప్రాంతమైన మా డివిజన్ సరిహద్దు భాగంలో గ్రామ పంచాయతీలు వున్నాయి. కావున ఒక వైపు డివిజన్ కు వెళ్ళే మార్గం, ఇంకొక వైపు నూజివీడు వెళ్ళే మార్గం, మరొక వైపు రామవరప్పాడు వెళ్ళే మార్గాలను కలుపుకొని సిటీలోనికి ప్రవహించే అతి పెద్ద సర్కిల్ కలదు. కావున రోడ్డు రవాణా ప్రయాణీకులకు కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఆ సర్కిల్ నందు పైన పేర్కొన్న రోడ్డు మార్గాలను తెలియపరచే విధంగా (విజయవాడ నగరపాలక సంస్థ) స్వాగతం – సుస్వాగతం తో పెద్ద ఆర్చి బోర్డును ఏర్పాటు చేయాలనీ, అలాగే ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించే విధంగా ఆ సర్కిల్ మధ్య భాగమున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా తమ పాలనలో సంక్షేమ పథకాలతో పాటు జలయజ్ఞం పేరిట అనేక సాగు నీటి ప్రాజెక్టు నిర్మించి ప్రజల గుండెల్లో కోలువు దీరిన దివంగత మహానేత డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహాన్ని స్థాపించి (YSR సర్కిల్) గా నామకరణం చేయాలని ప్రతిపాదన చేయుచున్నాను.

**మంచినీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజి:**

**శ్రీ వల్లూరి యస్.డి.యస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డుమెంబరు గారిప్రతిపాదన:-**

141/212- 33వ డివిజన్ లో పూర్తిగా యు.జి.డి. సమస్యలు ఉన్నందు వలన ప్రతి రోజు కనీసం 12 సందుల వరకు Air Tech. Vehicle ద్వారా డ్రైన్ క్లీనింగ్ చేయవలసి వస్తున్నది. కానీ Air Tech. Vehicle కొని కనీసం 14 సంవత్సరములు అయినది. అందువలన Air Tech. Vehicles కు చాలాసార్లు రిపేర్లు వస్తున్నవి. అందువలన డివిజన్ లో ఎక్కువగా వర్క్ చేయలేకపోతున్నారు. దానివలన చాలా రోడ్ల మ్యాన్ హోల్స్ పొంగిపోతున్నాయి. కావున, మరొక Air Tech. Vehicle మా డివిజన్ నకు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

142/213- 19వ డివిజన్ లో ఫకీరు గూడెం లోని గాజుల వెంకటేశ్వర రావు వీధికి యు.జి.డి. లైన్ సరిగా లేదు. అక్కడ దాదాపుగా 70 కుటుంబాలు నివాసము ఉంటున్నారు. దాని వలన నిత్యము ప్రజలు యిబ్బంది పడుచున్నారు. కావున, ఆ వీధికి సంబంధించిన యు.జి.డి. లైన్ నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

143/214- 8వ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యు.జి.డి.) అస్తవ్యస్తముగా వున్నది. డివిజన్ ప్రజలు యిబ్బంది పడుతున్నారు. కావున, వెంటనే యు.జి.డి. వ్యవస్థను మెరుగుపరచుటకు సరైన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

144/215- డివిజన్ పరిధిలో గల N.G.Os.-A కాలనీ లో సుమారు 40 కుటుంబాలవారు నివాసము ఉంటున్నారు. వీరికి మౌలిక వసతుల్లో భాగంగా యు.జి.డి. పైప్ లైన్ వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు మరియు సి.పి.యం. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన :-**

145/216- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ నందు పాడైన బోరింగ్ పంపులు వెంటనే రిపేర్లు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారి ప్రతిపాదన :-**

146/217- 15వ డివిజన్ లో వున్న వి.యం. రంగా పార్కు నుండి పడవల రేవు సెంటర్ వరకు కాలువ ప్రక్కన వున్న ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పించుటకు పైపు లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

147/218- మేయర్ టి. వెంకటేశ్వరరావు వీధి గల ప్రక్క సందు, టి.వి.9 ఆంజనేయులు గారి రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపులు వేయవలసినదిగా కోరడమైనది.

148/219- తోట నారాయణమ్మ మరియు గంగానమ్మ వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజిపైపులు వేయవలసినదిగా కోరడమైనది.

149/220- బి.ఆర్. నగర్ 1వ లైన్ విశాలాంధ్ర ఎదురుగా గల రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపులు వేయవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

150/221- 9వ డివిజన్ లోని మైత్రేయి రోడ్డు మరియు బ్రహ్మం గారి కుండీలు రోడ్డు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైన్ మరియు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

151/222- 5వ డివిజన్ నందు గంగి రెద్దుల దిబ్బ, విజయ నగర్, అరుల్ నగర్, క్రీస్తురాజపురం, కొండ ప్రాంతములలో, మైత్రేయి నగర్, సున్నపుబట్టీల సెంటర్ నందు వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకొని బోరు పంపులు వేయవలసినదిగాప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మహాదేవు అప్పాజీ రావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

152/223- విజయవాడ నగర పరిధిలో మెయిన్ డ్రైన్లు మరియు సైడ్ కాల్వలలో మురుగునీటి పారుదలకు ఇబ్బంది కలిగిస్తున్న మంచి నీటి పైపు లైన్ లు మరియు యితర విభాగాల కేబుల్ మరియు యితర పైపు లైన్ల ను తొలగించుటకు వెంటనే చర్యలు చేపట్టి, మంచి నీరు కాలుష్యం కాకుండా మరియు మురుగు నీరు పారుదల సాఫీగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

153/224- 22వ డివిజన్ లోని (1) బై రెడ్డి వారి వీధి మరియు మలేరియా హాస్పటల్ దగ్గర (2) అప్పల నరసమ్మ వీధులకు నూతనంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

154/225- 13వ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య వలన స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

155/226- కుమ్మరి బజార్ లోని UGD లైన్ గత 15 సం.ల క్రితం వేసినారు. నేడు కనెక్షన్స్ ఎక్కువయ్యి మ్యాన్ హోల్స్ తరచూ పొంగుతున్నాయి. కనుక, UGD వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

156/227- 7వ డివిజన్ లోని నెహ్రూ నగర్, ఉడ్ పేట మరియు బాడవపేట చుట్టు ప్రక్కన ఉన్న పరిసర ప్రాంతంలో చాలా సంవత్సరములు క్రితం అనగా షుమారు 20 సంవత్సరాలు క్రితం వాటర్ పైప్ లైన్ వేశారు. కానీ, ప్రస్తుత కాలంలో చాలా చోట్ల డ్రైనేజీ వాటర్ మంచినీటిలో కలిసిపోవటం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున కొత్తగా వాటర్ పైప్ లైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

157/228- 7వ డివిజన్ మొగల్రాజపురం లోని శివగిరి కొండ ప్రాంత వాస్తవ్యులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున క్రొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

158/229- 24వ డివిజన్ లోని న్యూ గిరిపురం నందు “దామర్ల యర్ర వెంకయ్య” వీధిలో UGD Pipe lines సరిగా లేనందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎందుకనగా చాలా సంవత్సరాల క్రితం ఆ UGD Pipe lines పాతవి అవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున మా యందు దయ ఉంచి ఆ వీధిలో సమస్యను పరిష్కరించి New UGD Pipe lines వేయవలసినదిగా కోరుతున్నాను.

159/230- 24వ డివిజన్ లోని సీతారామపురం నందు “పాపయ్య వీధిలో” UGD Pipe lines సరిగా లేనందున ఆ వీధి ప్రజలు ఎన్నో సమస్యలకు గురి అవుతున్నారు. కావున మా యందు దయ ఉంచి పాపయ్య వీధిలో Under Ground Drainejee New Pipe lines వేయవలసినదిగా కోరుచున్నాను.

160/231- 24వ డివిజన్ లోని అంబేద్కర్ కాలనీ నందు అంబేద్కర్ గ్రంధాలయం ప్రక్కన వీధిలో కుడి చేతి వైపున రోడ్డు నందు Under Ground Drainage సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కావున మా యందు దయ ఉంచి New UGD Pipe lines వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన :-**

161/232- 23వ డివిజన్ లోని (సూర్యారావు పేట) చిలుకు దుర్గయ్య వీధి B.T రోడ్డు గుంటలలో బాగా పాడైపోయినాయి. స్థానికులు, వాహనదారులు బాగా ఇబ్బంది పడుతున్నారు. కావున B.T రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను. అలాగే “అండర్ గ్రౌండ్ డ్రైనేజీ” వ్యవస్థ కూడా బాగా Blocks ఏర్పడి డ్రైనేజీ వాటర్ వర్షాకాలం రోడ్డుపై పొంగుచున్నది. కావున II line UGD వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

162/233- 6వ డివిజన్ లో ఉన్న బ్రహ్మానందంరెడ్డి నగర్ 4వ లైను మరియు మారుతీ నగర్ లో కోకో కోలా స్ట్రీట్ మరియు వీరన్న వీధి రావిచెట్టు సెంటర్ పైన కొండమీద, తోట నారాయణమ్మ వీధి, గంగానమ్మ వీధి, గుమ్మడి వారి వీధి, బాల భాస్కర్ నగర్, అమ్మవారి గుడి రోడ్డులో ఉన్న మ్యాన్ హోల్స్ బిళ్ళలు మరియు కుంగిన మ్యాన్ హోల్స్ సరిచేయవలెను.

**శ్రీ మతి మెరకనపల్లి , 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

163/234- 7వ డివిజన్ మొగల్రాజపురం లోని శివగిరి కొండప్రాంత వాసులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**లైటింగ్ మరియు పార్కులు:**

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

164/235- 5వ డివిజన్ లో గల ఫిలిం నగర్ పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేయవలసినదిగా మరియు నెల్సన్ మండేలా పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ పూర్తిగా పాడైపోయినవి. వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా మరియు సదరు పార్కులో ఉన్నటువంటి "వాకింగ్ ట్రాక్" ను రీ-మోడలింగ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి జి. సుభాషిణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

165/236- Lotus Land Mark ఎదురుగా వున్న అల్లూరి సీతారామరాజు పార్కులో Walking Track సరిగా లేనందున దానిని సరిచేసి, తగిన సదుపాయములు కల్పించి లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

166/237- 13వ డివిజన్ లోని పార్కులను అభివృద్ధి చేయవలసినదిగా కోరుతూ న్యూ ఆర్.టి.సి. కాలనీ లోని పార్కు ఓపెన్ జిమ్ లో కొన్ని చోట్ల ఫ్లోరింగ్ పాడైపోయినది. కావున, పార్కులను అభివృద్ధి చేసి కాలనీ వాసులకు అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

167/238- 17వ డివిజన్ లో 80వ సచివాలయం లోని కరెంటు స్థంభాల తీగలు ఇళ్ళ మీదకి వెళ్లి ప్రమాదకర పరిస్థితిలో ఉన్నందువలన వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

168/239- 13వ డివిజన్ లోని ఎలక్ట్రిసిటీ కాలనీ నందు కామన్ సైట్ కలదు. దానిలో వాకింగ్ ట్రాక్ మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

169/240- వంగవీటి మోహన రంగా జంక్షన్ వద్ద గల కార్పోరేషన్ స్థలంలో స్థానిక ప్రజల కోరికపై పార్కు నిర్మించుటకు అధికారులు తగు చర్యలు తీసుకొని గౌ. మేయర్ గారు, స్థానిక యం.యల్.ఏ., గారి తోడ్పాటుతో పార్కు నిర్మాణం నిమిత్తం భూమి పూజ చేసియున్నారు.

సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పార్కు నిర్మాణపు పనులు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

170/241- రాధానగర్ లోని మాజీ కార్పొరేటర్ వీరల వరలక్ష్మి గారి ఇంటి ప్రక్క రోడ్డు లోని స్థలము (VMC వారిది) లో చుట్టుప్రక్కల వారు గేదెలు కట్టివేయటం, పెంటపోగులు వేయటం వలన వాసనతో మరియు దోమలతో చుట్టుప్రక్కల నివసించే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున MLA మల్లాది విష్ణు గారి పర్యటనలో అందరూ పార్కు ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ మరియు పిల్లలు ఆడుకొనుటకు ఎక్విప్మెంటు వేయించమని కోరినారు. కావున దయచేసి ఆ స్థలమునకు చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి పార్కును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నర్సకుమారి, 21వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

171/242- 21వ డివిజన్ పరిధిలోని ఎలక్ట్రికల్ పోల్స్ ఐరన్ వి తుప్పు పట్టిపోయి మా వార్డు లో ఆరు స్తంభాలు అస్తవ్యస్తముగా వున్నవి. ఆ స్థానంలో కొత్త పోల్స్ వేయించవలసినదిగా కోరుచున్నాను. ఆ స్థంభాలకు అధికంగా కేబుల్ వైర్స్, నెట్ వర్క్స్ ఉండి కరెంటు సరఫరాకి అంతరాయం కలుగుతున్నది.

**శ్రీ చింతల సాంబశివరావు, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

172/243- 14వ డివిజన్ నందు దర్శిపేట లో నిరుపయోగంగా రెండు పార్కులు ఉన్నవి. వాటి వలన ప్రజలకు ఎటువంటి ఉపయోగము లేదు. స్థానిక ప్రజల ఉపయోగార్థం జిమ్ ను రెండిటిలో ఒక పార్కులో నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**పారిశ్యుద్ధ్యం మరియు ఆరోగ్యం:**

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

173/244- 27వ డివిజన్ నందు బావాజీపేట హెల్త్ సెంటర్ ను 24/7 గంటలు పని చేయునట్లు మరియు హెల్త్ సెంటర్ ను అప్-గ్రేడ్ చేసి మినీ ప్రభుత్వ ఆసుపత్రిగా చేయాలని స్థానికులు అభ్యర్ధన చేసియున్నారు.

కావున, పైన పేర్కొన్న హెల్త్ సెంటర్ ను మినీ ఆసుపత్రిగా మార్చి 24/7 గంటలు ప్రజలకు అందుబాటులో వుంచి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు మరియు CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

174/245- విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ శానిటేషన్ డివిజన్లలో పనిచేయుచున్న సిబ్బంది కొరత వలన శానిటేషన్ పనులకు అంతరాయం ఏర్పడుచున్నది. ప్రస్తుతము వేసవి కాలములో సిబ్బంది తరచూ అనారోగ్య సమస్యలతో సెలవులు పెట్టుట వలన శానిటేషన్ పనులు సక్రమంగా జరుగుట లేదు.

కావున, శానిటేషన్ డివిజన్ల యందు పనులు ఆటంకం లేకుండాకొనసాగుటకు అవసరమైన సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

175/246- సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాల మేరకు చెత్త పై యూజర్ ఛార్జీలను తగ్గించే దిశగా చర్యలు తీసుకొనమని, ప్రజలు (34వ డివిజన్) భాద్యతగా వి.యం.సి. కి కడతామని మాకు, గౌరవMLA గారికి మరియు మేయర్ గారికి కాపీలు అందజేయుట జరిగినది. వారి విన్నపం ఏంటంటే.. Slum – Rs.30/-, Non-slum – Rs.120/- లుగా ప్రస్తుతం వుంది. అయితే రేషన్ కార్డు వున్న వారికి రూ.30/-లు, లేని వారికి రూ.60/-లుగా చేయమని, యిలా చేస్తే ప్రజలుగా మేము భారం అనుకోకుండా కడతామని, ప్రతి పక్షాలు ప్రభుత్వము పై బురద చల్లే పనికి గండి పడుతుందని స్థానిక ప్రజలు తెలియజేయుట జరిగినది. కనుక ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ వాస్తవ పరిస్థితుల్నిబట్టి, నగర పరిధిలో సమస్య కనుక తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**మహిళాభ్యుదయం:**

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియుసి..పి.యం. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:-**

176/247- విజయవాడ నగరంలోమహిళల ఆర్ధిక స్వావలంబన సాధన కొరకు అన్ని డివిజన్ల లో సుమారు 12 వేల డ్వాక్వా మహిళా పొదుపు సంఘాలు ఏర్పాటు చేయడం జరిగినది. మహిళా పొదుపు సంఘాలు ప్రతి నెలా గ్రూపు మీటింగ్ ఏర్పాటు చేసుకొని వివిధ అంశాలు చర్చించుకొనవలసి వున్నది. కానీ నగరంలో అనేక డివిజన్లలో మీటింగ్ ఏర్పాటుకు తగిన కార్యాలయం లేకతీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ 2022-2023 బడ్జెట్ లో మహిళా సంక్షేమం కొరకు కేయించబడిన నిధుల ద్వారా నగరంలోని అన్ని డివిజన్ల లో"మహిళా వికాస కేంద్ర భవనాలు" నిర్మించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగాకోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**ప్రజా ఫిర్యాదులు:**

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

177/248- విజయవాడ నగరంలో అనేక ప్రాంతాలలో ట్రేడ్ లైసెన్స్ లు సరైనటువంటి అనుమతులు లేకుండా చికెన్ సెంటర్లలో నిలువ ఉన్నటువంటి పంది మాంసము అమ్ముతున్నట్లుగా మరియు తండూరి చికెన్ సెంటర్ లో వండినటువంటి చికెన్ వలె అమ్ముతున్నట్లుగా తెలియుచున్నది. కావున, ఫుడ్ ఇన్స్పెక్టర్స్ ద్వారా, శానిటరీ ఇన్స్పెక్టర్స్ ద్వారా తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**నగర సమగ్రాభివృద్ధి:**

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

178/249- 44వ డివిజన్ లోని ప్రధాన రహదారిని ఆనుకొని జి.యన్.ఆర్.ఎం. (కొండబడి) స్కూల్ పైన నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న కేంద్ర ప్రభుత్వము ఏర్పాటుచేసిన నైట్ షెల్టర్ తరలించేందుకు గత కౌన్సిల్ లో పెట్టడం జరిగింది. దీనిపై ఎంక్వయిరీ జరిపి స్పీడ్ పోస్ట్ ద్వారా మాకు లేఖ పంపి రెండు నెలల్లో తరలించటం జరుగుతుందని తెలిపినారు. లేఖ పంపి చాలా కాలం

అయిననూ నేటి వరకు తరలించక పోవటంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు, భయభ్రాంతులకు గురి అవుతున్నారు.

ఈ నైట్ షెల్టర్ జి.యస్.ఆర్. ప్రాధమిక పాఠశాల పైన వుండటం వలన ఈ పాఠశాలలో చదువుకొనే విద్యార్ధినీ, విద్యార్ధుల తల్లితండ్రులు పిల్లలను స్కూల్ కు పంపేందుకు సంశయిస్తున్నారు. ఈ నైట్ షెల్టర్ లో వుండే కొంత మంది వ్యక్తులు ఏ విధమైనటువంటి క్రమశిక్షణలేని, ఊరు, పేరు లేకుండా ఉండటం, రోజు సాయంత్రం సమయంలో మద్యం, గంజాయి సేవించి వారు ఏమి చేస్తున్నారో తెలియకుండా పిల్లలు, మహిళలపట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. చేతులు కోసుకొని రక్తంచిందించి, అరుపులు, కేకలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

కావున, వెంటనే ఈ నైట్ షెల్టర్ ని వేరే ప్రాంతానికి తరలించి ఈ భవనాన్ని డ్వాక్రా మహిళలకు కేటాయిస్తే కుట్టు శిక్షణా కేంద్రము ఏర్పాటుకి, డ్వాక్రా మహిళల అభ్యున్నతికి వీలు కల్పించబడుతుందని కోరుచున్నాను.

179/250- 44వ డివిజన్ లోని చిన్న సాయిబాబా గుడి ప్రక్క రోడ్డు చివర్లో భారత్ గ్యాస్ కంపెనీ గోడౌన్ ఉండటంతో చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర భయభ్రాంతులతో జీవనం సాగిస్తున్నారు. గత 30 సంవత్సరముల క్రితం భారత్ గ్యాస్ కంపెనీని ఇక్కడ ఏర్పాటు చేయటం జరిగింది. అప్పుడు ఈ ప్రాంతంలో నివాసాలు ఉండకపోవటంతో ఏ అభ్యంతరమూ రాలేదు. కానీ ఈ ప్రాంతం అంతా ప్రస్తుతం నివాసాలతో నిండిపోయింది. గ్యాస్ గోడౌన్ కావటంతో ఏదైనా ప్రమాదం జరిగితే చాలా నష్టం జరిగే అవకాశం ఉండటంతో చుట్టు ప్రక్కల నివసిస్తున్న ప్రజలు ప్రతి రోజు భయభ్రాంతులతో జీవిస్తున్నారు. చాలా కాలం నుండి గ్యాస్ కంపెనీ చుట్టు ప్రక్కల నివాసితులు యిక్కడి నుండి గోడౌన్ ని తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.

కనుక గ్యాస్ కంపెనీ బుకింగ్ కేంద్రాన్ని మాత్రమే ఇక్కడ ఉంచి, గోడౌన్ ను మాత్రం జనావాసాలకి దూరంగా తరలించాలని కోరుతున్నాను.

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

180/251- 64వ డివిజన్ పరిధిలో పాత కుందావారి కండ్రిక గ్రామములో ది విజయ కుందావారి కండ్రిక ప్రాధమిక వ్యవసాయసహకార పరపతి సంఘము కలదు. ఈ సొసైటీ పరిధిలో కండ్రిక గ్రామము నందు ఒక రైతు భరోసా కేంద్రమును రైతుల కోసం ఏర్పాటు చేసియున్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారము ప్రతి గ్రామములో ఒక MPFC గోడౌన్ ఏర్పాటు చేయమని చెప్పగా, మన జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు విజయవాడ రూరల్ మండలము కుందావారి కండ్రిక గ్రామములోని R.S.No.10/1B దాఖలా ఓపెన్ ప్లేస్ VGTM ఉడా లే అవుట్ నందు 0.50 సెంట్ల భూమి కలదు. మరియు ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే అధిక పాల ఉత్పత్తి అవార్డులందుకున్న ఈ గ్రామములో పాడి గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు పెద్ద సంఖ్యలో ఉన్నవి. కావున వ్యవసాయ అనుబంధ రంగాల సన్న, చిన్నకారు రైతులకు కూడా పశు వైద్యశాల నిర్మించాలని నా దృష్టికి తెచ్చియున్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాన్ని కూడా గ్రామ పెద్దలు కూర్చొనే లైబ్రరీ వద్ద అగ్రికల్చర్ అధికారులు తాత్కాలికంగా నడుపుచున్నారు. కావున, నేను కోరేదేమనగా MPFC గోడౌన్, పశు వైద్యశాల, రైతు భరోసా కేంద్రము ఈ మూడింటి నిర్మాణాల కోసం పైన తెలుపబడిన R.S. No.10/1B- 0.50 సెంట్ల ఖాళీ భూమిని లేదా RS No.14-2A1 లోని 25 సెంట్ల భూమిని (వాటర్ ట్యాంక్ వద్ద) సన్న, చిన్నకారు రైతుల అభ్యున్నతికై చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>మురికివాడల అభివృద్ధి:</u>**

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

181/252- 4వ డివిజన్ వరలక్ష్మి నగర్ యందు యస్.సి., యస్.టి., సబ్ ప్లాన్ నిధులతో గతంలో నిర్మించినటువంటి కమ్యూనిటీ హాలును తొలగించి కొత్త నిర్మాణము చేపట్టినారు. సదరు నిర్మాణము కొంత మేరకు పని జరిగిన తరువాత అర్ధాంతరముగా పని నిలిపి వేసినారు. అందువలన స్థానికులు అనేక యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు. సదరు నిర్మాణమును వెంటనే ప్రారంభించుటకు కావలసిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**సెక్రటరీ,**

**విజయవాడ నగరపాలక సంస్థ.**

టు:

అందరు వార్డు మెంబర్లకు,

కో-ఆప్టెడ్ మెంబర్లకు

మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,

గౌరవ మేయరు గారికి,

డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,

,, అందరు శాఖాధిపతులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.31-07-2023**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడరు గారి ప్రతిపాదన:**

182/253- 23వ డివిజన్ సూర్యారావుపేట లోని "మాదిరెడ్డి" వారి వీధి బాగా గుంటలతో పాడైనది. స్థానికులు, పాదచారులు తీవ్ర అసౌకర్యాలతో బాధ పడుచున్నారు. మరియు కాళేశ్వరరావు రోడ్డు నుండి ప్రకాశం రోడ్డు వరకు రోడ్డు వేయవలసి యున్నది. కావున BT రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

183/254- విజయవాడ నగరపాలక సంస్థలో ఎన్నో ఏళ్లు పని చేసి రిటైరు అయిన వారికి నేటికీ రిటైర్డ్ బెనిఫిట్స్ అందని వారు ఇంకా వున్నారు. వారిలో కొంతమంది చనిపోయిన వారు కూడా వున్నారు. కావున వారి సేవలను కార్పోరేషన్ వారికి అందించి రిటైరు అయిన వారికి బెనిఫిట్స్ ను త్వరగా అందరికీ అందచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

184/255- విజయవాడ నగరం లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎంతో మంది కళాకారుల విగ్రహాలను పెట్టి వారి యొక్క గణకీర్తిని చాటుతున్నాము, అలాగే అక్కినేని నాగేశ్వరరావు గారు కూడా చాలా మంచి కళాకారుడు. ఆయన షుమారు 253 సినిమాలలో నటించిన వ్యక్తి మరియు అన్ని యూనివర్సిటీలకు అప్పటిలోనే విరాళాలు అందించిన వ్యక్తి. పకృతి వైఫల్యాలలో ప్రజలకు ఎక్కడ నష్టం జరిగినా వారికి సహాయం చేసిన వ్యక్తి ఆయన. కావున, వారి విగ్రహం కూడా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

185/256- అశోక్ నగర్ '4' వ లైనులో నివాసమున్న స్థానిక ప్రజల కోరిక మేరకు అందరికీ పరిచయస్థుడు, మంచి పేరున్న వ్యక్తి శ్రీ బొప్పన నాగేశ్వరరావు ఈ మధ్యకాలంలో చనిపోయినారు. కావున సదరు వీధిలో వున్న ప్రజల విన్నపం ద్వారా ఆ వీధికి అనగా '4' వ లైను కి కీ.శే. "బొప్పన నాగేశ్వరరావు వీధి" గా పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

186/257- 57వ డివిజన్ లోని సీతారాంపురం కాలనీ లో మూడు రోడ్లకు సంబంధించి రోడ్డు మార్గము సక్రమంగా లేదు. అదేవిధముగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం వలన, పారిశుద్ధ్య నీరు రోడ్ల మీదకి వదలివేయడం వలన రోడ్ల నిండా నీరు చేరుతున్నది. కావున మూడు రోడ్లకు గాను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయించవలసినదిగా కోరుతున్నాను.

187/258- 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట నుండి రైల్వే ట్రాకు క్రింద నుంచి మార్గం ఇప్పించవలసినదిగా కోరుతున్నాను. కొంతకాలముగా రైల్వే బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని ఆ మార్గమును ఆపి వేశారు. బ్రిడ్జి పనులు పూర్తి అయినవి. బ్రిడ్జి క్రింద భాగం గుంటలు పడిపోవటం

వలన ఆ మార్గము నుండి వెళ్ళలేకపోతున్నాము. 57వ డివిజన్ ప్రజలు అందరికీ ఈ మార్గము ఉపయోగకరముగా ఉండేది. స్కూలుకు వెళ్ళే పిల్లలకు, పనులు చేసుకునే వాళ్లకు సింగ్ నగర్ ఫ్లై-ఓవర్ నుండి రావడము వలన చాలా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది.

రైల్వే అధికారులతో మాట్లాడి మా డివిజన్ ప్రజలకు రైల్వే ట్రాక్ క్రింద నుంచి మార్గము ఇప్పించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

188/259- వాంబే కాలనీ, 60వ డివిజన్ 'D' బ్లాకు VMC కళ్యాణమండపమునకు మరమ్మత్తులు చేస్తున్నారు. ఈ వర్కు అయిన వెంటనే కళ్యాణమండపమునకు ఓపెన్ ఆక్షన్ పెట్టి కార్పోరేషన్ కు ఆదాయం వచ్చే విధంగా చేయవలెననీ, ఈ కళ్యాణమండపం లోకి ఆకతాయిలు చేరి ధ్వంసం చేస్తున్నారు. దీనికి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలనీ ప్రతిపాదించుచున్నాను.

189/260- వాంబే కాలనీ, 60వ డివిజన్ 'G' బ్లాకు నుంచి మధురానగర్ వెళ్ళే మార్గంగా RUB ని నిర్మించినచో నగరం నుంచి వాంబే కాలనీ, పాయకాపురమునకు రహదారిగా ఏర్పడి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ప్రజలకు సౌకర్యముగా ఉంటుంది. కావున RUB ని నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

190/261- వాంబే కాలనీ, 60వ డివిజన్ ఇళ్ళ రిజేస్ట్రేషన్లు నిమిత్తం 750 ఇళ్ళకి పైగా పేరు మార్పులు వున్నాయి. పట్టాలు ఇవ్వని ఇళ్ళకు వెంటనే పట్టాలు ఇచ్చి, వున్న వాటికి పేర్లు వారికి పట్టా ఇచ్చే విధంగా చేసి రిజేస్ట్రేషన్లు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

191/262- 32వ డివిజన్ లో పండ్ల వ్యాపారులు ఎక్కువగా ఉండుట వలన చాలా ఎక్కువ మంది ప్రజలు పండ్ల కొనుగోలు నిమిత్తం రావడం జరుగుతోంది. పండ్ల, అమ్మకదారులకు, కొనుగోలుదారులకు Toilets లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున కాలువ ప్రక్కన వున్న ఖాళీ స్థలములో మరుగుదొడ్లు మరియు 20 పడకల డార్మెటరీ ఏర్పాటు చేసినచో ప్రజలకు సౌకర్యము, కార్పోరేషన్ కు ఆదాయము వచ్చును కనుక మరుగుదొడ్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

192/263- 32వ డివిజన్ లో రామలింగేశ్వర పేట మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాక్స్ వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

193/264- 32వ డివిజన్ నందు గల CK రెడ్డి రోడ్డు నందు పండ్ల వ్యాపారులు మరియు Lotus Land Mark ఉండుట వలన CK రెడ్డి రోడ్డు మీద చెత్త తీయుటకు మా శానిటరీ సిబ్బందికి ఉదయం గం.10-00 ల వరకు అక్కడే సమయం కేటాయించవలసి రావడం వలన డివిజన్ లో రోడ్లు చిమ్ముటకు, కాలువలు తీయుటకు ఇప్పుడు వున్న శానిటరీ సిబ్బంది సరిపోవడం లేదు. కనుక 10 మంది శానిటరీ వర్కర్లను అదనముగా నియమించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ వియ్యపు అమర్నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

194/265- 6వ డివిజన్ నందు మొగల్రాజపురం బండుల దొడ్డి రోడ్డు నందు RCM చర్చి ప్రక్క గల 2వ క్రాస్ సందుకు "ఎమ్మిల ప్రసాద్ గారి రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

195/266- 6వ డివిజన్ నందు మారుతీ నగర్ బెల్లం శ్రీ రాములు స్కూల్ రోడ్డులో కొండ ప్రక్కన జారిన మట్టినీ, గతములో వున్న పాత గోడను తీసి స్థానికులకు పార్కింగ్ కు ఉపయోగపడే విధముగా చదును చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

196/267- 6వ డివిజన్ నందు మొగల్రాజపురం నందు బోయిపాటి మాధవరావు రోడ్డు ట్రాన్స్ఫార్మర్ కి ప్రక్కన రోడ్డుకు "కత్తుల జాకబ్ గారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

197/268- బ్రహ్మానంద నగర్ కొండ ప్రక్కన వున్న 1, 2 లైన్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు CC రోడ్డు వేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

198/269- 6వ డివిజన్ నందు భగత్ సింగ్ రోడ్డు లో గల పాత వాటర్ ట్యాంక్ ను తీసివేసి దాని స్థానములో క్రొత్త వాటర్ ట్యాంక్ కెపాసిటీ పెంచి నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

199/270- 6వ డివిజన్ నందు గల మారుతీనగర్ కరంటు ఆఫీసు ఎదురుగా గల సందుకు CC రోడ్డు వేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

200/271- 15వ డివిజన్ వీధులకు కార్పొరేషన్ వారు రామలింగేశ్వర నగర్ యందు (1) శివ శంకర్ రోడ్డు (2) ఆళ్ళ చల్లారావు రోడ్డు (3) నీలవేణి రోడ్డు (4) ఎర్రబోతు వారి వీధి (5) గాయత్రీ రోడ్డు (6) రఘు రోడ్డు (7) అయ్యప్ప రోడ్డు (8) సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు.

ఈ వీధులకు నేమ్ బోర్డులు పెట్టవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

201/272- 24వ డివిజన్ పుష్పా హోటల్ నుండి ఏలూరు రోడ్డు జంక్షన్ వరకు ట్రాఫిక్ ఎక్కువగా ఉండటం వలన స్కూల్ కి వెళ్ళే వారు, జాబ్ కి వెళ్ళే వారు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రధాన రహదారి కారణంగా ట్రాఫిక్ నకు అంతరాయం ఎక్కువగా వున్నది. ఈ ఏరియాలో హాస్పటల్స్ కూడా ఎక్కువగా వున్నవి. కనుక స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా పుష్పా హోటల్ మెయిన్ రోడ్డు నుండి డివైడర్ వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

202/273- 24వ డివిజన్ లోని న్యూ గిరిపురం నందు పంది యేసేబు వీధి లో (UGD) Under Ground Drainage Problem తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాకాలంలో ఆ UGD వాటర్ తో ఇబ్బందులు పడుతున్నారు. కావున మా యందు దయ ఉంచి డివిజన్ ప్రజల కోరిక మేరకు New Under Ground Drainage (UGD) Pipe lines వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

203/274- 24వ డివిజన్ లోని Eat Street Road నందు మీ సేవా (Mee Seva) వున్నది. డివిజన్ ప్రజల కోరిక మేరకు వారు వుండే ఇళ్ళు చాలా చిన్నవి గనుక "ఫంక్షన్స్" మరియు మీటింగ్ "కార్యకలాపాలు" చేసుకోవడానికి ఎటువంటి స్థలము లేనందున ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఆ మీ సేవ లో "7వ డివిజన్" వారి "89" వ సచివాలయం వున్నది. 7వ డివిజన్ వారికి, వారి డివిజన్ లో ఎన్నో కమ్యూనిటీ హాల్స్ వున్నవి. కావున మా యందు వుంచి ఆ మీ సేవ లో వున్న

89వ సచివాలయం తీయించి మా డివిజన్ ప్రజల కోరిక మేరకు మీ సేవ కేంద్రాన్ని ఫంక్షన్స్ మరియు మీటింగ్ కార్యకలాపాలు చేసుకోవడానికి వీలుగా ఫంక్షన్ హాలుగా మార్పు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

204/275- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో సుదీర్ఘ కాలం నుండి పని చేయుచున్న మినిమం టైమ్ స్కేల్ వేతనాలు పొందుచున్న NMR / మినిమం టైమ్ స్కేల్ / ఫుల్ టైమ్ కంటింజెంట్ ఎంప్లాయీస్ అందరినీ మరియు నేడు అప్కాస్ విధానం ద్వారా పని చేయుచున్న 2014 జులై 2వ తేదీకి ముందు నియమించబడిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అందరి సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చర్యలు వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

205/276- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ నందు నేడు పంపిణీ చేయబడుచున్న మంచినీరు సప్లయి డివిజన్ ప్రజల అందరి వినియోగానికీ సరిపోవు విధముగా లేదు. దీనివలన డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున 50వ డివిజన్ నందు మరొక మంచినీటి రిజర్వాయరు నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

206/277- 23వ డివిజన్ లో "పొగాకు బెరన్" స్ట్రీట్ గుంటలతో బాగా పాడైపోయి రోడ్డులో స్థానికులు, వాహనదారులు చాలా తీవ్ర అసౌకర్యంతో వున్నారు. కావున ఈ రోడ్డు CC రోడ్డు వేయవలసినదిగా మరియు UGD 2nd Line వేయవలసినదిగా కోరుతున్నాను. వర్షాకాలం డ్రైనేజీ బాగా పొంగి మురుగునీటితో రోడ్డులో చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున UGD 2nd Line మరియు CC కొత్త రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను.

## **ది.31-07-2023 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

207/278- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 40వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు RTC వర్క్ షాప్ రోడ్ లో MRO వారి కార్యాలయము నుండి సీతారామయ్య స్ట్రీట్ వరకు ఉన్న కచ్చా డ్రెయిన్ వలన వర్షా కాలంలో మురుగు నీరు రోడ్డు మీదకు వస్తుంది. అందువలన ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు కావున నూతన Storm water డ్రెయిన్ నిర్మాణము కొరకు అంచనాలు తయారు చేయవలసిందిగా అధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశాల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2022-23 రేట్ల ప్రకారము రూ.76,33,000/-లు మొత్తమును కౌన్సిల్ నందు తీర్మానము నెం.CR.No.MC/2022-2023/278, dt.31-10-2022 నందు ఆమోదించడమైనది. 10 సార్లు టెండర్లు పిలవడమైనది. టెండరు నందు ఎవరూ పాల్గొని యుండలేదు. కావున ఉన్నతాధికారుల

ఆదేశాల ప్రకారము సదరు పనిని నాలుగు వర్క్ులుగా విభజించి విడివిడిగా SSR 2022-2023 రేట్ల ప్రకారము ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 40వ డివిజన్ సర్కిల్-1 ఏరియాలో RTC వర్క్షాప్ రోడ్ సీతారామయ్య వీధి నుండి చైనేఏజ్ వరకు కొత్తగా 325M ఆర్ సి సి స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మించుటకు. | 19.44 |
| 2 | 40వ డివిజన్ సర్కిల్-1 ఏరియాలో RTC వర్క్షాప్ రోడ్ నుండి చైనేఏజ్ వరకు కొత్తగా 325M నుండి 425M ఆర్ సి సి స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మించుటకు. | 19.98 |
| 3 | 40వ డివిజన్ సర్కిల్-1 ఏరియాలో RTC వర్క్షాప్ రోడ్ నుండి చైనేఏజ్ వరకు కొత్త గా 425M నుండి 525M ఆర్ సి సి స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మించుటకు. | 19.35 |
| 4 | 40వ డివిజన్ సర్కిల్-1 ఏరియాలో RTC వర్క్షాప్ రోడ్ నుండి చైనేఏజ్ వరకు కొత్తగా 525M నుండి ఎస్ కన్వెన్షన్ వరకు ఆర్ సి సి స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మించుటకు. | 19.56 |

పై అంచనా మొత్తములను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు మరియు ముందుగా కౌన్సిల్ CR.No.MC/2022-2023/278, Dt.31.10.2022 నందు మంజూరు చేసి మొత్తము రద్దు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-117141/2022)

208/279- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 43వ డివిజన్ పర్యటనలో గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు గౌరవ మేయర్ గారు లారీ స్టాండ్ నందు ఐరన్ యార్డ్ దగ్గర (36 Nos.) G I ప్రొఫైల్ షీట్ తో షెడ్ నిర్మించుటకు కమీషనర్ గారి అనుమతితో అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులను ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2022-23 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.1,55,70,000/- (ఒక కోటి యాభై ఐదు లక్షల డెబ్బై వేల రూపాయలు) వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | లారీ స్టాండ్ నందు ఐరన్ యార్డ్ దగ్గర (36 Nos.) G I ప్రొఫైల్ షీట్ తో షెడ్ నిర్మించుట గురించి.<br>మొత్తం 36 షెడ్స్ (5400 Sqft)<br>ఒక షెడ్ వైశాల్యం – 150 Sqft | 155.70 |
| | మొత్తము | 155.70 |

అంచనా విలువ రూ.1,55,70,000/- (ఒక కోటి యాభై ఐదు లక్షల డెబ్బై వేల రూపాయలు) విజయవాడ నగరపాలక సంస్థ 2023-2024 సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి మేయరు గారు ముందుగా మంజూరు చేసిన చర్య ర్యాటిపై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E6-107692/23)

209/280- ది.10-10-2022 తేదీన గల కమీషనర్, కాకినాడ లేఖ యందు Roc.No.6092/2022/C1, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ లో పని చేయుచున్న శ్రీమతి జి.భవాని, ఆఫీసు సబార్డినేటు తన తల్లి వృద్ధాప్యములో అనారోగ్యముతో విజయవాడలో ఉంటున్నందున ఆమెకు తగిన పరిచర్యలు చేయు నిమిత్తము తనను విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరినారని ఆమెను విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయు విషయములో సమ్మతిని కోరినారు.

మరియు శ్రీమతి జి.భవాని అర్జీదారు ది.13-06-2023వ తేదీ గల అర్జీతో పాటుగా కాకినాడ నగరపాలక సంస్థ కమీషనర్ వారు బదిలీ విషయమై కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి పంపుతూ వ్రాసిన లేఖ Roc.No.1893/ 2023/C1, తేది.10-05-2023ను జతపరిచియున్నారు. అర్జీదారు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయము నందు సంప్రదించగా విజయవాడ నగరపాలక సంస్థ నుండి NOC తెచ్చుకోవలసినదిగా తెలిపియున్నారని తెలియజేయుచూ సదరు NOC ని కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి పంపవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై సమర్పించునదేమనగా విజయవాడ నగరపాలక సంస్థ యందు ప్రస్తుతము ఆఫీసు సబార్డినేటు క్యాడర్ లో 3 ఖాళీలు వున్నవి.

శ్రీమతి జి.భవాని, ఆఫీసు సబార్డినేటును కాకినాడ నగరపాలక సంస్థ నుండి విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయుటకు ప్రభుత్వ ఉత్తర్వులు అవసరము. కావున ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి, విజయవాడ నగరపాలక సంస్థ లోనికి బదిలీపై తీసుకొనుటకు అభ్యంతరము లేదని ప్రభుత్వము వారికి తెలియజేయుటకు గాను కౌన్సిల్ వారి అనుమతిని కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C7-112476/2022 ENo.11385)

210/281- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ స్పోర్ట్స్ విభాగము దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం నందు 2007 నుండి వర్కర్ గా పని చేయుచున్న శ్రీ టియ్యాల కోటేశ్వర రావు (ఆప్కాస్ ఐ.డి.105221767), S/o. టి.సింహాచలం ది.16-07-2023 ఆదివారం ఉదయం తన విధులను ముగించుకుని ఇంటికి వెళుతూ మార్గ మధ్యలో తీవ్ర అస్వస్థతకు లోనై మరణించి యున్నారు. ప్రస్తుతము అతని భార్యకు ఎటువంటి ఆధారము లేని కారణముగా కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు G.O.Ms.No.25, dt.18-02-2019 ద్వారా ప్రభుత్వము అందించు ఎక్స్ గ్రేషియా వారి కుటుంబమునకు అందించవలసినదిగా మరియు తనకు జీవనోపాధి కల్పించవలసినదిగా అభ్యర్థించి యున్నారు.

కావన పై పేర్కొన్న G.O.Ms.No.25 అనుసరించి శ్రీ టియ్యాల కోటేశ్వరరావు (ఆప్కాస్ వర్కర్) సహజ మరణమునకు గురి అగుటచే రూ.2,00,000/-లను వారి కుటుంబమునకు అందజేయుతకు గాను మరియు శ్రీ టియ్యాల కోటేశ్వరరావు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం స్థానే అతని భార్య అయిన శ్రీమతి టియ్యాల లక్ష్మి కి ఆప్కాస్ నందు ఉపాధి కల్పించుటకు గాను ఆఫీసు వారి సూచనను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(Rc.Sports-2023-TAG-113310)

211/282- కనకదుర్గమ్మ వారధి నుండి పద్మావతి ఘాట్ వరకు ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్ నిర్మించుటకు 153 మంది నిర్వాసితులను గుర్తించడమైనదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, NTR జిల్లా వారు లెటర్ నెం.L4/92/2023, dt.03/23 ద్వారా వారికి ఇళ్ళు ఉచితముగా ఇవ్వాలని కోరియున్నారు. కమీషనర్ గారు తమ లేఖ 06/105790/23, dt.12/4/23 ద్వారా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ద్వారా గవర్నమెంట్ MA&UD ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గారికి ఉచితముగా ఇళ్ళు మజూరు చేయవలసినదిగా కోరియున్నారు. దరిమిలా ప్రభుత్వము వారు మెమో నెం.1381772/UBS/2021, dt.09/06/2023 ప్రకారము 153 మందికి ఉచితంగా ఇల్లు మంజూరు చేయుటకు అనుమతిని మంజూరు చేసినారు. సదరు ఖర్చును జనరల్ ఫండ్స్ నుండి భరించవలసినదిగా తెలిపియున్నారు.

కనుక ప్రభుత్వము నుండి వచ్చినటువంటి సదరు మెమో ను కౌన్సిల్ యొక్క రికార్డు చేయుట కొరకు సమర్పించడమైనది.

(Rc.U6-112164/2023)

212/283- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న జిమ్ లు, స్టేడియం లు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు గౌరవ వేతనముపై పని చేయుచున్న శిక్షకులు వారికి నగరపాలక సంస్థ చెల్లించుచున్న వేతనము ప్రస్తుత ఆర్థిక అవసరాల రీత్యా సరిపోవుట లేదని, వారి కుటుంబ పోషణార్థం ప్రస్తుతము చెల్లించుచున్న రూ.12,000/- నుండి రూ.15,000/-లకు పెంపుదల చేయవలసినదిగా పై సూచిక ద్వారా అభ్యర్థించి యున్నారు.

| క్రమ సంఖ్య | శిక్షకుని పేరు | హోదా | ప్రస్తుత వేతనము | ప్రతిపాదిత వేతనము |
|---|---|---|---|---|
| 1 | శ్రీ ఎం. సలీం | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 2 | శ్రీ బి. రమేష్ | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 3 | శ్రీ షేక్ హుస్సేన్ | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 4 | శ్రీ వి. ఆంజనేయులు | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 5 | శ్రీ టి. గణేష్ బాబు | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 6 | శ్రీ ఎస్ కె. వలి | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 7 | శ్రీ ఎస్ కె. అప్సర్ | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 8 | శ్రీ ఐ. విజయకుమార్ | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 9 | శ్రీ డి.వి.శ్రీనివాస్ | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 10 | శ్రీ ఎ. లక్ష్మణ రావు | స్విమ్మింగ్ కోచ్ | 12,000 | 15,000 |
| 11 | శ్రీ ఎస్ కె. రఫీ | స్విమ్మింగ్ కోచ్ | 12,000 | 15,000 |
| 12 | శ్రీమతి జి. మేరీ కుసుమ కుమారి | స్విమ్మింగ్ కోచ్ | 12,000 | 15,000 |

| | | | | |
|---|---|---|---|---|
| 13 | శ్రీ కె. రాజశేఖర్ | హాకీ కోచ్ | 12,000 | 15,000 |
| 14 | శ్రీ కె. సాయిబాబు | యోగా కోచ్ | 12,000 | 15,000 |
| 15 | శ్రీమతి టి. సూర్యచంద్ర కుమారి | యోగా టీచర్ | 18,000 | 0 |
| నూతనముగా స్థాయీ సంఘము తీర్మానపు సంఖ్యలు 2021-2022/27/68, తేది.19-07-2022 మరియు 2021-2022/19/60, తేది.19-07-2022 ద్వారా మంజూరు కాబడి (2 జిమ్ కోచ్ మరియు 4 లైఫ్ గార్డ్) భర్తీ కాబడిన వారు | | | | |
| 1 | శ్రీ బి. ఆనంద్ బాబు | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 2 | భర్తీ చేయవలసి యున్నది | జిమ్ కోచ్ | 12,000 | 15,000 |
| 3 | శ్రీ జె. అజయ్ బాబు | లైఫ్ గార్డ్ | 12,000 | 15,000 |
| 4 | శ్రీ జి. సాయి తేజ | లైఫ్ గార్డ్ | 12,000 | 15,000 |
| 5 | భర్తీ చేయవలసి యున్నది | లైఫ్ గార్డ్ | 12,000 | 15,000 |
| 6 | భర్తీ చేయవలసి యున్నది | లైఫ్ గార్డ్ | 12,000 | 15,000 |

పై పేర్కొన్న విధముగా పదకొండు (11) జిమ్ కోచ్ లకు, ముగ్గురు (3) స్విమ్మింగ్ కోచ్ లకు ఒక (1) హాకీ కోచ్ మరియు ఒక (1) యోగా కోచ్ కు మరియు నలుగురు (4) లైఫ్ గార్డులకు రూ.3,000/- చొప్పున వ్రాసి మొత్తము 20 మంది కోచ్ లకు వేతనములను ఆగష్టు నెల 2023 సంవత్సరము నుండి పెంపుదల చేయుటకు, అందులకు గాను అగు వ్యయము ఇరువది (20) కోచ్ లకు నెలకు రూ.3,000/-లు చొప్పున నెలకు రూ.60,000/-లు చొప్పున ఆగష్టు నెల 2023 నుండి మార్చి 2024 వరకు అనగా ఎనిమిది నెలల కాలానికి అగు వ్యయము రూ.4,80,000/-లు మజూరు కోరుచున్న ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచటమైనది. (Rc.Sports/131379/2023)

213/284- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 15వ డివిజను (పాత 14వ డివిజను) రామలింగేశ్వర నగర్ లో క్రొత్త STP ఎదురుగా మంచినీటి రిజర్వాయర్ మరియు పైప్ లైన్ నిర్మించుటకు రూ.400 లక్షలతో అంచనాలు తయారు చేయగా 15వ ఫైనాన్స్ గ్రాంట్ (1st & 2nd ఇంస్టాల్మెంట్) గ్రాంట్ ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ శ్రీ విఘ్నేశ్వర కనస్ట్రక్షన్, రిజిస్టర్ కాంట్రాక్టరు ఫైల్ నెం. ఆర్.సి ఇ ఇ 3-117141/2021 ద్వారా ది.26.04.2022న వర్క్ ఆర్డరు ఇవ్వడము జరిగినది మరియు సదరు కాంట్రాక్టు ఏజెన్సీ ది.09.06.2022న ఎగ్రిమెంట్ చేయడము జరిగినది.

సదరు పనికి అంచనాలు 12% GST తో తయారు చేయగా రూ.400 లక్షలుగా అంచనా విలువలు వచ్చినవి. కానీ ది.18.07.2022 నుండి ఆ తరువాత నుండి చేపట్టు పనులకు GO.Ms.No.196, Dt.23.09.2022 of Finance (FMU-WR.I) ప్రకారము GST 12% నుండి 18% గా మారుస్తూ ప్రభుత్వం ఆదేశములు ఇవ్వడం జరిగినది. కావున ఇంతకుముందు సదరు పనికి ఆమోదము పొందిన రూ.400 లక్షల అంచనాల విలువ 18% GST మార్పుల వలన మరియు టెండర్ ఏక్సెస్ శాతం 4.95% వలన రూ.442 లక్షలుగా వచ్చుచున్నది.

కావున ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు 15వ డివిజను (పాత 14వ డివిజను) రామలింగేశ్వర నగర్ లో క్రొత్త STP ఏదురుగా 1500 KL సామర్థ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మిచుటకు గల పనిలో GST శాతము 12% నుండి 18% పెంచుటకు మరియు టెండర్ ఏక్సెస్ శాతము 4.95% వలన వచ్చిన అదనపు మొత్తము రూ.42 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ

నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

(Rc.EE3-117141/2021)

214/285- విజయవాడ నగర పాలక సంస్థ తూర్పు నియోజకవర్గం లో సర్కిల్-3 పరిధిలో యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ గారు ప్రొసీడింగ్ నెం.12/1159/2022, తేది.11.11.2022న రెవెన్యూ వార్డు 10, బ్లాక్ నెం.11, NTS నెం.66 లో 10 సెంట్లు స్థలమును Urdhu-Ghar-Cum-Shadikhana (G+1) భవనం నిర్మాణానికి కేటాయించడం జరిగినది.

ఇందు నిమిత్తం విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారు తూర్పు నియోజకవర్గం సర్కిల్-3 పరిధిలో R&B క్వార్టర్సు ప్రక్కన కేటాయించిన స్థలములో Urdhu-Ghar-Cum-Shadikhana(G+1) భవనం నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశములు ఇచ్చియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారి ఆదేశముల ప్రకారం 19వ డివిజన్ లో వున్న R&B క్వార్టర్స్ ప్రక్కగా యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ గారు కేటాయించిన స్థలములో సుమారుగా 2880 చదరపు అడుగులతో Urdhu-Ghar-Cum-Shadikhana గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నిర్మించుటకు అంచనాలు తయారు చేయడం జరిగినది. పైన తెలిపిన Urdhu-Ghar-Cum-Shadikhana గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నిర్మించుటకు అగు అంచనా వ్యయముల వివరములును ఈ క్రింది పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of Work | Est. Amt. Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction Of Urdu–Ghar-Cum-Shadikhana (G+1) Building at R & B Quarters Besides site in 19th Division of East Constituensy Vijayawada. | 100.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.EE3-113275/2023)

215/286- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు G.O.Ms.No.45, Finance (Budget I) డిపార్ట్మెంట్, తేది.11-04-2023 నందు సమగ్ర బడ్జెట్ విడుదల ఆర్డర్ మరియు బడ్జెట్ **పంపిణీ 2023-24** సంవత్సరమునకు వర్తించు విధముగా ఆదేశాలు జారీ చేసియున్నారు.

అందు ముఖ్యముగా సంబంధిత HoA కింద తగినంత బడ్జెట్ కేటాయింపు అందుబాటులో ఉంటే తప్ప ఏ పని అమలు చేయబడదు. అట్లు చేసినచో సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాధ్యత వహించాలి.

ఇ-ప్రొక్యూర్మెంటు నందు టెండర్లు పిలుచుటకు ఈ క్రింది ఆర్డర్లను నిశితంగా పాటించాలి:

i) రూ.1.00 లక్ష మరియు అంత కంటే ఎక్కువ విలువైన పనులు మరియు మెటీరియల్ సేకరణ G.O.Ms.No.2, Finance (Works & Projects-F7), Dept., Dt.03-02-2014 ద్వారా జారీ చేయబడిన మార్గ దర్శకాలను అనుసరించాలి.

ii) APTS వారు ఇ-ప్రొక్యూర్మెంటు ప్రతిపాదనలను ప్రాసెస్ చేయుటకు ముందు సంబంధిత అధికారుల నుండి నిర్ణీత ఫార్మేట్ లో బడ్జెట్ లభ్యత ప్రకటనను పొందేందుకు బాధ్యత వహించవలెను.

iii) G.O.Ms.No.79, Finance (HR-V) Dept., Dt.25-08-2020 ప్రకారము రూ.1.00 కోటి మరియు అంత కన్నా ఎక్కువ విలువ కలిగిన సేవలు మరియు పనులకు రివర్స్ టెండరింగ్ విధానాన్ని అనుసరించాలి.

క్రొత్త పనుల మంజూరు నిత్తము, స్పిల్ ఓవర్ కమిట్మెంటుతో సహా పనుల సంచిత విలువ FRBM చట్టము ప్రకారము ఆ సంవత్సరానికి సబంధిత హెడ్ అఫ్ ఎకౌంటు కోసం బడ్జెట్ అంచనా కంటే 3 రెట్లు మించకూడదు. ఈ ప్రయోజనము కోసము స్పిల్ ఓవర్ కమిట్మెంటు లో బాలన్స్ పనుల ఖర్చు, పెండింగ్ బిల్లుల మరియు చేసిన పనులకు బిల్లు చెల్లించని వాటికి కూడా పరిగణన లోకి తీసుకొనబడతాయి.

బిల్లులకు ప్రాధాన్యత ఇవ్వడంలో జాప్యాన్ని నివారించుటకు అన్ని HOD లు సమయపాలన ప్రకారము కార్యాచరణను పూర్తి చేయాలని సూచించినారు.

ఏదైనా స్పష్టీకరణ విషయములో సంబంధిత బడ్జెట్ మరియు ఆర్ధిక శాఖకు సంబంధించిన విభాగాలను సంప్రదించవలసినదిగా Department / HoD లకు సూచించడమైనది.

కావున, పైన పేర్కొన్న G.O. ను (జత పరచడమైనది) విజయవాడ నగరపాలక సంస్థ నందు చేయు పనులకు వర్తింప చేయుటకు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.CE-111390/2018)

216/287- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 55వ డివిజన్ పర్యటనలో భాగంగా గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు మరియు గౌరవ మేయర్ గారు వించిపేట కొండ ప్రాంతం నందు అంగన్ వాడీ కేంద్రం పక్కన ఉన్న ఖాళీ స్థలములో ప్రజల అవసరాల దృష్ట్యా కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు కమీషనర్ గారి అనుమతితో అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 23-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.62,62,000/- (అరవై రెండు లక్షల అరవై రెండు వేల రూపాయలు) వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | మహాలక్ష్మిగుడి రోడ్డు కొండ ప్రాంతం నందు అంగన్ వాడీ కేంద్రం పక్కన ఉన్న ఖాళీ స్థలములో క్రొత్తగా కమ్యూనిటి హాల్ నిర్మించుట గురించి. వైశాల్యం – 2325 Sqft (18 x 12 మీటర్లు) | 62.62 |
| | మొత్తము | 62.62 |

అంచనా విలువ రూ.62,62,000/- (అరవై రెండు లక్షల అరవై రెండు వేల రూపాయలు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-113458/2023)

217/288- ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.861, MA & UD (UBS) Department, Dt:11-12-2017 ద్వారా JnNURM BSUP పథకము పూర్తి అయిన తరువాత ఇంకను వివిధ దశల యందు మిగిలియున్న 3136 ఇళ్ళ నిర్మాణము పూర్తి చేయుటకు నగరపాలక సంస్థకు ప్రభుత్వ గ్యారంటీతో రూ.100.00 కోట్లు ఋణమును పొంది మిగిలిన రూ.56.095 కోట్ల బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ తో కలిపి రూ.156.095 అంచనాలతో ఇళ్ళ నిర్మాణము పూర్తి చేయుటకు ఆమోదము పొందుట జరిగినది. సదరు ఆమోదము ప్రకారము ఎస్.బి.ఐ నందు రూ.100.00 కోట్లు నగరపాలక సంస్థ ఋణము పొంది 2,976 ఇళ్ళు నిర్మాణము పూర్తి చేయుట జరిగినది.

ప్రభుత్వము వారిచే కృష్ణానది ఒడ్డున ప్రవాహ్ అడ్డు గోడ నిర్మాణము నిమిత్తము తొలగించబడిన ఇళ్ళకు చెందిన 864 ఆక్రమణదారులకు పైన నిర్మించబడిన JnNURM ఇళ్ళు ఉచితంగా మంజూరు చేస్తూ గవర్నమెంట్ మెమో నెంబరు 1381772/UBS/2021, తేది.03-08-2021, 24-10-2022 & 09-06-2023 MA&UD Department నందు సదరు ఇళ్ళ నిర్మాణపు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి భరించవలసినదిగా ఆదేశములు జారీ చేసియున్నారు.

గౌరవ మేయరు గారు తమ లేఖ తేది.21-07-2023 నందు నగరము నందలి ఇతర కాలువ గట్టుల నందు నివశించు ఆక్రమణదారులు, మరియు అన్ని ప్రాంతముల ఆక్రమణదారులకు ఇళ్ళు ఉచితముగా మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు. సదరు ఖర్చును ప్రభుత్వమే భరించునట్లు కౌన్సిల్ నందు ప్రతిపాదనకు సమర్పించడమైనది.

నగరము నందు పలు అభివృద్ధి పనులు రోడ్లు విస్తరణ, డ్రైన్ల నిర్మాణము, పార్కుల అభివృద్ధి, కాలువల సుందరీకరణ మొదలైన పనులు అవసరము ఉన్నందువలన నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నిధుల నుండి అధిక మొత్తం అభివృద్ధి పనులకు ఖర్చు చేయవలసి వచ్చుచున్నది. మరియు ఇళ్ళు ఉచితముగా మంజూరు చేయుట వలన (ఒక ఇంటికి రూ.66,000/-) రూ.19.64 కోట్లు బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ నగరపాలక సంస్థ పై ఆ మేరకు అదనపు భారము పడుతున్నది. అందువలన JnNURM కాంట్రాక్టర్స్ కు చెల్లించు బిల్లులు, బ్యాంకు ఋణములు వాటికి సంబంధించిన వడ్డీ వెరసి క్రింది పట్టికలో చూపించిన విధముగా నగరపాలక సంస్థ మీద భారము పడుచున్నది.

| Sl. No. | Details of the liabilities | Total outstanding Amount (Rs. in Crs) |
|---|---|---|
| 1 | JnNURM ఇళ్ళ నిర్మాణము నకు ఎస్.బి.ఐ నందు తీసుకున్న రూ.100.00 కోట్ల ఋణము నందు మిగిలిన బకాయిలు మరియు వడ్డీ. | 80.75 |
| 2 | JnNURM ఇళ్ళ నిర్మాణమునకు contractor (రూ.100.00 కోట్లు ఋణము) నకు చెల్లించవలసిన బకాయి బిల్లులు. | 13.90 |

| | | |
|---|---|---|
| 3 | JnNURM పథకము క్రింద ఇంకనూ చెల్లించవలసిన కాంట్రాక్టర్ బకాయిలు. | 31.15 |
| 4 | JnNURM ఇళ్లకు బెనిఫిషరీ కంట్రిబ్యూషన్. | 19.64 |
| | మొత్తం | 145.44 |

JnNURM పథకము క్రింద ఇంకనూ మిగిలియున్న ఇళ్ళను G.O.No.1277, Dt.03-10-2011 & G.O.No.762, Dt.10-05-2013 of MA&UD (UBS) Dept. ప్రకారము వరద ముంపు ప్రభావము (రివర్ బండ్ కాలువ గట్టు) నందు నివసించు ఆక్రమణదారులకు ప్రాముఖ్యమును ఇచ్చి వారు పూర్తి అయిన పిదప ఇంకనూ ఇతర అభ్యంతర ప్రాంతముల యందు నివసించు ఆక్రమణదారులకు కేటాయించవలసియున్నది.

కావున పైన తెలిపిన ప్రకారము మిగిలియున్న JnNURM ఇళ్ళను లబ్ధిదారులకు ఉచితముగా కేటాయించుటకు ప్రభుత్వము వారి అనుమతి కోరుచూ మరియు ఆ మేరకు నగర పాలక సంస్థ మీద రూ.145.44 కోట్ల ఆర్ధిక భారము పడుతున్నందు వలన ఆ ఆర్ధిక భారమును ప్రభుత్వము వారు నగర పాలక సంస్థకు బర్తీ చేయవలసినదిగా కోరుచూ ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.U6-113395/2023)

218/289- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/GTS/Q2-1, తేది.21-06-2021 ద్వారా 15వ ఆర్ధిక సంఘము 2020-21నకు మొదటి & రెండవ విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగర పాలక సంస్థ వారి CR No.MC/2020-21, Dt.11-06-2021 ద్వారా విజయవాడ నగరంలోచెత్త తరలించుట కొరకు GTS ఆటోనగర్ నందు నిర్మించటానికి ప్రతిపాదన చేయుటకు మంజూరు ఇచ్చినారు. ఆ పనుల నిమిత్తము రూ.309.10 లక్షలు కేటాయించినారు. తదుపరి ఆ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా టెండర్ పిలిచినారు.

సదరు టెండరు ప్రక్రియలో పట్టిక-I నందు పేర్కొనబడిన పనికిగాను ECO-garb వారు అర్హత పొందినారు. వారు నిర్ణీత సమయంలో పని ముగుంచకపోవటం వలన కమీషనర్, విజయవాడ నగర పాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి సదరు పనిని టర్మినేట్ చేయటం జరిగింది. మరియు మారుతున్న మునిసిపల్ అవసరాల రీత్యా మరింత సమర్ధవంతముగా చెత్త నిర్వహణ చేయుటకుగాను 3 నెంబర్లు వాకింగ్ ఫ్లోర్ టెక్నాలజీ గల వాహనాలను కొనుగోలు చేయుటకు 15వ ఆర్ధిక సంఘము 2020-21నకు (మొదటి & రెండవ విడత) నిధుల నుండి Proceedings No.4561427/2021/GTS/Q2-1, తేది.21-06-2021 కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల నందు మంజూరు కాబడిన వరుస నెం.4 పనికి బదులుగా ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

పట్టిక-I (As per sanctioned ADP)

| S.No | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Garbage Transfer Station at Auto Nagar with GI Sheet Roof for 5 Portable Compactors with Tipcart Mechanism and 2 Nos. of Hook Loaders. | 309.10 |
| | TOTAL | 309.10 |

పట్టిక-II (Revised ADP Proposals)

| S.No | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Supply and Delivery of 3 Nos. vehicle with walking floor technology and container closing system in Vijayawada Municipal Corporation. | 309.10 |
| | Total | 309.10 |

కావున విజయవాడ నగరంలో 15వ ఆర్ధిక సంఘు నిధులలో మంజూరు చేయబడిన రూ.309.10 లక్షలలో ప్రస్తుతము విజయవాడ నగర పాలక సంస్థలో చెత్త తరలించుటకు మరింత సమర్ధవంతముగా చేయుటకుగాను 3 నెంబర్లు వాకింగ్ ఫ్లోర్ టెక్నాలజీ గల వాహనాలను కొనుగోలు చేయుట కొరకు తయారు చేయబడిన రివైజ్డ్ అంచనాలు రూ.309.10 లక్షల పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి. వి1-108658/2021)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి విజయవాడ పశ్చిమ MLA శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 2) శ్రీమతి బంకా శకుంతలా దేవి 3) శ్రీమతి మెరకనపల్లి మాధురి & 4) శ్రీ మరుపిళ్ళ రాజేష్ గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

219/290- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, 43వ డివిజన్ లో ఊర్మిళా నగర్ పార్కు ఎదురుగా శ్రీ పొట్టి శ్రీరాములు మరియు జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ గారి విగ్రహాలు ఏర్పాటు చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరియున్నారు. (వారి యొక్క సొంత నిధులతో)

కావున, స్థానిక ప్రజల కోరిక మేరకు ఊర్మిళా నగర్ పార్కు ఎదురుగా శ్రీ పొట్టి శ్రీరాములు మరియు జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ గార్ల విగ్రహాలు ఏర్పాటునకు కౌన్సిల్ ముందు ఉంచి కావలసిన చర్యలను తీసుకొనవలసినదిగా కోరడమైనది.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి విజయవాడ శాసన మండలి సభ్యులు శ్రీ మహమ్మద్ రుహుల్లా గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 2) శ్రీమతి బంకా శకుంతలా దేవి 3) శ్రీమతి మెరకనపల్లి మాధురి & 4) శ్రీ మరుపిళ్ళ రాజేష్ గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

220/291- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో డాబాకొట్ల సెంటర్ వద్ద శ్రీ వై.యస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహము కోసం మా సొంత నిధులతో నిర్మాణం చేసుకొనుచున్నాము.

కావున, సదరు స్థలమును మా సొంత నిధులతో డాబాకొట్ల సెంటర్ వద్ద శ్రీ వై.యస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహము నిర్మాణము కొరకు కౌన్సిల్ ముందు ఉంచి కావలసిన చర్యలను తీసుకొనవలసినదిగా కోరడమైనది.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

221/292- తేది.17-10-2022 మరియు 21-6-2023 తేదీలలో గల శ్రీయుత కలెక్టరు మరియు మేజిస్ట్రేట్, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ వారి లేఖ నెంబరు Rc.E5-3421/2020 మరియు లేఖ నెంబరు: Rc.E5-687/2011, తేది.18-03-2023 నందు రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:26, NTS నెం.712, 714, 716, 719, 721, 723/1, 725, 727, 729/1, 731/1, రెవెన్యూ వార్డు నెంబరు: 10, బ్లాకు నెంబరు:27, NTS నెం.743, రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:29, NTS నెం.755, 757, 759, 761, 764, 766, 768, 775 & 779 మరియు రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:28, NTS నెం.744/2 లలో గల భూమి యొక్క విస్తీర్ణం య.15.06 సెంట్లు గా గల భూమిని భూవర్గీకరణ "స్మశానం/రుద్రభూమి నుండి గ్రామ స్థలానికి" మార్పు చేయుటకై అవసరమైన ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరియున్నారని తెలియజేయుచూ, G.O.Ms.No.463, తేది.06-11-2019 ప్రకారం ఆక్రమణకు గురైన నివాస యూనిట్లను క్రమబద్ధీకరించడానికి ప్రతిపాదిత భూమిని భూవర్గీకరణ మార్పు చేయుటకు కౌన్సిల్ వారి సమ్మతి తో మరియు తదనుగుణంగా పై తెలిపిన NTS నెంబర్లతో సవరించిన తీర్మానమును పంపవలసినదిగా కోరియున్నారు.

సదరు విషయము 1995వ సంవత్సములో మండల రెవెన్యూ అధికారి, విజయవాడ అర్బన్ వారు కోరిన విధముగా ఆక్రమణలు క్రమబద్ధం చేయుటకు బరియల్ గ్రౌండ్ పోరంబోకు నుండి గ్రామ పోరంబోకుగా భూవిభజన మార్పు చేయుటకు అప్పటి గౌరవ కౌన్సిల్, విజయవాడ నగర పాలక సంస్థ వారు తీర్మానము నెంబరు:30, తేది:29-5-1995 **ద్వారా ఆమోదించియున్నారు.**

ప్రస్తుత **కలెక్టరు మరియు మేజిస్ట్రేట్, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, మరియు విజయవాడ సెంట్రల్ తహాశీల్దార్** వారి లేఖ నెంబరు: ఆర్.సి.ఎ/555/2010, తేది:28-07-2023 ననుసరించి, గత తీర్మానంలో NTS నెంబర్లు పొందుపరచనందున, పూర్తి సర్వే నెంబర్లతో పేర్కొన్న ప్రతిపాదనను ప్రస్తుత గౌరవ కౌన్సిల్ వారి తీర్మానముతో పంపవలసినదిగా కోరియున్నందున, టౌన్ సర్వేయరు గారి రిపోర్టు ననుసరించి భ్రమరాంబపురం నందు ఆక్రమణలో ఉన్న విస్తీర్ణం య.14.73 సెంట్లు భూమిని 1964 సం. TSR దాఖలా రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:26, NTS.నెం.712, 714, 716/1, 719, 721, 723/1, 725, 727, 729/1, 731/1, రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:27, NTS.నెం.743, రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:28, NTS.నెం.744 భా, రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:29, NTS.నెం.755, 757, 759, 761, 764, 766, 768, 775, 779 "స్మశానం పోరంబోకు/రుద్రభూమి పోరంబోకు" నుండి "AWD" గా అసైన్ చేయు నిమిత్తము భూవర్గీకరణ మార్పు పై సవరణ తీర్మానము చేయుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-119251/2022)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 34వ డివిజన్ కార్పొరేటర్ గారైన శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీ మరుపిళ్ళ రాజేష్, 2) శ్రీమతి మెరకనపల్లి మాధురి 3) శ్రీమతి బంకా శకుంతలా దేవి & 4) శ్రీ మోదుగుల తిరుపతమ్మ గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

222/293- 34వ డివిజన్ పరిధిలోని లక్ష్మణదత్తు స్కూల్ (ఎలిమెంటరీ) ను upgradation చేసే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రజల విజ్ఞప్తి అంగీకరించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

223/294- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గము గౌ.ఎం.ఎల్.ఏ శ్రీ మల్లాది విష్ణు గారు, వైస్ చర్మెన్, -స్టేట్ ప్లానింగ్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ గారి లేఖ నెంబరు: Lr.No.105/2023 V.C.State Planning Board, A.P., తేది: 28-07-2023 ద్వారా శ్రీ రామకృష్ణ సమితి, సెక్రటరీ, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ వారు సమర్పించిన లేఖ ప్రకారము శ్రీ రామకృష్ణ పరమహంస, శ్రీ శారదా దేవి మరియు శ్రీ స్వామివారి అత్యున్నత ఆశయాలను ప్రచారం చేయడానికి 1956 లో తమ సేవా సంస్థను స్థాపించామని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు స్థలమును లీజు పద్దతిపై అజిత్ సింగ్ నగర్ లో వివేకానంద సెంటినరీ హై ఉన్నత పాఠశాలను య.1.20 సెంట్లు స్థలములో మరియు శారదా విద్యాలయమును పాయకాపురం లోని య.1.20 సెంట్లు స్థలములో తెలుగు మరియు ఇంగ్లీషు మీడియం స్కూళ్ళను దాతల ఆర్ధిక సహాయముతో స్థాపించియున్నారని తెలియజేయుచూ, పాఠశాలలను నడపడానికి మరియు సేవా కార్యక్రమాలను సజావుగా కొనసాగించడానికి స్కూల్స్ కొరకు లీజుకు తీసుకున్న స్థలాలను శాశ్వతంగా కేటాయించాలని వారు అభ్యర్ధించారు. మరియు లీజుకు తీసుకున్న స్థలములకు బదులుగా శ్రీ రామకృష్ణ సమితి వారు కార్పొరేషన్ పరిమితుల్లోని అదే మేరకు స్థలమును విజయవాడ నగర పాలక సంస్థకు ఇస్తామని తెలియజేసియున్నారు.

కావున విజయవాడ సెంట్రల్ నియోజక వర్గము గౌ.ఎం.ఎల్.ఏ శ్రీ మల్లాది విష్ణు గారు, వైస్ చర్మెన్,-స్టేట్ ప్లానింగ్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ గారు వారి ప్రతిపాదనను పరిశీలించి, శ్రీ రామకృష్ణ సమితి వారు పేద ప్రజల కొరకు ఉత్తమ సేవలను అందిస్తూ పేద విద్యార్ధులకు నైతిక విలువలు నేర్పుతూ 54 సంవత్సరాలుగా కుల, మత వివక్షత లేకుండా నడుపుతున్న ఈ విద్యాసంస్థలకు లీజు పద్ధతిని రద్దు పరచుచూ శాశ్వత పద్ధతిన శ్రీ రామకృష్ణ సమితి కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అందుపై 1) అజిత్ సింగ్ నగర్ లో వివేకానంద సెంటినరీ హై ఉన్నత పాఠశాల, బసవ పున్నయ్య స్టేడియం ప్రక్కన గల య.1.20 సెంట్లు స్థలము లేక 5808 చ.గజముల స్థలము సమీప డోరు నెంబరు: 43-17-11 నకు గల సబ్ రిజిస్ట్రార్ విలువ (ప్రభుత్వ మార్కెట్ వాల్యూ) చదరపు గజమునకు రూ.17000/- చొప్పున (5808 x 17000/-) రూ.9,87,36,000/- మరియు 2) శారదా విద్యాలయ ప్రైమరీ స్కూలు, పాయకాపురం లోని య.1.20 సెంట్లు స్థలము లేక 5808 చ.గజముల స్థలము సమీప డోరు నెంబరు: 77-31-16 నకు గల సబ్ రిజిస్ట్రార్ విలువ

(ప్రభుత్వ మార్కెట్ వాల్యూ) చదరపు గజమునకు రూ.15000/- చొప్పున (5808 x 15000/-) రూ.8,71,20,000/-లుగా మొత్తము పెరశి (9,87,36,000 + 8,71,20,000) రూ.18,58,56,000/- లుగా వున్నది.

కావున, శ్రీ రామకృష్ణ సమితి వారికి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ వారు స్థలమును లీజు పద్దతిపై అజిత్ సింగ్ నగర్ లో వివేకానంద సెంటినరీ హై ఉన్నత పాఠశాలను య.1.20 సెంట్లు స్థలములో మరియు శారదా విద్యాలయమును పాయకాపురం లోని య.1.20 సెంట్లు స్థలములను లీజుకు తీసుకున్న స్థలములకు బదులుగా కార్పొరేషన్ పరిధిలో సదరు శ్రీ రామకృష్ణ సమితి వారు ప్రస్తుత లీజు స్థలముల ప్రభుత్వ విలువ ప్రకారము స్థలమును విజయవాడ నగర పాలక సంస్థకు ఇచ్చుట కొరకు విజయవాడ సెంట్రల్ నియోజక వర్గము గౌ.ఎం.ఎల్.ఏ శ్రీ మల్లాది విష్ణు గారు, వైస్ చైర్మెన్,-స్టేట్ ప్లానింగ్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ గారి ప్రతిపాదనను ప్రభుత్వము వారి అనుమతి కొరకు పంపుటకు గాను తగు నిర్ణయము గైకొనుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. జి2-113336/2023)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.31-07-2023 సోమవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,**<br>మేయరు మరియు సభాధ్యక్షులు. | 34) | శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల |
| 2) | **శ్రీమతి బెల్లం దుర్గ,**<br>డిప్యూటీ మేయరు. | 35) | శ్రీమతి బలసాని మణిమ్మ |
| 3) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,**<br>డిప్యూటీ మేయరు. | 36) | శ్రీ బాలి గోవిందు |
| 4) | శ్రీమతి ఉద్దంటి సునీత | 37) | శ్రీమతి షేక్ రెహమతున్నీసా |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి | 38) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 39) | శ్రీ మహమ్మద్ ఇర్ఫాన్ |
| 7) | శ్రీ కలపాల అంబేద్కర్ | 40) | శ్రీమతి పడిగపాటి చైతన్య రెడ్డి |
| 8) | శ్రీ వియ్యపు అమర్ నాథ్ | 41) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 9) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 42) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 10) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 43) | కుమారి మైలవరపు మాధురీ లావణ్య |
| 11) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 44) | శ్రీమతి గోదావరి గంగ |
| 12) | శ్రీమతి దేవినేని అపర్ణ | 45) | శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి |
| 13) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 46) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 14) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 47) | శ్రీ బోయి సత్యబాబు |
| 15) | శ్రీ చింతల సాంబశివ రావు | 48) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 16) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 49) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 17) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 50) | శ్రీ మహదేవు అప్పాజీరావు |
| 18) | శ్రీ వెంకట సత్యనారాయణ | 51) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు |
| 19) | శ్రీమతి మహమ్మద్ రెహనా నాహిద్ | 52) | శ్రీ యలకల చలపతిరావు |
| 20) | శ్రీ అడపా శేషగిరి | 53) | శ్రీమతి ఇసరపు దేవి |
| 21) | శ్రీమతి పుప్పాల నరసకుమారి | 54) | శ్రీమతి మహమ్మద్ షహీనా సుల్తానా |
| 22) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 55) | శ్రీమతి కంచి దుర్గ |
| 23) | శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి | 56) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 24) | శ్రీమతి కుక్కల అనిత | 57) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 25) | శ్రీమతి బంకా శకుంతల దేవి | 58) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 26) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | 59) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 27) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | | |
| 28) | శ్రీమతి వీరమాచనేని లలిత | | **కో-ఆప్టెడ్ సభ్యులు:** |
| 29) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 30) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి | 2) | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 31) | శ్రీమతి పెనుమత్స శిరీష | 3) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 32) | శ్రీ చన్నగిరి రామమోహనరావు | 4) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 33) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి | 5) | శ్రీమతి జి.సుభాషిణి |

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు:</u>

| | |
|---|---|
| 1) | శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మధ్య నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 2) | శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 3) | శ్రీ ఎమ్ డి. రుహుల్లా, విజయవాడ శాసన మండలి సభ్యులు. |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

| *వరుస నెం. / తీర్మానము నెం.* | *తీర్మానము* |
|---|---|
| 1 / 72 | తేది.27-04-2023న జరిగిన కౌన్సిల్ సమావేశములో 56వ తీర్మానమును ఈ క్రింది విధముగా సవరణ చేయుచూ తీర్మానించడమైనది :<br>37 ప్లాట్లను ప్రజోపయోగమునకు ఆమోదమును తెలియజేయుచూ నివాసమునకు ఉపయోగపడు 33 ప్లాట్లను ఉద్యోగస్తులకు కేటాయించుట కు తీర్మానము నెం.313, తేది.16-02-1993 ప్రకారము తగు చర్యలు చేపట్టుట కొరకు ఆఫీసు ప్రియాంబుల్ తదుపరి సమావేశము ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 2 / 73 | ప్రశ్నలు – జవాబులు. |
| 3 / 74 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 4 / 75 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 5 / 76 | ర్యాటిఫై చేయడమైనది. |
| 6 / 77 | ర్యాటిఫై చేయడమైనది. |
| 7 / 78 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 8 / 79 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 9 / 80 | G.O.Ms.No.25 ప్రకారము ఎక్స్-గ్రేషియా ఇచ్చుటకు తీర్మానించడమైనది. |
| 10 / 81 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 11 / 82 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 12 / 83 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 13 / 84 | ఆక్రమణలను క్రమబద్దీకరించుటకు ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 14 / 85 | వీధి కుక్కల నియంత్రణ నిమిత్తము తదుపరి చర్యల కొరకు గౌరవ మేయర్ గారి అధ్యక్షతన, గౌరవ కమీషనర్ గారి ఆధ్వర్యంలో అధికార పార్టీ నుండి ఫ్లోర్ లీడర్ మరియు ముగ్గురు కార్పొరేటర్లు, ప్రతిపక్ష పార్టీ నుండి ఫ్లోర్ లీడర్ మరియు ఇద్దరు కార్పొరేటర్లు మరియు సి.పి.ఐ.(యం.) పార్టీ నుండి ఫ్లోర్ లీడర్ ను సభ్యులుగా ఒక కమిటీని నియమిస్తూ తీర్మానించడమైనది. |
| 15 / 86 | ర్యాటిఫై చేయడమైనది. |
| 16 / 87 | ర్యాటిఫై చేయడమైనది. |
| 17 / 88 | రికార్డు చేయడమైనది. |
| 18 / 89 | 45 వ డివిజన్ విద్యాధరపురములో గల కబేళా ఆధునీకికరణ నిమిత్తము గౌరవ మేయర్ గారు తీసుకొన్న ర్యాటిఫికేషన్ చర్యను ఆమోదించుచూ సింగ్ నగర్ డిస్పోజల్యాండ్ లో ఆధునిక కబేళా నిర్మాణపు ప్రపోజల్స్ ను ఉపసంహరించుచూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| | పై అంశము నందు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & సి.పి.ఐ. (యం.) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోటు"ను రికార్డు చేయవలసినదిగా కోరియున్నారు :<br>"విద్యాధరపురం కబేళాను ఆధునీకరణ P.P.P. పద్ధతిలో చేపట్టు చర్యలు ఉపసంహరించి, నగరపాలక సంస్థ ద్వారా ఆధునీకరణ పనులు చేపట్టాలని తీర్మానించడమైనది మరియు అజిత్ సింగ్ నగర్ డిస్పోజల్ ల్యాండ్ వద్ద 10 ఎకరాల స్థలంలో ఆధునిక కబేళా అభివృద్ధికి P.P.P. విధానములో కేటాయించుట ఉపసంహరించి, ఆ స్థలంలో నగరంలో నివాస గృహాలులేని పేద లబ్దిదారులకి నివాస గృహాలు నిర్మించుటకు ఆ స్థలం కేటాయించుచూ తీర్మానించడమైనది.<br>పై "డిసెంట్ నోటు"ను రికార్డు చేయటమైనది.<br><br>పై అంశము నందు శ్రీ నెలిబండ్ల బాలస్వామి, టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారు మరియు ఇతర 10 మంది టి.డి.పి. సభ్యులు: శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, శ్రీమతి దేవినేని అపర్ణ, శ్రీ పోట్లూరి శివ సాయి ప్రసాద్, శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, శ్రీమతి వీరమాచనేని లలిత, శ్రీమతి కంచి దుర్గ మరియు శ్రీ చెన్నగిరి రామమోహనరావు గార్లు ఈ క్రింది విధముగా "సవరణ తీర్మానము"ను ప్రవేశపెట్టినారు :<br>నగరంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆధునిక "కబేళా" ను మరో వైపు సింగ్ నగర్ లో దాదాపు 4 ఎకరాలలో నిర్మించతలపెట్టిన "కబేళా" ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో (PPP విధానంలో) పెట్టేందుకు వై.కా.ప. అధికార పక్షం చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలి. యధావిధిగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యాధరపురం కబేళా ను నిర్వహించటంతోపాటు సింగ్ నగర్ లో ఆధునిక కబేళా ను వి.యం.సి. ఆధ్వర్యంలో నియమించి నగరవాసులకు అందుబాటులోకి తేవాలి. భిన్నంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించితే, ఇప్పుడు మేయర్ గారి ముందస్తు అనుమతిని రద్దు చేయాలి. ర్యాటిఫికేషన్ చేయకుండా టి.డి.పి. పక్షంగా మేము ప్రతిపాదిస్తున్న అంశాన్ని పరిగణలోనికి తీసుకోవాలి. కార్పొరేషన్ కి నష్టము వాటిల్లుతున్న ఈ తీర్మానాన్ని సవరణ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వమునకు పంపించాలని ఈ సవరణ తీర్మానమును ప్రవేశపెట్టినారు.<br>పై సవరణ తీర్మానము ఆమోదింపబడలేదు. |
| 19 / 90 | ర్యాటిఫై చేయడమైనది. |
| 20 / 91 | రికార్డు చేయడమైనది. |
| 21 / 92 | రికార్డు చేయడమైనది.<br>పై అంశము నందు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & సి.పి.ఐ. (యం.) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోటు"ను రికార్డు చేయవలసినదిగా కోరియున్నారు:<br>సీవరేజ్ వాటర్ ప్లాంట్ ఆటోనగర్ STP నందు Reuse of Treated Sewerage Water from Autonagar – STP అంశమును PPP ప్రాజెక్ట్ విధానముగా ఏర్పాటు చేయుట ఉపసంహరించి ఆటోనగర్ STP నందు సీవరేజ్ వాటర్ Reuse పథకమును |

| | |
|---|---|
| | విజయవాడ నగరపాలక సంస్థ ద్వారానే ఏర్పాటు, నిర్వహణ చేపట్టాలని తీర్మానించడమైనది.<br>పై "డిసెంట్ నోటు"ను రికార్డు చేయటమైనది. |
| 22 / 93 | ర్యాటిఫై చేయడమైనది.<br>పై అంశము నందు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & సి.పి.ఐ. (యం.) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోటు"ను రికార్డు చేయవలసినదిగా కోరియున్నారు:<br>విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల కె.యల్. రావు పార్కు నందు వాటర్ థీమ్ రైడ్స్, రైన్డాన్స్ ఏరియా, రిక్రియేషన్ & రిఫ్రెష్మెంట్స్ వంటి వినోదాత్మక పరికరాలను PPP మార్గమున RFP ద్వారా చేపట్టు విధానం ఉపసంహరించి, విజయవాడ నగరపాలక సంస్థ ద్వారానే ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టుటకు తీర్మానించడమైనది.<br>పై "డిసెంట్ నోటు"ను రికార్డు చేయటమైనది. |
| 23 / 94 | ర్యాటిఫై చేయడమైనది. |
| 24 / 95 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 25 / 96 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 26 / 97 | వి.యం.సి. పరిధిలో లేని అంశము అని తెలియజేయుచూ తిరస్కరిస్తూ తీర్మానించడమైనది. |
| 27 / 98 | సదరు ప్రక్రియ జరుగుచున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 28 / 99 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 29 / 100 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 30 / 101 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 31 / 102 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 32 / 103 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 33 / 104 | DTCP ద్వారా ఆన్ లైన్ లో రికార్డు అయిన వాటికి TDR Bond ఇచ్చుట జరుగుచున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 34 / 105 | TIDCO గృహాలు పొందిన వారికి కార్పొరేషన్ లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుచున్నదని తెలియజేయుచూ, వీలైనంత త్వరలో ఇళ్ళ కేటాయింపు జరుగుతుందని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 35 / 106 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 36 / 107 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 37 / 108 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 38 / 109 | ఈ అంశము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనిదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 39 / 110 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 40 / 111 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 41 / 112 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 42 / 113 | తిరస్కరించడమైనది. |
| 43 / 114 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 44 / 115 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 45 / 116 | అధికారులు పరిశీలించి 64 చిన్న వీధులకు కూడా '2' అంగుళాల పైపు లైన్స్ వేసి ప్రజలకు మంచినీటి సౌకర్యము కల్పించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 46 / 117 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 47 / 118 | శానిటరీ ఆఫీసు వద్ద (హై స్కూల్ వద్ద) సులభ కాంప్లెక్స్ తొలగించిన ప్రాంతములో రూమ్స్ నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 48 / 119 | ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |
| 49 / 120 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 50 / 121 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 51 / 122 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 52 / 123 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 53 / 124 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 54 / 125 | ప్రస్తుతము నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనుట జరుగుచున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 55 / 126 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 56 / 127 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 57 / 128 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 58 / 129 | నేషనల్ హై వే వారికి ప్రతిపాదనను పంపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 59 / 130 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 60 / 131 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 61 / 132 | ఇరిగేషన్ డిపార్టుమెంటు వారికి రిఫర్ చేస్తూ తీర్మానించడమైనది. |
| 62 / 133 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 63 / 134 | సర్కిల్ కార్యాలయములలోని క్యాష్ కౌంటర్ లలో మరికొన్ని క్యాష్ కౌంటర్లు అదనముగా పెట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 64 / 135 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 65 / 136 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 66 / 137 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 67 / 138 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 68 / 139 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 69 / 140 | సదరు అంశము వి.యం.సి. పరిధిలోనిది కాదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 70 / 141 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 71 / 142 | లయోలా గార్డెన్స్ నందు లైబ్రరీ కన్స్ట్రక్షన్ జరుగుచున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 72 / 143 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 73 / 144 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 74 / 145 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 75 / 146 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 76 / 147 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 77 / 148 | R & B డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |
| 78 / 149 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 79 / 150 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 80 / 151 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 81 / 152 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 82 / 153 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 83 / 154 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 84 / 155 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 85 / 156 | సదరు పనికి G.G.M.P. లో అంచనాలు తయారు చేయడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 86 / 157 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 87 / 158 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 88 / 159 | ఈ అంశముపై రాష్ట్ర ప్రభుత్వమునకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 89 / 160 | ఇరిగేషన్ డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |
| 90 / 161 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 91 / 162 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 92 / 163 | టౌన్ ప్లానింగ్ వారిని సదరు స్థలము పరిశీలించి నగరపాలక సంస్థ కు చెందినదా, లేదా తెలియజేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 93 / 164 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 94 / 165 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 95 / 166 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 96 / 167 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 97 / 168 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 98 / 169 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 99 / 170 | సదరు రోడ్ల నిర్మాణం నిమిత్తము అంచనాలు తయారు చేయడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 100 / 171 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 101 / 172 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 102 / 173 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 103 / 174 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 104 / 175 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 105 / 176 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 106 / 177 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 107 / 178 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 108 / 179 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 109 / 180 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 110 / 181 | టెండర్స్ ప్రక్రియలో ఉన్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 111 / 182 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 112 / 183 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 113 / 184 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 114 / 185 | అంచనాలు తయారు చేయడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 115 / 186 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 116 / 187 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 117 / 188 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 118 / 189 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 119 / 190 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 120 / 191 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 121 / 192 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 122 / 193 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 123 / 194 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 124 / 195 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 125 / 196 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 126 / 197 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 127 / 198 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 128 / 199 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 129 / 200 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 130 / 201 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 131 / 202 | వర్క్ జరుగుచున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 132 / 203 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 133 / 204 | సదరు అంశమును గత కౌన్సిల్ నందు ఆమోదించడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 134 / 205 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 135 / 206 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 136 / 207 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 137 / 208 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 138 / 209 | కీర్తిశేషులు “మన్నే వెంకట రామారావు (అబ్బాయి) అశోక్ గార్డెన్స్ రోడ్డు” గా పేరు పెట్టుటకు ఆమోదించడమైనది. |
| 139 / 210 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 140 / 211 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 141 / 212 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 142 / 213 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 143 / 214 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 144 / 215 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 145 / 216 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 146 / 217 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 147 / 218 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 148 / 219 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 149 / 220 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 150 / 221 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 151 / 222 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 152 / 223 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 153 / 224 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 154 / 225 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 155 / 226 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 156 / 227 | సదరు పనికి సంబంధించి అంచనాలను అమృత్ స్కీమ్-II లో పొందుపరచడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 157 / 228 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 158 / 229 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 159 / 230 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 160 / 231 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 161 / 232 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 162 / 233 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 163 / 234 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 164 / 235 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 165 / 236 | టెండర్స్ ప్రక్రియలో ఉన్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 166 / 237 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 167 / 238 | ఎలక్ట్రికల్ అధికారులు(వి.యం.సి.) పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 168 / 239 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 169 / 240 | గత కౌన్సిల్ లో సదరు స్థలములో ప్రజా అవసరములను దృష్టి నందుంచుకుని షాపింగ్ కాంప్లెక్స్ కట్టుటకు తీర్మానము చేయుట జరిగినదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 170 / 241 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 171 / 242 | ఎలక్ట్రికల్ సెక్షన్ (వి.యం.సి.) వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించమైనది. |
| 172 / 243 | టెండర్స్ ప్రక్రియలో ఉన్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 173 / 244 | DMHO వారికి రిఫర్ చేయడమైనది. |
| 174 / 245 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 175 / 246 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |

| | |
|---|---|
| 176 / 247 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 177 / 248 | State Food Safety అధికారులకు రిఫర్ చేయడమైనది. |
| 178 / 249 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 179 / 250 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 180 / 251 | VGTM అధికారులకు రిఫర్ చేయడమైనది. |
| 181 / 252 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| | **అదనపు ఎజెండా - U/s.88J యొక్క తీర్మానములు :** |
| 182 / 253 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 183 / 254 | 2009వ సం. నుండి రిటైర్ అయిన వారికి పెండింగ్ లో వున్న బెనిఫిట్స్ ను 80% వరకు అందజేయడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 184 / 255 | వాయిదా వేయడమైనది.<br>పై అంశము నందు శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 52వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది విధముగా "సవరణ తీర్మానము"ను ప్రవేశపెట్టినారు :<br>డా. బ్రహ్మదేశం సోషల్ సర్వీసు సొసైటీ అధ్యక్షులు బ్రహ్మదేశం వసంత కుమార్ గారు మరియు వారి మిత్ర బృందం, అభిమానుల సొంత నిధులతో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అక్కినేని నాగేశ్వరరావు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. కావున సదరు తీర్మానమును సవరణ చేయవలసినదిగా కోరియున్నారు.<br>పై సవరణ తీర్మానము ఆమోదింపబడలేదు. |
| 185 / 256 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 186 / 257 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 187 / 258 | రైల్వే డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |
| 188 / 259 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 189 / 260 | రైల్వే డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |
| 190 / 261 | సదరు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 191 / 262 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 192 / 263 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 193 / 264 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 194 / 265 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 195 / 266 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 196 / 267 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 197 / 268 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 198 / 269 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 199 / 270 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 200 / 271 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 201 / 272 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 202 / 273 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 203 / 274 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 204 / 275 | ఈ అంశము State policy అని తెలియజేయుచూ ప్రతిపాదన తిరస్కరించడమైనది. |

| | |
|---|---|
| 205 / 276 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 206 / 277 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 207 / 278 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 208 / 279 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 209 / 280 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 210 / 281 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 211 / 282 | రికార్డు చేయడమైనది. |
| 212 / 283 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 213 / 284 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 214 / 285 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 215 / 286 | రికార్డు చేయడమైనది. |
| 216 / 287 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 217 / 288 | ఆఫీసు వారి ప్రతిపాదనలు ఆమోదించుచూ, ప్రభుత్వము నుండి ఆమోదము పొందిన పిదప మరల కౌన్సిల్ ముందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 218 / 289 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| | **అదనపు ఎజెండా - U/s.88 (K) యొక్క తీర్మానములు :** |
| 219/290 | స్థానిక ప్రజలు శ్రీ మద్దు బాలు గారి ద్వారా కోరిన విధముగా శ్రీ పొట్టి శ్రీరాములు మరియు జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ గారి విగ్రహాల ఏర్పాటుకు ఆమోదించడమైనది. |
| 220/291 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 221/292 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 222/293 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 223/294 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో సాయంత్రం గం.05-55 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.